ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 156 పేజీలు: 12 వెల: 6.50

బీహార్‌లో కుప్పకూలిన మరో వంతెన
5లో
ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు

# ఎపిని ఆదుకోండి

## న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు

### కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించండి

### పోలవరం, అమరావతి నిర్మాణాలకు సహకరించండి

### కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, ఇంకా పలువురిని కలుసుకొన్న సిఎం చంద్రబాబు


గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర రాజధాని పునర్ నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్‌కు ఇప్పటికి పరిస్థితులకు అనుగుణంగా నిధులు కేటాయించడం ద్వారా సహకరించాలని అభ్యర్థించారు.ఈ నెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తమ రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయించాలని కోరారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబు గురువారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించి, సత్కరించారు. జ్ఞాపికను అందించారు. రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు.గత ప్రభుత్వం అయిదేళ్ల పాలన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని వివరించారు. గత ప్రభుత్వ >>2


ముంబయిలో గురువారం సాయంత్రం జనసముద్రంగా మారిన అరేబియా సముద్ర తీరం

## ముంబయి తీరంలో జనసముద్రం

### టీమిండియాకు స్వాగతం పలకడానికి వెల్లువెత్తిన అభిమానులు

**ముంబయి,జులై 4:** టి20 ప్రపంచకప్‌ను సాధించి భారత్‌కు చేరుకున్న టీమిండియాకు ముంబయి వాసులు ఘనస్వాగతం పలికారు. ఓపక్క అరేబియా సముద్ర తీరం, మరోపక్క జనసముద్రంగా మారింది. ఒక్క ఇంచ్ కూడా వాహనాలు ముందుకు కదలలేనంతగా జాంపాక్డ్ అయిపోయింది. బార్బొడోస్‌నుంచి ఎయిర్‌ఇండియా ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్న రోహిత్‌సేన అక్కడినుంచి ప్రధానినివాసానికివెళ్లి కప్పుతో ఆయన్ను కలిసింది. ప్రధానిమోడీ మొత్తం టీమ్ సభ్యులందరినీ పేరు >>2


గురువారం సాయంత్రం విక్టరీ ర్యాలీలో ఆనందోత్సాహాలతో కప్పును ప్రదర్శిస్తున్న కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ

## భళా! టి.20 టీమ్

### వాంఖడేలో రోహిత్ సేనకు ఘనసత్కారం

రూ. 125 కోట్ల నజరానా అందించిన బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ

**ముంబయి, జులై 4:** ప్రపంచకప్ విజేతగా భారత్‌కు చేరుకున్న టీమిండియాకు అడుగడుగునా భారత్ అభిమానులు నీరాజనం పలికారు. విక్టరీ పేరేడ్‌గా నామకరణంచేసిన ఈపెరేడ్ ఆద్యంత ఇతర వాహనాలు కాదుకదా చిన్న సైకిలు కూడా దూరలేనంతగా క్రిక్కిరిసిన అభిమానులు ఈ యాత్రకు హాజరయి తమ అభిమాన క్రికెటర్లను చూడగలిగారు. అక్కడినుంచి వాంఖడే స్టేడియంకు చేరు >>2

# డ్రగ్స్ విక్రయదారులపై కొరడా

### మంత్రుల సబ్ కమిటీ తొలి సమావేశంలో తాజా పరిస్థితిపై సమీక్ష

### యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ నియమించడానికి నిర్ణయం

### త్వరలో ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్: రాష్ట్ర హోంమంత్రి అనిత



**విజయవాడ, జులై4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి,మాదక ద్రవ్యాల రవాణా, విక్రయదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. యువతరంపై తీవ్ర విషప్రభావం చూపుతున్న మాదక ద్రవ్యాల నియంత్రణ విషయంలో తీవ్రస్థాయిలో స్పందించాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. రాష్ట్రంలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణ ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ తొలి సమావేశం గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది.రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏర్పాటైన ఈ మంత్రివర్గ ఉప సంఘంలో రాష్ట్ర మానవ వరుల అభివృద్ధి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకోవాల్సి న పటిష్టమైన చర్యలపై ఈ సబ్ కమిటీ తొలి సమావేశంలో చర్చించింది. అనంతరం నాల్గవ భవనంలో మీడియా సమావేశం నిర్వహించి సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు అనిత మరో మంత్రి సంధ్యారాణి కలసి వెల్లడించారు.

సిఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఎపిని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి నిశ్చయించారని తెలిపారు. అందుకు అనుగుణంగా నిర్ణీత ప్రణాళికప్రకారం కృషి చేయవలసిన బాధ్యత మనపై ఉంది అని అన్నారు. యువత మాదక ద్రవ్యాల బానిసైతే వారి భవిష్యత్తుకు, కుటుంబాలకు కూడా తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. కావున గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించేందుకు యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్‌ను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అనిత పేర్కొన్నారు. త్వరలోనే ఒక ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయి పంటను నాశనం చేయడానికి గత రెండు సంవత్సరాలుగా సెబ్‌కు ఎటువంటి అనుమతి ప్రభుత్వం ఇవ్వలేదని హోం మంత్రి అనిత చెప్పారు. గంజాయి సాగుకు పెట్టుబడి పెట్టే రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మత్తు పదార్థాలను అలవాటును నియంత్రించే డి-అడిక్షన్ కేంద్రాలు పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఈ కేసుల్లో ఖైదీలుగా శిక్షలు అనుభవిస్తున్నవారిలో అత్యధికం మైనర్లే ఉండటం బాధాకరమని హోంమంత్రి అనితఅన్నారు. గంజాయి సాగుకు పెట్టుబడులు ఎవరు పెడుతున్నారు. డి పాల్ట్ బెయిల్ మీద బయటకు వచ్చిన వారు ఎవరనే దానిపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముందుగా వంద రోజులలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని, >>2

## విజయవాడ-అవనిగడ్డ కరకట్టపై

# దస్త్రాల దహనం

### విచారణకు ప్రభుత్వం ఆదేశం

### ఘటనపై డి.సిఎం పవన్ తీవ్ర ఆగ్రహం

**విజయవాడ,జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నుంచి అవనిగడ్డకు వెళ్లే కృష్ణా నది కరకట్టపై కొన్ని దస్త్రాలను తగులబెట్టిన అంశంలో పూర్తిస్థాయి విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. రాత్రివేళ రహస్యంగా ప్రభుత్వ వాహనంలో వచ్చి కరకట్టపై బస్తాలను దించి తగులబెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కాగితాలతో పాటు కంప్యూటర్ హార్డ్ డిస్కులు, గుర్తింపు కార్డులు కూడా ఉండడాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.బుధవారం రాత్రి 9గంటల సమయంలో ఎపి 16 ఈ ఎఫ్ 2596 గల ఇన్నోవా కారులో కొందరు వ్యక్తులు కరకట్ట పైకి వచ్చారు. ఈ వాహనంపై ప్రభుత్వ వాహనం అనే స్టిక్కర్ ఉంది. వీరు పెనమలూరు మండలం పెదపులిపాక సమీపంలోని శ్రీనగర్ కాలనీ వద్ద కారు నిలిపి, అందులో ఉన్న బస్తాల్లోని దస్త్రాలని కరకట్టపై తగలబెట్టడం మొదలుపెట్టారు. అటుగా వెళ్తున్న ఓ తెలుగుదేశంపార్టీ కార్యకర్త దీన్ని గమనించారు. దస్త్రాలపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి మాజీ ఛైర్మన్ సమీర్‌శర్మ చిత్రాలు ఉండటంతో ఆయన వెంటనే పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, టిడిపి నేతలకు సమాచారం అందించారు. పిసిబి దస్త్రాల దహనంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. దహనం చేసిన దస్త్రాల వివరాలు తక్షణమే అందించాలని ఆదేశించారు. దస్త్రాల దహనం వెనుక ఎవరెవరు ఉన్నారని పవన్ అధికారులను ఆరా తీసినట్టు సమాచారం. బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలకు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు సమాచారం.వారిచ్చిన సమాచారాన్ని అనుసరించి ప్రభుత్వం కొందరికి నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం.

## బకాయిలు ఇచ్చే

# బాధ్యత మాదే

### ధాన్యం బకాయిల చెల్లింపునకు వెయ్యి కోట్లు విడుదల: మంత్రి నాదెండ్ల


గురువారం మీడియాతో మంత్రి నాదెండ్ల

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులనుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లించాల్సి న బకాయిలను ఇచ్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందని ఎపి పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.గత అయిదేళ్ల పాలనలో రైతులు ఎంతో ఆవేదనకు గురయ్యారన్నారు.ఆర్థిక ఇబ్బందులను చవి చూసారన్నారు. గురువారం మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల దగ్గర కొనుగోలు చేసిన ఆహార ధాన్యాలకు కూడా బకాయిలు పెట్టేసారన్నారు. రూ.36,300 కోట్లు అప్పులుపాలు చేసారన్నారు.రూ.1659 కోట్లు >>2

## వైఎస్సార్సీ కార్యాలయాల కూల్చివేతలపై హైకోర్టు

# మధ్యంతర ఉత్తర్వులు

**విజయవాడ, జులై4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విజయవాడ శివారుల్లోని తాడేపల్లి వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో సహా ఆ పార్టీకి చెందిన పలు కార్యాలయాల కూల్చివేతల అంశంలో దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కూల్చివేతల్లో చట్టనిబంధనలు పాటించాలని ఆదేశించింది. ప్రతిదశలో వైకాంగ్రెస్ పార్టీ తరపున వాదనలు వినిపించేందుకు అవకాశమివ్వాలని పేర్కొంది.

ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఉన్న సందర్భంలో కూల్చివేతలపై ఆలోచన చేయాలని సూచించింది. తమ పార్టీ కార్యాల యాలు కూల్చివేస్తున్నారంటూ పలువురు వైకాంగ్రెస్ పార్టీ నేతలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చిన తరు వాత కుడా కొందరు అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ భవనాలు కూలుస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ నేతలు న్యాయస్దానం దృష్టికి తీసుకుని వెళ్లగా, అలా చేసే తీవ్రంగానే పరిగణిస్తామని న్యాయస్దానం వ్యాఖ్యానించినట్లు సమాచారం. ప్రభుత్వం నోటీసులు లేకుండా ఎక్కడా కూల్చి వేతలు జరుపలేదని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు వివరించినట్లు సమాచారం.

## గత ప్రభుత్వ హయాంలో

# మునిపల్ శాఖ నిర్వీర్యం


గురువారం పురపాలక శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నారాయణ

### తణుకు టిడిఆర్ బాండ్లలో అక్రమాలపై విచారణ: మంత్రి పి. నారాయణ

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పి.నారాయణ ఆరోపించారు.గత అయిదేళ్లలో పురపాలకరంగం చాలా కుంటుపడిందన్నారు.ప్రజారోగ్యం.మంచినీటి సరఫరాలపై ఆ ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. పురపాలక రంగంలో మొత్తంగా మార్పులు తీసుకుని వచ్చి,ఒక గాడిలో పెట్టాల్సి ఉందన్నారు.ఏ మున్సిపాలిటీలో చూసినా అన్ని అవకతవకలు, అవినీతి చర్యలు స్పష్టంగా కన్పిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధానాల నిర్వహణ సరిగా చేయకుండా మున్సిపాలిటీలకు అందాల్సి నిధులను దారి మళ్లించిందని మంత్రి నారాయణ గురువారం పురపాలకసంస్థలపై సమీక్షను నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ బ్యాంక్ నుంచి రూ.5300 కోట్లు తీసుకుని వచ్చామన్నారు.ఆ మొత్తం ఫిబ్రవరి 2019లో మంజురైందన్నారు.గత నెల 30తో గడువు ముగియగా తెచ్చిన నిధుల్లో రూ.240 కోట్లుమాత్రమే గత ప్రభుత్వం >>2

## జార్ఖండ్ సిఎంగా మళ్లీ హేమంత్ సోరెన్

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్



**రాంచి, జులై 4:** జార్ఖండ్ రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా హేమంత్‌సోరెన్ ప్రమాణ స్వీకారం చేసారు. ఐదునెలలు ముఖ్యమంత్రిగా కొనసాగిన చంపైసోరెన్ ముందురోజు తన రాజీనామాను గవర్నర్‌కు అందచేయడంతో గవర్నర్ రాధాకృష్ణన్ హేమంత్‌సోరెన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. దీనితో రాజ్‌భవన్‌లో గురువారం సాయంత్రం ఐదుగంటలకు హేమంత్‌సోరెన్‌చేత గవర్నర్ ప్రమాణ స్వీకారంచేయించారు. ప్రమాణ స్వీకారంచేసిన వెంటనే తన తండ్రి జార్కండ్ ముక్తిమోర్చా వ్యవస్థాపకులు మాజీ సిఎం శిబుసోరెన్‌వద్దకు వెళ్లి ఆశీస్సులు అందుకుని భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు బాబా ఆశీస్సులు అందుకున్నట్లు ప్రకటించారు.

ఐదునెలల క్రితమే హేమంత్‌సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టుచేస్తారని తెలియగానే ముందుగా రాజీనామాచేసారు. జార్ఖండ్‌లోని సంకీర్ణకూటమి నేతల అభిప్రాయాలతో జెఎంఎం కీలకనేత చంపై సోరెన్‌ను శాసన >>2

## పోక్సో కేసు కింద వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే

# సుధాకర్ అరెస్టు

### బాలికపై రేప్, బెదరించినట్లు ఆరోపణలు

**కర్నూలు, జూలై 4, ప్రభాతవార్త :** వైసిపి పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యుడు సుధాకర్‌ను ఫోక్సో కేసులో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ నేతలపై ఉన్న కేసులలో పోలీసులు చర్యలు తీసుకోవడం ప్రారంభించిన నేపథ్యంలో సుధాకర్ అరెస్టు కూడా హాట్ టాపిక్‌గా మారింది. గతంలో జరిగిన ఈ వ్యవహారాన్ని సుధాకర్ పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసి నష్టపరిహారంతో పరిష్కరించుకున్నట్లు సమాచారం. అదే వ్యవహారంలో బాధితురాలితో ఫిర్యాదు చేయించి సుధాకరును అరెస్ట్ చేశారని చర్చజరుగుతోంది. ఏదిఏమైనా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ మైనర్ బాలిక పట్ల అంత క్రూరంగా వ్యవహరించడం తప్పని, అతనికి కఠిన శిక్ష వేయాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి,

కర్నూలు జిల్లాలోని ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గం కోడుమూరు నుంచి 2019 ఎన్నికలలో జరదొడ్డి సుధాకర్ వైఎస్సార్సీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. డెంటల్ డాక్టర్‌గా ఉన్న సుధాకర్‌కు వైఎస్ఆర్సిపి తీర్థం అందడంతో రాజకీయాల్లోకి వచ్చాడు. అప్పటి జగన్ గాలిలో ఆయన శాసనసభ్యుడయ్యాడు. శాసనసభ్యుడిగా ఉన్న తరుణంలో విపరీతమైన అభియోగాలు రేగడంతో, తాజా ఎన్నికలలో ఆయనకు వైయస్సార్సీపి పార్టీ సీటు ఇవ్వలేదు. దీంతో రాజకీయాల్లో తటస్థంగా ఉంటున్నాడు. తాజా కేసు విషయాల్లోకొస్తే ... ఆయన ఇంట్లో పని చేస్తున్న మైనర్ బాలికను 2019వ సంవత్సరం నుండి రేప్ >>2



గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీని కలిసిన సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు

# ముంబయి తీరంలో జనసముద్రం

>>పేరునా పలకరించి కరచాలనంచేసి అందరినీ అభినందించారు.ప్రధానిమోడీతో అల్పాహారం పూర్తిచేసుకున్న టీమిండియా తిరిగి ముంబయికి ప్రత్యేక విమానంలో చేరుకుంది. విస్తారా ప్రత్యేక విమానం ముంబయి ఛత్రపతిశివాజీ ఎయిర్‌పోర్టుకు కొద్ది ఆలస్యంగా చేరుకుంది. ఎయిర్‌పోర్టులోనే విమానం ల్యాండ్ అయిన వెంటనే టీమిండియాకు వాటర్‌క్యానన్‌తో గౌరవ వందనం జరిగింది. మరో పక్క పైనుంచి ఒకమోస్తరు వర్షం కూడా పడుతున్నది. అయినా కూడా ఎయిర్‌పోర్టులో టీమ్ భారత్‌కు స్వాగతం పలికేందుకు వేలాదిగా అభిమానులు ఎయిర్‌పోర్టువద్దకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టువద్ద సిద్ధంచేసిన ప్రత్యేక బస్సులో కిలోమీటరు పొడవునా జరిగిన ర్యాలీలో ఓపెన్‌టాప్ బస్సులో ప్రపంచకప్పుతో అభిమానులందరికీ అభివాదంచేస్తూ రోహిత్‌సేన వాంఖడే స్టేడియంకు వెళ్లింది. కేవలం టీమిండియా విక్టరీపేరేడ్‌కోసమే ప్రత్యేక బస్సును తయారుచేసారు. బస్సు చుట్టూ టి20 ప్రపంచకప్‌తో ఉన్న భారత్‌టీమ్ స్టిక్కర్లతో నింపివేసారు. అదే బస్సు పైభాగంలో టీమిండియా సభ్యులు మొత్తం కప్పుతో నిలుచుని ఉండేవిధంగా ఏర్పాట్లుచేసారు.ఓపక్క వర్షం కురుస్తున్నా కూడా అభిమానులు క్రికెట్‌టీమ్‌ను చూసేందుకు ఎగబడి మరీ వచ్చారు. మెరైన్‌డ్రైవ్‌నుంచి వాంఖడే స్టేడియం వరకూ కిలోమీటరు పొడవునా రోడ్డుమొత్తం జనంతో నిండిపోయింది. రోడ్డుపై ఉన్న కార్లు ఒక్క అంగుళం కూడా ముందుకు కదిలేపరిస్థితి లేకుండా అభిమానులతో నిండిపో యింది. నారిమన్ పాయింట్‌నుంచి చర్చిగేట్ వరకూ మొత్తం ఈ రోడ్డు అభిమానులతోనే నిండిపోయింది ఇక వాంఖడే స్టేడియం మొత్తం టీమిండియా బృందానికి పెద్ద పెట్టున నినాదాలతో స్వాగతం పలికింది.

# భళా! టి.20 టీమ్

>> కున్న రోహిత్‌సేనకు స్టేడియం నిర్వాహకులు, బిసిసిఐ పాలకవర్గం ఘనస్వాగతం పలికింది. జట్టులోని కెప్టెన్ వైస్‌కెప్టెన్లతోపాటు ప్రతి ఒక్కరినీ బిసిసిఐ సన్మానించింది. అంతేకాకుండా టి20-2024 ప్రపంచకప్‌ను సాధించినందుకుగాను బిసిసిఐ ప్రకటించిన రూ.125 కోట్ల నజరానాను కూడా క్రికెటర్లకు వాంఖడే స్టేడియంలోనే అందించింది. ఈ సందర్భంగా టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మ మాట్లాడుతూ ఈ విజయం ఒక్క క్రికెట్‌టీమ్‌ది కాదని, మొత్తం 140 కోట్ల భారత ప్రజలదని కప్పును పైకి ఎత్తిచూపిస్తూ పేర్కొన్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, రాహుల్‌ద్రవిడ్, పేసర్‌బుమ్రాలు ట్రోఫీ విజయంలో కీలకమైన హార్ధిక్‌పాండ్యాను అభినందించారు. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జైషా, ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లాలు ముందుగాప్రకటించిన 125 కోట్ల ప్రైజ్‌మనీ చెక్‌ను టీమిండియా క్రికెటర్లకు అందించారు. ఆ తర్వాత రోహిత్‌సేన వాంఖడే స్టేడియం అంతా కలియదిరుగుతూ మార్కర్‌పెన్నుతో సంతకాలుచేసిన బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపించారు.

ముందుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసిన క్రికెట్ టీమ్ ఆ తర్వాత విస్తారా విమానంలో ముంబయికి చేరుకుంది.

ఎయిర్‌పోర్టునుంచి మైరైన్‌డ్రైవ్ పరేడ్ అనంతరం వాంఖడే స్టేడియంకు చేరింది. ఈసందర్భంగా రూపొందించిన ప్రత్యేక బస్సు క్రికెట్‌ఫ్యాన్స్‌ను ఎంతో ఆకట్టుకుంది. కిలోమీటరుకుపైగా నడిచిన ఈయాత్రలో కప్పునుచేతబట్టుకుని కోహ్లీ, పాండ్యా, రోహిత్‌లు ఫ్యాన్స్‌కుచూపిస్తూ అభివాదాలు చేయడం విశేషం.

# ఎపిని ఆదుకోండి

>> విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానికి తెలిపారు.రాజధాని అమరావతి నిర్మాణాల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో భారీ నష్టం జరిగిందని తెలిపారు. మీ చేతులతో ఈ నగరానికి మీరు శంకుస్థాపన చేసారు. యమునానది నుంచి నీరు, పార్లమెంటు ప్రాంగణం నుంచి మట్టిని తీసుకుని వచ్చి మీరు అందజేసారు.ఆ మట్టిగుట్ట తప్ప ఇక్కడ నిర్మించిన భవనాలన్నింటిని అయిదేళ్లుగా శిథిలావస్థకు చేర్చేందుకు ప్రయత్నించారు.ఎందుకు ఈ నగరాన్ని ఇలా చేసారనే దానికి జవాబు చెప్పలేని స్థితి అప్పటి ప్రభుత్వానిదన్నారు.ఈ నగరాన్ని తిరిగి నిర్మించుకోవాలన్నారు.ఇందుకు మీ సహకారం అందించాలని ప్రధాని నరేంద్రమోడీకి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్టు డయాఫ్రంవాల్ దెబ్బతింటే కనీసం రెండేళ్ల వరకు గుర్తించలేదు. రూ.వేల కోట్లు నష్టం తీసుకుని వచ్చారు.ఇప్పుడు ఇక్కడ మీ చొరవతో విదేశీ నిపుణులు పరిశీలన చేస్తున్నారు.డయాఫ్రంవాల్ కొత్తది నిర్మించాలంటున్నారు,ప్రాజెక్ట్ త్వరితగతిన తిరిగి నిర్మాణం జరుపుకోవడానికి, ఇప్పటికి ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వం వలన కలిగిన నష్టం ఇతర అంశాల విషయంలో ఒక అంచనాకు రావాల్సిన అవసరం ఉందన్నారు.ఆ దిశలో మీ సహకారం ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు నిధులు కేటాయింపు చేయాలని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి,అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండిని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరారు.

రాష్ట్రానికి ఆర్ధిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందిం చాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు.గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాలుపాలు చేసిందన్నారు. ఆ విధ్వంసంతో రాష్ట్రం పలుఇబ్బందులను ఎదుర్కొంటున్న విష యంపై ప్రధాన మంత్రికి చంద్రబాబు సమగ్ర సమాచార నివేదికను అందించారు. ఇక్కట్లును ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు,కీలక రహదారుల మరమ్మ త్తులు, పట్టణ,గ్రామీణ పేదల ఇళ్ళు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో ఆయా రంగాల పరిస్థితులపై ప్రజలకు శ్వేత పత్రాల ద్వారా వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం,విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు,బోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాలవ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు.

చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోడీ సానుకూలరీతిలో స్పందించారని సమాచారం. కచ్చితంగా ఆంధ్ర ప్రదేశ్‌కు అండగాఉంటామని ఆయన చంద్ర బాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. ప్రధానితో సమావేశానికి ముందుకు కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్‌ను చంద్రబాబు కలుసుకున్నారు. కేంద్ర రహదారులు, భవనాల శాఖామంత్రి నితిన్ గడ్కారీని చంద్రబాబు కలుసుకున్నారు.రాష్ట్రంలో పెండింగ్‌లో రహదారుల నిర్మాణ పనుల పూర్తి సహకరించాలని ,జాతీయ రహదారుల అనుసంధానానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు, అమరావతి-అనంతపురం హైవేపై ఆయన నితిన్ గడ్కారికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర వాణిజ్య అవసరాలను ఆయనకు వివరించారు. కేంద్ర మంత్రులు కె,రామ్మోహన్‌నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మచ రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు టిడిపి,బిజెపి, జనసేన ఎంపిలు చంద్రబాబు వెంటఉన్నారు. చంద్రబాబు నాయుడు శివరాజ్‌చౌహన్ పలువురు కేంద్రమంత్రులను కలుసుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# జార్ఖండ్ సిఎంగా మళ్లీ హేమంత్ సోరెన్

>> సభా పక్ష నేతగా ఎంపికచేయడం ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగాయి. ఆతర్వాత ఏర్పడిన రాజకీయ పరిణామాల్లో గండీ శాసనసభా నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో సోరెన్ సతీమణి కల్పనాసోరెన్ విజయం సాధించారు. ఒకదశలో కల్పనాసోరెన్ జార్ఖండ్ ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జోరుగా సాగింది. ఈలోపు ఇడి దాఖలు చేసిన భూకుంభకోణంకేసులో మనీలాండరింగ్ జరిగిందనే అభియోగాల్లో హేమంత్ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు ఎక్కడా లేవని చెపుతూ బెయిల్ మంజూరుచేయడంతో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య హేమంత్‌సోరెన్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు.

ప్రమాణస్వీకారానికి ముందు హేమంత్ తన సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేస్తూ అధికారఅహంకారంతో తనను అణిచివేసే కుట్రలు చేసారని, ఇపుడు జార్ఖండ్‌ప్రజల అభిమతం తెలిసిందని జైజార్ఖండ్, జైహింద్ అంటూ పోస్టు పెట్టారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# కేంద్ర హోంమంత్రిని కలిసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 4,ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్రహోంమంత్రి అమిత్‌షాను ఢిల్లీలో సిఎం చంద్రబాబు గురువారం కలుసుకున్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీతో సహా వివిధ శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలుసుకున్నారు.ఈ క్రమంలో ఆయన హోం మంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు.రాష్ట్ర సమస్యలపై సిఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు. కేంద్రం నుంచి పూర్తి స్థాయి సహకారం రాష్ట్రానికి అందే విధంగా సహకారం కావాలని అభ్యర్ధించారు. సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా అమిత్‌షాను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసారు.

# మునిపల్ శాఖ నిర్వీర్యం

>>ఖర్చు పెట్టిందన్నారు.అందులో సగం ఖర్చు చేసినా ఈ రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉండేవన్నారు.ఆ ప్రాజెక్ట్ గడువు పెంచమని లేఖ రాసామన్నారు. అమృత్-1,అమృత్-2 మంచినీటి ప్రాజెక్టుల నిధులు కుడా వినియోగించలేదన్నారు.15వ ఫైనాన్స్ కమిషన్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.500కోట్లు పైగా వస్తే మ్యాచింగ్ చేయలేదన్నారు.బిల్లులు సరిగా అప్‌లోడ్ చేయక రూ.1150కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.9 లక్షల టిడ్కో ఇళ్లను అభివృద్ధి చేస్తే వైకాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదన్నారు.తణుకు టిడిఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయన్నారు. వాటిని కొనుగోలు చేసిన వారంతా ప్రస్తుతం ఇబ్బంది పడుతున్నారని మంత్రి నారాయణ తెలిపారు.నెల్లూరు,కడప లే అవుట్ల అనుమతుల్లో ఎక్కువగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు.వాటిపై కమిటీలు వేసామన్నారు. నివేదికల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.తణుకు టిడిఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయన్నారు,రూ.36కోట్లు చెల్లించాల్సిన చోట రూ.700కోట్లుకుపైగా పంపిణీ జరిగినట్లు నివేదిక వచ్చిందన్నారు.దానిపై పూర్తిగా చర్చించిన తరువాత వివరాలు వెల్లడిస్తామన్నారు. ఆ బాండ్లు తీసుకున్న వారి తప్పులేదు. అమ్మిన వారితే తప్పు అన్నారు.

# బాధ్యత మాదే

>> రైతులకు బకాయిలు పడ్డారన్నారు. అయితే ఈ బకాయిల విషయంలో కంగారు పడవద్దు, రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి బాధ్యత మాదన్నారు. సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు రైతుల బకాయిల చెల్లింపు విషయంలో సానుకూలరీతిలో స్పందించారన్నారు. రైతుల బకాయిలు తీర్చడానికి రూ.1000కోట్లు మంజూరు చేసారని వెల్లడించారు.ఆహార భద్రత కూడా తమ బాధ్యత అన్నారు.బియ్యం, నిత్యావసర సరుకులు తూకంలో తేడా వచ్చినా,పక్కదారి పట్టించినా ఉపేక్షించేది లేదన్నారు. మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి కుటుంబం చేసిన అవినీతి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిందన్నారు.ద్వారంపూడి కుటుంబంపై చర్యలుంటాయన్నారు. రైతుల పొట్టకొట్టిన వారిపైన చర్యలు ఉంటాయన్నారు. కాకినాడ పోర్టును అక్రమాలకకు అడ్డాగా మార్చారన్నారు.అక్కడ రూ.159కోట్లు విలువ చేసే 35404 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేసామన్నారు. బియ్యం అక్రమరవాణా విషయంలో అధికారులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టాలన్నారు.

# డ్రగ్స్ విక్రయదారులపై కొరడా

>> గంజాయి సాగుపై సమాచారం ఇచ్చిన వారిక ప్రభుత్వం తరపున తగిన బహుమతులు కూడా అందించనున్నట్టు మంత్రి అనిత పేర్కొన్నారు."నిర్మూలన దీర్ఘకాల ప్రక్రియ-నియంత్రణ అత్యంత అవసరం" అని గిరిజన సంక్షేమ మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూముల్లో గంజాయి సాగు, వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గిరిజనులకు అర్ధం అయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన ఆ భూముల్లో కాఫీ, అల్లం, చింతపండు, పసుపు వంటి పంటలను మాత్రమే సాగు చేయాలని మంత్రి సంధ్యారాణి అన్నారు. ప్రలోభాలకు గురైన గిరిజనులు గంజాయి సాగు చేయడానికి గత ప్రభుత్వం ఐటీడీఏలను నిర్వీర్యం చేయడం కూడా ఒక కారణమని మంత్రి పేర్కొన్నారు. గిరిజనులు వారి పిల్లలను మంచి పౌరులుగా తయారు చేసేందుకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కావున తల్లి దండ్రులు పిల్లలకు మంచి విద్యా బుద్ధులు నేర్పించాలని గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పిల్లలు గంజాయి బారినపడి ఉంటే ఎటువంటి భయం లేకుండా సంబంధిత అధికారులకు తెలియజేస్తె వారి వివరాలు గోప్యంగా ఉంచి, తగు సహాయాన్ని అందించడం జరుగుతుందని మంత్రి సంధ్యారాణి తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ ద్వారక తిరుమల రావు సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ పాల్గొన్నారు.

**పిన్నెల్లిని చూడటానికి జగన్ రూ.25లక్షలు ఖర్చు చేసారు**

మాచర్లలో ఇవిఎంలు పగులగొట్టి జైలు కెళ్లిన మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడానికి రూ.25లక్షలు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఖర్చు చేసారన్నారు.పిన్నెల్లిని పరామర్శించడానికి ఆయన హెలికాప్టర్‌లో వెళ్లారన్నారు.నిజానికి పిన్నెల్లిని కలిసేందుకు జైలులో ములాఖత్‌లు అయిపోయాయన్నారు. మానవతా దృక్పథంతో జగన్‌కు అనుమతిని ఇచ్చామన్నారు. అనుమతి ఇచ్చేపరిస్థితి లేదని తెలిసి కుడా జగన్ అక్కడ వెళ్లి ఘర్షణ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నం చేసినట్లు తెలిసిందన్నారు.ఆయన జైలు నుంచి బయటకు వచ్చాక ఆయన ఏదేదో మాట్లాడి వెళ్లిపోయారన్నారు.ఇక్కడ ములాఖత్ అంశంపై విచారణ చేస్తామన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అరెస్టు

>> చేస్తూ, లైంగికంగా వేధిస్తూ, విషయం బయటకు తెలిస్తే తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరిస్తూ ఉన్నట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ ఫిర్యాదుదారు 19 సంవత్సరాల వయసు కలిగి ఉంది. అయితే 2019 నుంచి జరిగిన వ్యవహారం కావడంతో మైనర్ బాలికపై అత్యాచారం మేరకు పోలీసులు సెక్షన్లు నమోదు చేశారు. కర్నూలు నగరంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని స్వర్ణలోక్ అపార్ట్‌మెంట్లో నివాసం ఉన్న డాక్టర్ సుధాకర్ ఇంట్లో... అక్కడికి సమీపంలోని సంకల్బాగ్ ప్రాంతంలో నివాసమున్న బాధితురాలు 2019 వ సంవత్సరం నుండి ఇంటి పని చేసేందుకు సుధాకర్ ఇంటికి వెళ్లేది. సుధాకర్ భార్య, ఇతర కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో... సుధాకర్ బాలికకు పోర్న్ వీడియోలు చూపించేవాడు. తర్వాత ఆ వీడియోలలో చేసే విధంగా తనను చేసేవాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు సంబంధిత కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ బాషా కేసు నమోదు చేశాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు ఐపిసి సెక్షన్లు 376(2)ఎన్, 376(3), 506, 6 రెడ్ విత్ 5(1) పోక్సో యాక్ట్ 2012 మేరకు అభియోగాలు నమోదు చేశాడు.

ఈ విషయంలో బాధితురాలు సుధాకర్ ఇంట్లో సెల్ఫోన్ కెమెరాను ఆన్ చేసి కనిపించకుండా పెట్టి సుధాకర్ వేధించే దృశ్యాలను రికార్డ్ చేసి పెట్టింది. ఆ వీడియోల ఆధారంగా ప్రస్తుతం కేసు నమోదు చేశారు. కేసు మేరకు సుధాకర్‌ను బుధవారం టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సుధాకర్ అరెస్టు పట్ల ఆయన సానుభూతి పరులు ఇది ఒక కుట్ర అని మాట్లాడుతుండగా... మహిళా సంఘాలు మాత్రం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఒక మైనర్ బాలిక విషయంలో అంత క్రూరంగా వ్యవహరించడం క్షమించరాని నేరమంటున్నారు. అతనికి కఠిన శిక్షలు పడేలా కోర్టులు న్యాయస్థానాలు వ్యవహరించాలని కోరుతున్నారు. ఏది ఏమైనా వైయస్సార్సీ నుంచి మరో మాజీ ఎమ్మెల్యే కటకటాల పాలు కావడం గమనార్హం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:04/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NB 676625
2nd Prize Rs.1000000/- 699651
3rd Prize Rs.7000/- 50619
4th Prize Rs.3500/-
02365 03981 06267 07217 11085
17674 37503 48818 49917 79068
5th Prize Rs.200/-
0454 1883 3860 4004 4896
5418 6487 7073 7909 8510
6th Prize Rs.100/-
0466 0608 1205 1686 2578
4123 5204 8843 9639 9881
7th Prize Rs.50/-
061 192 281 304 499
582 632 735 880 928
8st Prize Rs.100000/- 676625
9st Prize Rs. 50000/- 76625
10st Prize Rs. 30000/- 6625
11st Prize Rs. 1000/- 625
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SC 869765
2nd Prize Rs.1000000/- 229504
3rd Prize Rs.7000/- 41102
4th Prize Rs.3500/-
04472 11576 13085 21124 39692
41527 44485 60844 77521 80262
5th Prize Rs.200/-
2888 3620 4847 4899 5166
5979 7304 8385 8816 9113
6th Prize Rs.100/-
0741 0755 3432 4197 4298
4787 5152 5472 7536 8183
7th Prize Rs.50/-
069 199 297 326 408
580 627 736 873 937
8st Prize Rs.100000/- 869765
9st Prize Rs. 50000/- 69765
10st Prize Rs. 30000/- 9765
11st Prize Rs. 1000/- 765
12st Prize Rs. 100/- 65
13st Prize Rs. 10/- 5

DrawDate on:04/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LE 189343
2nd Prize Rs.1000000/- 857922
3rd Prize Rs.7000/- 72033
4th Prize Rs.3500/-
00704 11811 30468 32667 36145
50405 58576 60451 66260 75231
5th Prize Rs.200/-
0041 0325 0695 1602 2571
2879 6635 9040 9151 9192
6th Prize Rs.100/-
0113 1172 1823 4211 4694
4933 5014 7360 9210 9218
7th Prize Rs.50/-
001 140 224 364 494
596 662 724 825 901
8st Prize Rs.100000/- 189343
9st Prize Rs. 50000/- 89343
10st Prize Rs. 30000/- 9343
11st Prize Rs. 1000/- 343
12st Prize Rs. 100/- 43
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- RD 458525
2nd Prize Rs.1000000/- 739793
3rd Prize Rs.7000/- 10103
4th Prize Rs.3500/-
08507 28421 31151 48166 51078
74987 78002 82009 94732 97678
5th Prize Rs.200/-
0235 1756 3486 5931 6440
6556 8423 8566 8693 9555
6th Prize Rs.100/-
0088 0766 2771 2912 3272
4671 4722 5161 6221 9250
7th Prize Rs.50/-
014 173 282 330 451
508 600 788 822 948
8st Prize Rs.100000/- 458525
9st Prize Rs. 50000/- 58525
10st Prize Rs. 30000/- 8525
11st Prize Rs. 1000/- 525
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

DrawDate on:04/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- EB 157693
2nd Prize Rs.1000000/- 816804
3rd Prize Rs.7000/- 53337
4th Prize Rs.3500/-
02991 06161 13509 18348 41778
51640 51877 52648 55330 78560
5th Prize Rs.200/-
1280 1371 3162 3326 4190
5906 6213 6219 7425 8592
6th Prize Rs.100/-
2465 3443 3459 4246 4363
4727 6736 8896 9365 9813
7th Prize Rs.50/-
044 169 299 372 430
527 680 772 882 951
8st Prize Rs.100000/- 157693
9st Prize Rs. 50000/- 57693
10st Prize Rs. 30000/- 7693
11st Prize Rs. 1000/- 693
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- JL 560834
2nd Prize Rs.1000000/- 359555
3rd Prize Rs.7000/- 59354
4th Prize Rs.3500/-
08804 50714 53144 68502 70906
73953 80035 81356 85723 98434
5th Prize Rs.200/-
0747 2353 4105 4366 4466
4559 4855 6030 7415 8094
6th Prize Rs.100/-
0067 0851 3794 3905 6301
7521 7529 7728 8484 9741
7th Prize Rs.50/-
011 154 242 396 454
571 611 748 828 965
8st Prize Rs.100000/- 560834
9st Prize Rs. 50000/- 60834
10st Prize Rs. 30000/- 0834
11st Prize Rs. 1000/- 834
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:04/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 813721
2nd Prize Rs.7000/- 15050
3rd Prize Rs.3500/-
19479 31072 32221 58768 60695
63204 67514 93842 94632 98020
4th Prize Rs.200/-
1121 1856 4070 4927 7975
7978 8040 8555 8842 9911
5th Prize Rs.100/-
0509 0799 0848 1016 2025
3739 4645 5226 8351 9568
6th Prize Rs.50/-
058 105 295 356 478
586 619 733 817 961

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 147625
2nd Prize Rs.7000/- 48601
3rd Prize Rs.3500/-
01227 03095 15413 15782 16645
20625 64260 82571 96449 98321
4th Prize Rs.200/-
0733 2319 3234 3331 3516
6183 7277 8693 9381 9524
5th Prize Rs.100/-
1520 2721 3992 4096 6238
6791 7034 7661 8199 9554
6th Prize Rs.50/-
050 139 297 377 444
544 653 778 887 908

DrawDate on:04/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 737646
2nd Prize Rs.7000/- 26137
3rd Prize Rs.3500/-
28156 29915 48874 50118 52095
65728 77518 82691 97679 98237
4th Prize Rs.200/-
0052 1445 1740 3106 5551
5723 6911 7123 7437 9384
5th Prize Rs.100/-
2287 2696 3586 3651 5636
5938 6003 6401 7812 9233
6th Prize Rs.50/-
058 198 257 307 485
596 685 711 850 979

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 185359
2nd Prize Rs.7000/- 68737
3rd Prize Rs.3500/-
16193 26036 44104 54425 59218
59864 62299 76530 80024 87555
4th Prize Rs.200/-
1273 2133 4053 4925 6987
7182 7509 7811 8410 8963
5th Prize Rs.100/-
1363 1888 2122 3280 4196
5746 6437 8669 9768 9906
6th Prize Rs.50/-
060 139 209 355 426
570 635 780 823 930

DrawDate on:04/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 436887
2nd Prize Rs.7000/- 82610
3rd Prize Rs.3500/-
14327 14849 25418 25755 36319
47781 58521 69564 71974 93243
4th Prize Rs.200/-
2520 2600 3539 5117 5168
6367 7325 7338 7757 9156
5th Prize Rs.100/-
0433 1647 2802 2901 3124
3308 6326 7331 8159 8932
6th Prize Rs.50/-
007 183 257 324 438
549 638 793 877 948

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 135193
2nd Prize Rs.7000/- 46733
3rd Prize Rs.3500/-
13182 24208 35806 46319 57951
68374 79131 79325 81252 92462
4th Prize Rs.200/-
0434 0737 1067 1885 3398
4823 6601 7637 8095 9574
5th Prize Rs.100/-
0004 0669 1102 1486 1755
2294 5485 8639 9194 9876
6th Prize Rs.50/-
051 129 297 385 426
568 688 706 890 973

## వారం - వర్జ్యం

తేది : 05-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య తె.4.27
ఆరుద్ర తె.4.06
వర్జ్యం మ.12.22-1.59
దు.ము.ఉ.8.24-9.17,
2) మ.12.46-1.39
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం:** వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండండి.వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** రుణాలు కొంత వరకు తీరుస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**సింహం :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. గృహ నిర్మాణ యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలిగి ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** రుణ బాధలు తొలుగుతాయి. పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. ప్రయాణాలు లభిస్తాయి.

**మీనం :** చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల పునః ప్రారంభానికి టెండర్లు

**రాజంపేట అర్బన్, జూలై 04, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పురపాలక కేంద్రాలలో గతంలో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్లను తిరిగి పునః ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పురపాలక శాఖ గురువారం ఆసక్తి వ్యక్తికరణ టెండర్లను ఆహ్వానించింది. పేదలకు రాయితీతో ఆహారం అందించడంతో పాటు వాటిని పర్యవేక్షిం చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక సాఫ్ట్‌వేర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగానే పర్య వేక్షించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక వ్యవస్థను ప్రత్యేకంగా సిద్ధం చేస్తుంది. దీనికి కూడ టెండర్లు పిలిచింది. వీటిని మూడు ప్యాకేజీలుగా విభజించింది. పేదలకు ఆహారం అందించడం అలాగే వాటిని రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షిం చేందుకు కంప్యూటర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అధికారికంగా అమల్లో ఉంటుంది. గుత్తేదారులు టెండర్ ధరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకునేం దుకు అవకాశం కల్పించింది.



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రులు, ఎంపిలు

# అల్లూరి సీతారామరాజుకు సిఎం చంద్రబాబు ఘన నివాళి

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి పౌరుషాగ్ని జ్వాల, ఎటువంటి శక్తులనైనా ఎదురించే తెగింపు తనానికి అల్లూరి సీతారామరాజు నిదర్శనమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్లాఘించారు. సామాజిక మాధ్యమం" ఎక్స్"లో ఆయన భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహోజ్వల శక్తిగా వెలుగొందిన అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘన నివాళిని అర్పిస్తున్నానన్నారు. గిరిజన, తాడిత, పీడిత ప్రజలను స్వతంత్ర్య సంగ్రామానికి సమాయత్తం చేసిన ఆ మహా నీయుడి స్ఫూర్తితో మనం పురోగమించాల్సిన అవసరం ఇప్పటికి ఉంది. సమసమాజ స్థాపనకు అల్లూరి సీతారామరాజు చూపిన బాట మనకు ఆదర్శ ప్రాయం అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు తమ పార్టీకి చెందిన ఎంపీలు, కేంద్ర మంత్రులతో కలిసి అక్కడి కార్యా లయంలో నిర్వహించిన అల్లూరి సీతారామ రాజు జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. సీతా రామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి పేరు వింటనే ఓ జాగృత భావన, స్ఫూరిదాయక ఆలోచన కలుగుతాయన్నారు. ప్రతి ఒక్కరు అల్లూరి పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవా లన్నారు. అంతటి త్యాగమూర్తులు ఎందరి బలిదానాలతో ఏర్పడిన భారత ప్రజాస్వామిక వ్యవస్థను అందరు పరిరక్షించుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మనం నిర్మాణా త్మకంగా ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల సూర్తితో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, అందరికి కనీస వసతులు కల్పిద్దామన్నారు. కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటులో తెలుగుదేశం పక్షం నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి పలువురు పార్లమెంటు సభ్యులు

**అల్లూరికి మాజీ సీఎం జగన్ నివాళి**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజుకు ఏపీ మాజీ సీఎం జగన్ నివాళిని అర్పించారు. ఆయన త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా చేసిన పోస్టింగ్‌లో జగన్ అల్లూరి త్యాగాలు చిరస్మర ణీయమన్నారు. ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎన్నటికి మరువలేనిదన్నారు. విప్లవ యోధుడు తెలుగు జాతికి గర్వకారణమన్నారు.

# తిరుమల సమాచారం

## 16న ఆణివార ఆస్థానం

- 8న విఐపి బ్రేక్ సిఫార్సులు తీసుకోరు
- 9న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



**తిరుమల, జులై 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు అనాధరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 16వతేదీ ఆణివార ఆస్థానం జరగనుండటంతో 9వతేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. రానున్న మంగళవారం ఉదయం 5గంటల నుంచి 9గంటల వరకు పరమపవిత్రంగా, ఒక యజ్ఞంలా నిర్వ హిస్తారు. ఆలయంలోపల ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహ ద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆల యాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధద్రవ్యాలు నామ కోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఏడాదిలో నాలుగుదఫాలుగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి ముందు మంగళవారాలు ఆలయ శుద్ధి జరుగుతుంది. 16న ఆణివార ఆస్థానం వేడుకలు ఆలయంలో బంగారు వాకిలిలో నిర్వహిస్తారు. 9వతేదీ అష్టదళ పాద పద్మారాధన సేవరద్దుచేశారు.

## ప్రజలకు పారదర్శకపాలన అందిస్తా

**- శ్రీవారి ఆలయంలో తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**



**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో పనిచేసే అవకాశం కలగడం ఆనందంగా ఉందని, ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను, సంక్షేమాన్ని ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానని తిరుపతి జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ప్రజలకు, అధికారులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. వినూత్న రీతిలో పాలన సాగించి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ప్రభుత్వం అమలుచేసే ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించేలా అదికారులతో సమన్వయంగా పనిచేస్తానన్నారు. తిరుపతి జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన డాక్టర్ వెంకటేశ్వర్ గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల పుణ్యక్షేత్రం తిరుపతి యాత్రా స్థలంలో మరింత బాధ్యతగా పనిచేస్తానన్నారు.

## స్వామివారి చెంత ఇఒగా పనిచేసే భాగ్యం కలగలేదు

- తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు శ్రీనివాసరాజు



**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవుడిపట్ల భక్తివిశ్వాసాలు... భక్తులకుతనవంతూగాసంతృప్తికర సేవలందించిన అనుభవం ఉందని, మరోసారి పుణ్యక్షేత్రం తిరుమలలో టిటిడిలో ఇఒగా పనిచేసే అవకాశం వస్తుందని భావించానని తెలంగాణా ప్రభుత్వ సలహాదారుడు కెవిఎస్ శ్రీనివాసరాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే స్వామివారి చెంత ఇఒగా పనిచేసే అవకాశం రాకపోవడం తనకు ఆ భాగ్యం లేకపోవడమే కారణంగా భావిస్తున్నానన్నారు. శ్రీవారి భక్తుల పట్ల ప్రేమానురాగాలతో సేవ లందించినపుడే స్వామివారికి కూడా తాము కృతజ్ఞులుగా ఉంటామన్నారు. భక్తుల్లోనే భగవంతుని చూడాలన్నారు. ఆత్మసంతృప్తితో సేవలందించినవారమవుతామన్నారు. తాను కొందరి వాడిగా కొందరు అపోహలు కల్పిస్తున్నారని, అది తప్పు అని తాను అందరివాడిననే ప్రజలు కూడా నమ్ముతారన్నారు. అపోహలు ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. తెలంగాణా ప్రభుత్వసలహాదారుడుగా నియమితులైన సీనియర్ ఐఎఎస్ అధికారి కెవిఎస్ శ్రీనివాసరాజు కుటుంబంతో కలసి గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్ధించాం

- తిరుమలలో ప్రముఖులు



**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌బాబు, శ్రీజడైరీ అడిషన్ సెక్రటరీ వర్షజోషి సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నడకదారి భక్తులకు మరింత సాంకేతిక భద్రత

## - అదనపు డిజిటల్ ట్రాఫ్ కెమెరాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీ ప్రాంతం....సప్తగిరులు విస్తరించిన తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల భద్రతే ప్రథమ ధ్యేయంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధునిక సాంకేతికత వినియోగం దిశగా కార్యాచరణ అమలుచేస్తోంది. తిరుమలకు ప్రధాన నడకమార్గాలైన తిరుపతి అలిపిరి కాలినడక మార్గంతో బాటు శ్రీనివాసమంగాపురం శ్రీవారిమెట్టు కాలినడక మార్గాలు దట్టమైన అటవీప్రాంతం మధ్యలో ఉన్నాయి. అనాదికాలం నుండి కూడా ఈ నడకమార్గాల్లోనే ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు గోవింద నామస్మరణలతో కొండకు చేరుకుంటున్నారు. గత దశాబ్ధకాలంగా నడక మార్గాలు, అనుబంధంగా ఉన్న ఘాట్‌రోడ్ల ప్రాంతాల్లో తరచూ చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు సంచరిస్తూ భక్తులకు ప్రమాదం తలపెడుతున్నాయి. గతంలో పలువురు నడకభక్తులపై చిరుతలుదాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సందర్భాలు కోకొల్లలు. గత ఏడాది అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం మార్గం మెట్లనుండి ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఉన్న నడకదారిలో చిరుతపులి దాడిచేసి ఏకంగా నెల్లూరుకు చెందిన లక్షిత అనే ఆరేళ్ళ బాలికను దారుణంగా చంపితినింది. కర్నూలుజిల్లాకు చెందిన కౌశిక్ అనే బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలు



తెలిసిందే. ఈ ఘటనలతో అప్పట్లోనే టిటిడి అధికారులు కలతచెందారు. దీంతో నడక మార్గాల్లో భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో కాలినడక మార్గాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణమే శరణ్యమని నివేదిక తయారుచేశారు. అయితే దీనికంటే ముందే కాలినడకన వస్తున్న వేలాదిమంది భక్తులు, చిన్న పిల్లలు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుకునిర్ణయించారు. తాజాగా టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె. శ్యామలరావు నడకదారి భక్తుల భద్రతపై దృష్టి సారించారు. కాలినడక మార్గాలు ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో తరచూ చిరుతలు, ఎలుగుబంట్లు ,ఏనుగులు గుంపు సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం 300 పైగా సిసి కెమెరాలను శేషాచలంఅటవీ ప్రాంతంలో నడకమార్గాలకు సమీపంలో ఏర్పాటుచేసి గమనిస్తున్నారు. మళ్ళీ ఘాట్‌లో చిరుతపులి సంచారం, ఏనుగుల గుంపు సంచరించడంతో శాశ్వతంగా కాలినడక భక్తులకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. తిరుపతి అలిపిరి నుండి తిరుమలకు కాలినడక మార్గం సుమారు 9కిలోమీటర్లు, శ్రీవారిమెట్టుమార్గం 2.5కిలోమీటర్లు. పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఉంది. 24గంటలూ కాలినడక మార్గాల్లో పర్య వేక్షణ అవసరమని టిటిడి, అటవీ, పోలీసు, విజిలెన్స్ వర్గాలు నిర్ణయించాయి. ఈ దశలో ఎంతో భక్తితో, విశ్వాసంతో తమ మొక్కుబడుల్లో భాగంగా ప్రతిరోజూ కాలినడక మార్గాల్లో 25వేలమంది వరకు భక్తులు వస్తుండగా ప్రత్యేక పర్వదినాలు, వారాంతపు రోజుల్లో ఈ సంఖ్య 35వేలకు చేరుకుంటోంది. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల భద్రత కోసం శేషాచలంలో డిజిటల్ కెమెరా ట్రాప్‌లు, వన్యమృగాల మానిటరింగ్ విభాగం, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు దిశగా కార్యాచరణ రూపొందించారు. గతంలోనే 3.50కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఇటీవల టిటిడి బోర్డులో ఆమోదం తెలిపారు.

# రైల్వే వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలలో 5వేలకుపైగా టెక్నీషియన్ పోస్టులు ఖాళీ

**గుంతకల్లు రైల్వే, జులై 4 ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖలో దేశ వ్యాప్తంగా ఉన్న వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలలో మొత్తం ఐదువేలకుపైగా టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వేబోర్డు అధికార వర్గాల ద్వారా తెలిసింది. సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలోని ఆరు వర్క్‌షాపులలో మొత్తం 628 టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉండగా, నాసిక్‌లోని రైల్వే ట్రాక్ మిషన్ వర్క్‌షాపులో 28, తూర్పు తీర రైల్వే జోన్‌లోని మంచేశ్వర్ క్యారేజ్ వర్క్‌షాపులో 25, ఈస్టర్న్ రైల్వేలోని మూడు వర్క్‌షాపులలో 418, ఉత్తర పశ్చిమ రైల్వే జోన్‌లోని మూడు వర్క్‌షాపులలో 396, ఈశాన్య రైల్వేలో 99, ఈశాన్య సరిహద్దు రైల్వేలలో ఐదు వర్క్‌షాపులలో 156, నార్దన్ రైల్వేలోని మూడు వర్క్‌షాపులలో 104, దక్షిణ మధ్య రైల్వే జోన్‌లలోని ఐదు వర్క్‌షాపులలో 221, ఆగ్నేయ మధ్య రైల్వే జోన్‌లోని రెండు వర్క్‌షాపులలో 72, ఆగ్నేయ రైల్వేజోన్‌లోని ఖరగ్ పూర్ వర్క్‌షాపులో 193, నైరుతి రైల్వే జోన్‌లోని రెండు వర్క్‌షాపులలో 250, సదరన్ రైల్వేలోని వర్క్‌షాపులలో 1158, వెస్ట్ సెంట్రల్ రైల్వేలోని రెండు వర్క్‌షాపులలో 82, పశ్చిమ రైల్వే లోని ఏడు వర్క్‌షాపులలో 276 కలిపి మొత్తం 4,078 టెక్నీషియన్ పోస్టులతోపాటు బెంగుళూరులోని రైల్ వీల్ ఫ్యాక్టరీలో 04, చెన్నైలోని ఐసిఎఫ్‌లో 736, రాయబరేలిలోని ఎంసిఎఫ్‌లో 118, పాటియాలలోని డిఎం డబ్ల్యూలో 433, కపుర్తలలోని ఆర్‌సిఎఫ్‌లో 57 చొప్పున మొత్తం 1,348 ఖాళీగా ఉన్న టెక్నీషియన్ పోస్టులు కలిపి మొత్తం మీద దేశ వ్యాప్తంగా ఉన్న వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలతో కలిపి 5,426 టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాల సమాచారం.

# నేటి నుంచి గుంతకల్లు-రాయచూర్ డెమో రైలు వేళల మార్పు

**గుంతకల్లు రైల్వే, జులై 04 ప్రభాతవార్త:** అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా కర్ణాటకలోని రాయచూర్‌ల మధ్య ప్రతిరోజు తిరిగే డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసు వేళలను శుక్రవారం (నేటి) నుంచి సవరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతిరోజు సాయంత్రం 6:50 గంటలకు గుంతకల్లు నుంచి బయల్దేరే నెంబర్07799 డెమోప్రత్యేక పాసింజర్ రైలు మొలగవల్లి 07:19/20, నగరూర్ 07:34/35, ఆధోని 07:43/45, కుప్పగల్లు 07:59/8:00, కోసిగి 08:14/15, మంత్రాలయ రోడ్డు 08:28/30, హనుమాన్ పుర 08:36/37, మట్‌మారి 08:49/50, మ్రరి చెట్టాల్ 8:59/09:00, రాయ్‌చూర్‌కు రాత్రి 9:50 గంటలకు చేరుకుంటుంది.



# మహంకాళి అమ్మవారిని దర్శించిన మంత్రి నారా లోకేష్

**- మంగళగిరి నియోజకవర్గంలో పర్యటన**

**మంగళగిరి, జూలై 4, ప్రభాతవార్త :** దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలో శ్రీ మహంకాళీ అమ్మవారినిక ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మహంకాళీ అమ్మవారికి సారే సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మహంకాళీ అమ్మవారికి నూతనంగా నిరి ్మస్తున్న దేవాలయాన్ని పరిశీలించి, పనులు జరుగుతున్న తీరు గురించి ధర్మకర్తలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధజిల్లాల నుంచి శ్రీ మహాంకాళీ అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున ప్రజలు వస్తున్ననేపథ్యంలో ఆలయాభివృద్ధి పై ప్రత్యేకదృష్టి పెట్టాలని లోకేష్ నిర్ణయించు కున్నారు. భక్తుల సౌకర్యం కోసం మెరుగైన రోడ్లు, పార్కింగ్ సౌకర్యం, పరిశుభ్రత ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేసి దేవాలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత చుట్టుపక్కల గ్రామాల నుండి తనని కలవడానికి వచ్చిన ప్రజలను కలసి వారి నుంచి వినతులు స్వీకరించారు. అందర్ని ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగారు.

# లైంగిక వేధింపుల నిరోధానికి కమిటీలు

## కలెక్టర్ కె.వెట్రి సెల్వి

**ప్రభాతవార, జులై4:** పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధానికి ప్రతీ కార్యాలయంలోనూ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం మహిళలపై లైంగిక వేధింపులు నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై మహిళా శిశు సంక్షేమశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రయంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ కార్యాలయాలలో పనిచేసే మహిళలు ఇంటివద్ద బయలుదేరిన దగ్గర నుండి కార్యాలయం చేరుకొని విధులు నిర్వర్తించి అనంతరం ఇంటికి వెళ్ళే వరకు ఎన్నో విధాలుగా వేధింపులకు గురవుతున్నారన్నారు. మహిళల హక్కుల పరిరక్షణలో భాగంగా పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించడానికి 2013వ సంవత్సరంలో ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. చట్టం అమలులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ మహిళలపై లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు నలుగురు సభ్యులతో ఏర్పాటుచేయాలని వారిలో కనీసం ఇద్దరు మహిళలను కూడా సభ్యులుగా నియమించాలన్నారు. కార్యాలయాలలో మహి ళలపై లైంగిక వేధింపులు జరిగే వారిపై తీవ్రమైన చర్యలుంటాయన్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ చట్టంపై మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ చట్టం అమలుకు సంబంధించి చట్టం పరిధిలోకి వచ్చే అంశాలు, ఫిర్యాదు ఎవరికీ ఏ విధంగా చేయాలి, బాధ్యత మహిళల నుండి ఫిర్యాదు తీసుకోవడం, ఫిర్యాదుపై తదుపరి చర్యలు, ఫిర్యాదుపై విచారణకు కమిటీని ఏర్పాటేచేసి విచారణ అనంతరం వేధింపులు చేసిన వ్యక్తిపై తీసుకోవలసిన చర్యలపై నివేధిక అందిం చడం ఫిర్యాదు దారులో ఆత్మస్థైర్యం కలిగించడం తదితర చర్యలపై కమిటీ సభ్యు లకు, ఉగ్యోగులకు అవగాహన కలిగించాలన్నారు. బాధిత మహిళలకు న్యాయం జరిగేలా సంబంధిత కమి టీలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పనిచేయాలన్నారు. కార్యాలయాలలో పనిచేసే మహిళలు ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వర్తించే వాతా వరణాన్ని కార్యాలయంలో కలిగించేందుకు కమిటీలు కృషి చేయాలన్నారు. అదనపు ఎస్పీ స్వరూపరాణి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులపై వేధింపులపై భారతీయ శిక్షాస్మృతిలో చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా సదరు చట్టం అమలుపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. పోస్టర్‌ను ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రదర్శనకు ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఒ కె. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, ఆర్డీఓ ఎస్ఎస్‌కె. ఖాజావలి, డిఆర్‌డిఏ పీడీ ఆర్. విజయరాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి. ప్రకాశరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి నాగరాణి, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, డిఐఓ డా. నాగేశ్వర రావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకట కృష్ణ, నగరపాలక సంస్థ వైద్యాధికారి డా. మాలతీపాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టును ఎటిఎంలా వాడుకున్న ప్రభుత్వాలు!

**- డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మించకపోతే భవిష్యత్తులో ప్రమాదం: మాజీ ఎంపి జివి హర్షకుమార్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 4, ప్రభాతవార్త :** పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి, ప్రపంచంలో అతిపెద్ద లోతైన పోలవరం ప్రాజెక్టును ప్రభుత్వంలోని పెద్దలు ఏటిఎంలా వాడుకున్నారని మాజీ ఎంపి జివి హర్షకుమార్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజీ ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అన్ని ప్రాజెక్టులు రాతి పొరలపై నిర్మించారని తెలిపారు. 1964లోనే నాగార్జున సాగర్ డ్యాం నిర్మించి విజయం సాధించామని తెలిపారు. డ్యాములు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నిర్విరామంగా నిర్మించిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా రాష్ట్రాలకు కుడి ఎడమ కాలువల ద్వారా లక్షలాది ఎకరాలకు నీరు అందిస్తుందని



తెలిపారు. గోదావరి నదిపై ధవళేశ్వరంలో ప్రాజెక్టు నిర్మించి అనంతరం ఆనకట్ట (బ్యారేజ్) కట్టారని తెలిపారు. ఈ ఆనకట్ట ద్వారా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు త్రాగు సాగునీరు అందించడంతో పాటు విశాఖ జిల్లాకు మద్రాస్ రాష్ట్రానికి నీళ్ల అందిస్తున్నారని తెలిపారు. 1990లో వడ్డీ వీరభద్రరావు పోలవరం ప్రాజెక్టు కట్టాలని ఉద్యమం చేశారని తెలిపారు. 2004లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోలవరం ప్రాజెక్టుకు అంకు రార్పణం చేశారని అన్నారు. 2005లో ఆయన ప్రాజెక్టును కాంట్రాక్టర్లకు ముందుగా నగదు చెల్లించి పనులు మొదలుపెట్టే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. 2014లో రాష్ట్రం విడిపోవడంతో కాలువల నిర్మాణ సంస్థలకు అప్పగించారని తెలిపారు. ప్రాజెక్టు ఇసుక పొరలపై నిర్మాణం చేపట్టారని తెలిపారు. 30 క్యూసెక్కుల నీరు నెలలు చేసే సామర్థ్యంతో అంచనా వేస్తే దానిని 50 లక్షల క్యూసెక్కుల నీరు నిలువ శేష సామర్థ్యంతో నిర్మాణం చేపట్టారని అన్నారు. ఇంత కష్టతరమైన డ్యామ్ నిర్మాణానికి డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మించాలి ఖర్చు మిగుల్చుకోవడం కోసం ఒక్కటే డయాఫ్రమ్ వాల్ నిర్మించారని ఇప్పుడు కొట్టుకుపోయిందన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బికాం జనరల్ కోర్సు తొలగింపు

**విజయవాడ, జూలై4, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బీకాం జనరల్ కోర్సు ఇక విద్యార్థులకు అందుబాటులో ఉండదు. సీఏ చదువుకోవాలనే వారికి ఒక రకంగా ఈ నిర్ణయం నిరాశే., ప్రభుత్వ కళాశాలలో ఈ డిగ్రీ కోర్సును ఉన్నత విద్యాశాఖ నిలిపివేసింది. అంటే ఒకప్పటి బీకాం కోర్సు ఉండదు. అయితే బీకాం కంప్యూటర్స్ అందుబాటులో ఉంటుంది, ఈ కోర్సును బికాంలో నిర్వహించేలా ఉన్నత విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. స్వయంప్రతిపత్తి కళాశాలల్లో రెండు కోర్సులు నిర్వహిస్తుండగా ఇతర కళాశాలల్లో బీకాం కంప్యూటర్ కోర్సు ఒక్కటే అమలు చేయాలని ఆదేశించింది. ప్రవేశాలు తక్కువగా ఉంటున్నందున ఒక్క కోర్సు మాత్రమే నిర్వహించాలని పేర్కొంది. రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు 169 ఉండగా స్వయంప్రతిపత్తి కళాశాలలు 21 ఉన్నాయి. సీఏ చేయాలనుకున్న వారు బీకాం జనరల్‌లోనే ప్రవేశాలు పొందుతారని, కొత్తగా ఈ కోర్సులో వచ్చిన మార్పుల కారణంగా జీఎస్టీ, ఈ-ఫైలింగ్ వంటి అంశాలపై పాఠ్యాంశాలు ఉన్నాయని ఆధ్యాపకులు పేర్కొంటున్నారు.

# హైకోర్టులో జిపి, ఎజిపిల నియామకం

**జిఒలు జారీ చేసిన న్యాయశాఖ కార్యదర్శి**

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదనలు వినిపించేందుకు ఆరుగురు ప్రభుత్వ న్యాయవాదులు, 14 మంది సహాయ ప్రభుత్వ న్యాయవాదులు నియమితులయ్యారు. వీరి నియామకానికి సంబంధించి న్యాయశాఖ కార్యదర్శి వి. సునీత బుధవారం వేర్వేరుగా జీఓలు జారీ చేశారు. జీపీలుగా నియమితులైన వారిలో న్యాయవాదులు గుజ్జర్లపూడి రాజు, జె. దిలీప్‌కుమార్, నాగూరు నాగరాజు, యెలిశెట్టి సోమరాజు, కేఎం కృష్ణారెడ్డి, పొన్నూరు వెంకట సాయి కృష్ణ ఉన్నారు. జి. ప్రశాంఇ కజులూరి ప్రియాంక లక్ష్మి, పొట్లూరి సుదీప్తి పెనుమాక అజయ్‌బాబు, సీవని సతీష్‌కుమార్, చిన్నాల ప్రవీణ్, ఎస్. శరత్‌కుమార్, గడికోట దివ్యతేజ, ఎ సాయిరోహిత్, కొల్లూరి అర్జున్‌చౌదరి ఏజీపీలుగా నియమితులయ్యారు. వీరు బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుంచి మూడేళ్లు ఈ పోస్టుల్లో కొనసాగుతారు.

ఇటీవల ఎస్‌జీపీలుగా నియమితులైన ఇద్దరితో పాటు తాజాగా ఆరుగురు జీపీలను ప్రభుత్వం నియమించింది. ఈ ఎనిమిది మందిలో ముగ్గురు బీసీలు, ఒక్కొక్కరి చొప్పున ఎస్సీ, కాపు, రెడ్డి, బ్రహ్మణ, కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. మరోవైపు ఏజీపీలుగా నియమితులైన 14 మందిలో ఎస్సీ, బీసీ, మైనారిటీలకు చెందిన వారు 8 మంది ఉన్నారు.

వార్త

స్వార్థం కోసం జీవించే వ్యక్తి, తన మరణం ద్వారా ప్రపంచానికి లాభాన్ని చేకూరుస్తాడు.

-టెర్టుల్లియన్


# ముఖ్యమంత్రుల సమావేశం శుభసూచకమే

**భద్రాచలం టీన్ గార్బేజ్ వేయడానికి కూడా స్థలం లేని విధంగా ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న మండలాలు తీసుకున్నారని అందువల్ల ఆ సమస్య ఈ ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరింపబడాలని వారి బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు. ఎప్పుడో పదేళ్ల కిందట కేంద్రం పరిష్కరించిన సమస్య (ఏడు మండలాలు కలపడం పోలవరం ప్రాజెక్టుతో ముడిపడి ఉంది) ఇప్పుడు ఏ విధంగా తిరగదోడటం జరుగుతుందో అంతుచిక్కటం లేదు. ఏది ఏమైనప్పటికిని ఇరు పక్షాల ముఖ్యమంత్రులు చర్చలద్వారా అప్పులు, ఆస్తుల పంపకాలతోబాటు జలాల పంపిణీని ఒక కొలిక్కితెస్తే రెండు రాష్ట్రాలకు మంచి జరిగినట్లవుతుంది. ఏ విధంగా ఇద్దరు నాయకులు ఈ విషయంలో ముందడుగు వేస్తారో వేచి చూడక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

చాలా రోజుల తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జులై 6వ తారీఖున కలవడానికి నిర్ణయించుకోవడం తెలుగు ప్రజలకు మంచి పరిణామంగా భావించక తప్పదు. రెండు తెలుగు రాష్ట్రాలు భౌతికంగా విడిపోయినా మానసికంగా తెలుగువారు కలిసి ఉన్నట్లే లెక్క. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయంగా ఒకప్పుడు బాగా కలిసివున్న వారే! ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు వారిద్దరిదీ గురుశిష్య సంబంధం అని చాలా మంది ప్రస్తావిస్తున్నా, రాజకీయంగా తెలుగుదేశం పార్టీ నుంచి రేవంత్‌రెడ్డి విడిపోయిన తర్వాత తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని తెలంగాణలో సంపాదించుకున్నారు. చంద్రబాబుకు దీటుగా ముఖ్యమంత్రి స్థానంలోకి తెలంగాణలో ఎదిగిన రేవంత్‌రెడ్డి నిర్దిష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రిని కావాలనే ఏకైక లక్ష్యంతో అలుపెరుగని వీరుడిగా ఆ స్థానాన్ని దక్కించుకోగలిగారు. ఇప్పుడిప్పుడే ఢక్కామొక్కీలను చవిచూస్తున్న యువ నాయకుడు ఎందరో పెద్ద పెద్ద నాయకులకు పుట్టినిల్లు అయిన కాంగ్రెస్‌లో ప్రవేశించి అతి తక్కువ సమయంలోనే గుర్తింపు తెచ్చుకొని, సీనియర్ నాయకులు అసూయపడే విధంగా ముఖ్యమంత్రి స్థానాన్ని పొందటం అద్భుతం అని చెప్పుకోకతప్పదు. ముఖ్యమంత్రిగా పట్టువిడుపులతో పాటు వినయం, స్నేహం, రాజకీయ చతురత అవసరమొస్తే వెరపులేని తెంపరితనం ప్రదర్శిస్తున్న రేవంత్‌రెడ్డి తెలంగాణా కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఎదురులేని నాయకుడిగానే స్థానం సంపాదించుకున్న మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిది సుదీర్ఘ రాజకీయ జీవితం. ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు జయాపజయాలు, విజయాలతోపాటు అవమానాలు ఎదుర్కొన్న అసాధారణ రాజకీయ నాయకుడు చంద్రబాబు. రాజకీయంగా 'ఫినిష్' అనుకున్నప్పుడే 'ఫినిక్స్'లా అందరూ ఆశ్చర్యపడే రీతిలో లేవగలిగే నిజమైన రాజకీయ దురంధరుడు! చంద్రబాబు తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి కావటం శుభపరిణామంగా తెలుగువారి అభ్యున్నతిని కోరేవారు భావిస్తున్నారు. జులై ఆరున వారిద్దరూ కలిసినప్పుడు చర్చకు వచ్చే విషయాలు చాలా ఉన్నాయి. చాలా సంవత్సరాలు అంటే విడిపోయిన తర్వాత పదేళ్ల నుంచి కొరుకుడు పడని, పరిష్కరించబడని సమస్యలుగానే ఉన్నాయి.మొదటిది ఆస్తులు-అప్పుల పంపకం.విడిపోయినప్పుడు కుటుంబ సభ్యుల మధ్య వచ్చే సమస్యలాంటిదే రాష్ట్రాలు విడిపోయినప్పుడు ఈ సమస్య వచ్చిపడింది. షెడ్యూల్ తొమ్మిది, పదిలో సంస్థల పంపకం ముఖ్య సమస్యగా మారింది. షెడ్యూల్ తొమ్మిది కింద 91, షెడ్యూల్ పది కింద 142 సంస్థలను పంచుకోవాలి. (ఎ.పి రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం) ఇవికాక 12 మరికొన్ని సంస్థ



లు ఈ యాక్ట్‌లో పేర్కొనబడనవి కూడా ఉన్నాయి పంపకాలకు సుమారు 1.42 లక్షల కోట్లు విలువైన సంస్థలుగా ఎపి ప్రభుత్వం విలువకట్టింది. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇది కేవలం 'నోషనల్ విలువ మాత్రమే' అసలైన విలువ తక్కువని చెబుతున్నది. ఈ సందర్భంగా వేసిన షీలాబేడీ కమిటీ 91 సంస్థలలో 89 సంస్థల పంపకాల విషయంలో కొన్ని ప్రతిపాదనలు సమర్పించింది. కానీ వాటి విషయంలో రెండు రాష్ట్రాలూ ఒక నిర్ణయానికి రాలేకపోయినాయి. ఎపి ప్రభుత్వం ఆమె సూచనలను తు.చ తప్పకుండా ఒప్పుకోవాలని చెబుతుంటే రీఆర్గనైజేషన్ యాక్ట్‌కు విరుద్ధంగా ఆ సూచనలు ఉన్నాయని అందుకు ఒప్పుకోము అని తెలంగాణా ప్రభుత్వం చెబుతున్నది. పవర్ బకాయిల విషయంలో కూడా రెండు ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. ఎవరు ఎంత చెల్లించాలన్న విషయంలో మల్లగుల్లాలు పడుతూనే ఉన్నాయి. కేంద్రహోంమంత్రిత్వ శాఖ ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం 6,740 కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించింది. కృష్ణా, గోదావరి నదుల జలాలను పంచుకోవటంలో కొంత భేదాభిప్రాయాలున్నా, ఇరుపక్షాలు కొన్ని విషయాల్లో ఈ సందర్భంగా ఒడంబడికలు తమంతట తామే చేసుకున్నాయి. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ బైఫర్కేషన్ విషయంలో కేంద్ర హోం మినిస్ట్రీ సమస్యను పరిష్కరించగలిగింది. 12.5 లక్షల ఉద్యోగస్తులను పంచుకోవడం, కమల్‌నాథన్ కమిటీ సూచనల మేరకు జరిగింది. కొద్దిమంది ఉద్యోగస్తుల పంపకం మాత్రమే మిగిలి ఉంది. ఇద్దరు ముఖ్యమంత్రుల మీటింగ్ మంచి వాతావరణంలో జరిగే అవకాశం ఉన్నప్పటికినీ, వారు కలవబోయే ముందు పూర్వ తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఒక ప్రధాన విషయాన్ని వారి ముందుఉంచారు. ఏడు మండలాలు, లోయర్ సీలేరు, విభజన చేసినప్పుడు కలిపినవి తిరిగి రేవంత్‌రెడ్డి వెనక్కి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ఏడు మండలాలు (తెలంగాణకు చెందినవి) 460 ఎమ్‌డబ్ల్యు లోయర్ సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు మే 29, 2014లో ఆర్డినెన్సు ద్వారా ఎపిలో కలపటం జరిగింది. అప్పట్లోనే సియం ఎలక్ట్ చంద్రశేఖర్‌రావు గట్టిగా ఈ చర్యను వ్యతిరేకించారని, తెలంగాణకు నష్టం జరిగే రీతిలో ఆర్డినెన్సు తేవటం వల్ల మే30 నాడే తెలంగాణ బంద్‌కు పిలుపు ఇచ్చి తమ వ్యతిరేకతను వెల్లడించారని హరీష్‌రావు పత్రికలవారికి చెప్పటం జరిగింది. ఎన్‌డియే కూటమిలో టిడిపి భాగస్వామి కాబట్టి ఎపి ముఖ్యమంత్రి ఆవిధంగా కేంద్రాన్ని ఒప్పించి తెలంగాణకు మేలు చేకూర్చాలని కూడా ఆయనమీడియా సమక్షంలో కోరారు. భద్రాచలం టీన్ గార్బేజ్ వేయడానికి కూడా స్థలం లేని విధంగా ఆ చుట్టుపక్కల గ్రామాలు ఉన్న మండలాలు తీసుకున్నారని అందువల్ల ఆ సమస్య ఈ ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరింపబడాలని వారి బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు. ఎప్పుడో పదేళ్ల కిందట కేంద్రం పరిష్కరించిన సమస్య (ఏడు మండలాలు కలపడం పోలవరం ప్రాజెక్టుతో ముడిపడి ఉంది) ఇప్పుడు ఏ విధంగా తిరగదోడటం జరుగుతుందో అంతుచిక్కటం లేదు. ఏది ఏమైనప్పటికిని ఇరు పక్షాల ముఖ్యమంత్రులు చర్చలద్వారా అప్పులు, ఆస్తుల పంపకాలతోబాటు జలాల పంపిణీని ఒక కొలిక్కి తెస్తే రెండు రాష్ట్రాలకు మంచి జరిగినట్లవుతుంది. ఏ విధంగా ఇద్దరు నాయకులు ఈ విషయంలో ముందడుగు వేస్తారో వేచి చూడక తప్పదు. ●

# మంచం పట్టిన గిరిజనం!

గిరిజన సంక్షేమం,అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని, యేటా దేశవ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్ధాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి.వైద్య సదుపాయాల మాట అటుంచి కడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులకు కంటిచూపు మందగించి క్రమేణా అంధులుగా మారుతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులు ఉండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారుతున్నారనే సమాచారం ఆందోళన కలిగిస్తున్నది. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధుల్లో నాలుగో వంతు కూడా వారికి చేరడం లేదనేది పాలక పెద్దలకు తెలియందికాదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు (ఐటిడిఎ)లు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఎర్రబస్సు ఎక్కనివారే కాదు కనీసం ఈనాటి వరకు చూడనివారు ఎందరో ఉన్నారు. గిరిజన అభ్యుదయం, సంక్షేమం అంటూ వేదికలెక్కి ఎన్నిఉపన్యాసాలిచ్చినా, ఓట్లకోసం పాకులాడుతున్నారే తప్ప వాస్తవంగా గిరిజనులకు కనీస సదుపాయం కల్పించడంలో చిత్తశుద్ధి చూపలేకపోతున్నారు. మిగిలిన వాటి మాట ఎలాఉన్నా వైద్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చెప్పొచ్చు. ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా, డెంగ్యూ, వంటి వ్యాధులు విజృంభించడం వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైంది. అంతేకాదు ఎప్పటికప్పుడు రకరకాల కొత్త జబ్బులు కూడా గిరిజన గ్రామాలపై దాడి చేస్తున్నాయి. మొన్న ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా రక్కసి కూడా గిరిజన ప్రాంతాల్లో తన ప్రతాపాన్ని చూపింది. ఈ యేడాది కూడా రకరకాల విషజ్వరాలతో గిరిజన ప్రాంతాలు విలవిల్లాడుతున్నాయి. గిరిజనులు ఎన్ని ఇక్కట్లుపడుతున్నా రాజకీయాల అవసరాల కోసమే తపన పడుతున్నారు తప్ప త్రికరణశుద్ధిగా వారి అభ్యున్నతికి ప్రయత్నాలు చేయడం లేదనేది అందరికీ తెలిసిందే. ప్రతిపక్షంలో ఉన్న నాయకులు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వారిని కలుసుకొని పరామర్శించడం, అలాగే అధికారంలో ఉన్నవారు అంతగా పట్టించుకోవడం పరిపాటిగా మారిపోయింది. గతంలో గిరిజన ప్రాంతాల్లో ప్రజ్వరిల్లిన విషజ్వరాలకు బలైన గిరిపుత్రుల గురించి మీడియా ఎన్నోసార్లు ఎలుగెత్తిచాటాయి. అవన్నీ అభూత కల్పనలేనని మీడియాపైనే ఆనాటి పాలకులు విమర్శలు గుప్పించారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్ననేతలు చేసిన హడావుడి అంతాఇంతా కాదు. తాము అధికారంలోకి వచ్చి గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని హామీలిచ్చారు. అధికారంలోకి రాగానే పాతనేతలు పాత పాటలే పాడుతున్నారు. ఇతర విషయాలు ఎలా వున్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలు నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయంలోప్రత్యేక శ్రద్ధ వహించి కనీసం వారికి కేటాయించిన నిధులువారికే అందేలా చూడడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారు. గతంలో గిరిజనులకు కేటాయించిన నిధులు గిరిజనేతరులకు తరలిస్తున్నారనే ఆరోపణలు రావడం, అందులో కొంతమేరకు నిజం ఉండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1970లో సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావ్‌ను తొలి సంక్షేమ శాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హేమండార్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించడం ప్రారంభించారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను పెద్దఎత్తున నియమించారు. కానీ వారిని అక్కడికి పంపడంలో నేటికీ అంతగా సఫలీకృతంకాలేకపోతున్నారు.దీనికితోడు సరఫరా అవుతున్న మందుల్లో అధికశాతం నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యంవైపు మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికీ పసర్లతో వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడమే కాదు కొన్నిసార్లు ప్రాణాలకు కూడా ముప్పు తెచ్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. 2011 లెక్కల ప్రకారం దేశంలో పదకొండు కోట్ల మంది గిరిజనులున్నారు.గిరిజన ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ, పోషకాహారలోపం, శిశుమరణాలు, మానసిక ఆరోగ్యసమస్యలు, కుటుంబ నియంత్రణ వ్యసనాలు, ఆరోగ్యంపై అవగాహన పెంపు వంటివాటిపై అభయబంగ్ కమిటీ చేసిన సిఫారసులను అమలుకు ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి.

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.



ఫిలప్ మాసింగర్

# సూడాన్‌లో కరవుకు బాధ్యులెవరు?

డి.జె.మోహనరావు

తిండి దొరకక చెట్ల ఆకులను తింటున్న మనుషులు. సూడాన్ దేశంలో ప్రస్తుతం వాస్తవ పరిస్థితికి నిదర్శనం. దీనికి కారణం ఇద్దరు వ్యక్తుల మధ్య ఆధిపత్యపోరు. వీరిలో ఒకరు సూడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్‌ఫత్తా బుర్హాన్ కాగా, మరొకరు ర్యాపిడ్‌సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్యపోరు ఏప్రిల్ 2023లో పెద్దఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరవు కోరల్లో చిక్కడానికి కారణమయింది. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత పద్నాలుగు నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతోపాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్,ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరవు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డుస్థాయిలో పెరిగింది. ఊహాతీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్రస్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజు లక్షలాది నప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలుశక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్‌లో అవసరాలుఎక్కువగా ఉన్నాయి.ప్రజల ఆదాయాలపై ప్రభావంచూపింది. సూడాన్ 'బ్రెడ్ బాస్కెట్', అల్‌జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదులక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. గత సంవత్సరంలో చాద్‌కు వచ్చిన ఆరు లక్షలతో కలుపుకొని చాలా మంది ప్రజలు సూడాన్ నుండి పొరుగు దేశాలకు పారిపోయారు. ఇప్పుడు సూడాన్ పొరుగు దేశాలు పెరుగుతున్న శరణార్థుల సంక్షోభం, సరిహద్దుల్లో సంఘర్షణల ప్రమాదం రెండింటినీ ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచంలో ఏయే దేశాలలో మానవతా సంక్షోభాలు ఎక్కువగా ఎదుర్కొనే అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ ఎమర్జెన్సీ వాచ్ లిస్టులో సూడాన్ మొదటి స్థానంలో ఉంది.సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం, ఆర్థిక సంక్షోభం, ఆరోగ్యసంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి. సూడాన్ సంఘర్షణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతాసహాయం అవసరమైంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్యసూడాన్ జనాభాలో (2.50 కోట్ల) సగానికిపైగా అవసరంలో ఉన్నారు. ఏప్రిల్ 2023నుండి జరిగిన క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమఇళ్లను వదిలిపారిపోయేలా చేసింది. జూన్ 2024 నాటికి స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య దాదాపు 1.2 కోట్లకు చేరుకుంది. సంఘర్షణ చెలరేగడానికి ముందే విపరీతమైన వాతావరణ షాక్‌లు, సామాజిక,రాజకీయ అశాంతి, పేదరికం, ఆకలి, పెరుగుతున్న ఆహార ధరల కారణంగా సూడాన్ ఇప్పటికే మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ క్లాసిఫికేషన్ గణాంకాల ప్రకారం సూడాన్‌లో 1.64 కోట్ల మంది పిల్లలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. వీరిసంఖ్య గత ఆరు నెలల్లో రెట్టింపు అయింది. దాదాపు 75 శాతం మంది పిల్లలు ఇప్పుడు రోజువారీ ఆకలితో అలమటిస్తున్నారు. పిల్లల్లో పోషకాహార లోపం ఎక్కువగా ఉంది. సుమారు 25 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. సేవ్ ది చిల్డ్రన్ అంచనా ప్రకారం ఇది డిసెంబర్‌లో 83.36 లక్షల నుండి 1.635 కోట్ల మంది పిల్లలకు పెరిగింది. తగినంత ఆహారం లేకపోవడం పోషకాహార లోపానికి దారితీస్తుంది. ఇది పిల్లల ఆరోగ్యం అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపించడమే కాకుండా కొన్ని పరిస్థితుల్లో చావుకు కూడా కారణం కావచ్చు.సూడాన్ దేశవ్యాప్తంగా గ్రేటర్ డార్ఫర్, సౌత్ నార్త్ కోర్డోఫాన్, బ్లూనైల్, అల్జాజిరా, ఖార్టూమ్‌లతోసహా పది ప్రాంతాలలో 7.55 లక్షల ప్రజలు ఐదవ దశ విపత్తు పరిస్థితుల్లో ఉన్నారని ఐపిసి చెప్తుంది. ఈ పద్నాలుగు ప్రాంతాలలో నివాసితులు, యుద్ధబాధితులు, శరణార్థులను కరవు ప్రమాదం బెదిరిస్తుంది. వీరిలో 3.55 లక్షల మంది పిల్లలు ఉంటారని సేవ్ ది చిల్డ్రన్ అంచనా వేసింది. సూడాన్లో కరవు నివారణకు అంతర్జాతీయ సమాజం మానవతా దృక్పథంతో ఆహార ధాన్యాలు, నిత్యావసరాలు, పిల్లలకు కావలసిన పాల ప్యాకెట్లు, పోషకాహార పదార్థాలు అందచేయాలి. ●

# ప్రజావాక్కు



## విషాదానికి బాధ్యులెవరు?

**యూపిలో** జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా అమాయక ప్రజలు మృతి చెందడం విచారకరం. దీనికి బాధ్యత ఎవరిది?అటువంటి సభలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ఆ సదరు బాబా జరిగిన ఘోరానికి బాధ్యత వహిస్తారా?పోయిన ప్రాణాలను తిరిగిఇవ్వగలరా? ప్రజల విశ్వాసాలపై నమ్మకాలపై ఉన్న ప్రేమ వారి ప్రాణాలపై లేదా? వారికి కనీస సదుపాయాలు లేకుండా ఇష్టానుసారంగా, వేలాదిమంది భక్తులను ఎలా రప్పించారు. ఇకనైనాఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలి. ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలి. సభలకు తగిన వసతులు కల్పించి ఆపై ప్రవచనాలు చెప్పాలి. ఇటువంటి దురదృష్ట సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## మత్స్యరాశులకు ముప్పు

**సముద్రవ్యర్థాలు** మత్స్యరాశులకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు, బోటు ఆపరేటర్లు తమ వెంట తీసుకెళ్లే ప్లాస్టిక్ వ్యర్థాలు, తెగిన వలలను సముద్రజలాల్లోనే పడేస్తున్నారు. నీటిపై తేలియాడేపాలిథిన్ సంచులు,ప్లాస్టిక్ సీసాలు,వలలు ముక్కలు సముద్ర జీవులకు శాపంగా మారుతున్నాయి. తెగిన వలల్లో చిక్కుకొని తాబేళ్లు,పీతలు, చేపలువంటి జీవరాశులు మృత్యువాతపడుతున్నాయి. సముద్ర వ్యర్థాల కారణంగా మత్స్య సంపద ఐదుశాతం మేర తగ్గే అవకాశం ఉంది. సముద్ర తీర ప్రాంతానికి కొట్టుక పర్యాటకులు సముద్ర కాలుష్య నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఆగిపోయిన పింఛన్ల మాటేమిటి?

**ఆంధ్రప్రదేశ్‌లో** ఏడువేల పింఛను ఇవ్వడం అపూర్వం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున చేయలేదు. ప్రభుత్వంఅర్హులైన అందరికీ పింఛన్అందిస్తోంది. బాగానే ఉంది. మరి పింఛన్ అర్హత ఉండి గతంలో కొన్ని నెలల పాటు తీసుకోకపోయిన వారిపింఛన్ ఆగిపోయింది. అటువంటి వారికి ఏ నిబంధన లేకుండా పునరుద్ధరించాలి. చాలామంది అనారోగ్యంతో, లేకపోతే ఊర్లో ఉండకపోవడంతో వారి పింఛన్లు బ్లాక్ అయ్యాయి. పింఛన్ ఐడి ఉన్న వాళ్లను అర్హులుగా చేయాలి.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

## కొత్త చట్టాలతో న్యాయం జరిగేనా?

**కొత్త చట్టాలతో** న్యాయం జరిగేనా అనేది మంచి అనుమానం రేకెత్తించింది. బ్రిటిష్‌కాలం నాటిచట్టాలు మార్చి స్వదేశీ చట్టాలతో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పు తెచ్చింది. ఇవి ఎంతవరకు ప్రజలకు న్యాయం చేస్తాయో ముందు ముందు తెలుస్తుంది. కానీ వైద్య వృత్తిలో ఉన్న వైద్యులకు మాత్రం ఆ చట్టంమెడమీద కత్తిలాగ ఉంది. సమాజంలో జరిగే నేర హత్యలకు, డాక్టర్ చికిత్ససమయంలో జరిగిన మరణాలకు ఎలాంటి బేధం ఈ కొత్త చట్టంలో లేదు. అది కూడా హత్యలాగ చట్టం చూస్తుంది. కానీ శిక్ష వేరు. ఏ వైద్యుడు అయినా రోగి రోగాన్ని నయం చేయడానికి ప్రయత్నించి ప్రాణం నిలబెడతాడు. ఈ సేవలోఎంతప్రయత్నం చేసినప్పటికీ అనుకోకుండా వివిధ కారణాలవల్ల మరణం సంభవిస్తే అది హత్య ఎలావుతుంది?ఒకవేళ ఏదైనా నిర్లక్ష్యం ఫిర్యాదు ఉంటే ఒక నిపుణుల కమిటీ ఏర్పరచి వారి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవచ్చు. కానీ హత్యగా పరిగణించవద్దు. కానీ ఈ విషయం కొత్త చట్టంలో లేదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరివీధి, నల్గొండ

## ధరలు తగ్గించాలి

**నిత్యావసర** సరుకుల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు.ఒకపక్క ఇంటిఅద్దెలు,మరోపక్క పిల్లల చదువులు, ఇంకోపక్క అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.ఇక గ్రామాల్లో ఉపాధి లేక నగరాలకు వలసొచ్చిన వేతనజీవులు అధికధరలతో పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గతంలో రేషన్ దుకాణాల్లో కొన్నిసరుకులు అందచేసే వారు కాగా,గత కొన్ని నెలలుగా కేవలం బియ్యంమాత్రమే ఇస్తున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర సరుకుల ధరలను తగ్గించేందుకు కృషి చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## అవగాహన కల్పించాలి

**మనిషి** ఎవరైనా జీవిత కాలంలో కలిగితే ధనం లేక సేవను దానంచేయగలరు.లేదామరణానంతరం దేహంలోఏదైనా భాగం, లేదా పూర్తి దేహం దానం చేయడం ఒక అపూర్వ త్యాగం. ప్రమాదాల్లో అవయవాలు దెబ్బతిన్నవారికి వేరొకరి అవయవం ద్వారా జీవించడం వైద్యుల ప్రతిభ, దానంచేసిన వ్యక్తి గొప్పతనం.సరైన సమయంలో దొరక్క ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. రోగి బంధువులకు అవగాహన కలిగించడం, అవసరాన్ని ప్రజల్లో చైతన్యం కలిగించడం సామాజిక బాధ్యత.


-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

# విద్యార్థుల్లో లోపిస్తున్న అభ్యసన సామర్థ్యాలు



వాసిలి సురేష్

ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన 'న్యాస్' సర్వేలోని వివరాలను వెల్లడించింది.ఈసర్వే ద్వారా దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యార్థుల్లో ప్రమాణాలు లేవని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రాథమిక విద్యలో ప్రగతి లోపించినట్లు తెలుస్తోంది. విద్యార్థులు ఐదో తరగతికి వచ్చినా సరిగ్గా చదవలేని, రాయలేని స్థితిలో ఉన్నారని వెల్లడయింది. గణితంలోఅయితే విద్యార్థులు మరీ వెనుకబడిపోతున్నారని కూడా తెలుస్తోంది. రెండేళ్ల కిందట ఏర్పరుచుకున్న లక్ష్యాల సాధనలో ఎటువంటి మార్పు కన్పించలేదు. విద్యార్థుల విద్యాప్రమాణాలు లోపించడానికి దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరతే అని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యలో విద్యార్థుల ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవని కేంద్ర విద్యాశాఖ పేర్కొంది. అన్ని రాష్ట్రాల్లో ఈ లోపం కనిపిస్తోందని దీన్ని అధిగమించేందుకు కసరత్తు అవసరమని తెలిపింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. 2026నాటికి దశలవారీగా ప్రమాణాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చిన రాష్ట్రాలు, ఆ దిశగా అడుగులు వేయలేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్రం ప్రతీ రెండేళ్లకోసారి నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్)ను నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థుల ప్రమాణాలను పరిశీలిస్తుంది. అలా తాజాగా చేపట్టిన సర్వేలో తేలిన అంశాలను వెల్లడించింది. విద్యార్థుల్లో కనీస అభ్యసన స్థాయిలు కూడా ఉండటం లేదు. ప్రతి విద్యార్థికి ఐదో తరగతికి చేరేసరికి చదవడం, రాయడంతోపాటు సబ్జెక్టుల్లో ప్రాథమిక అవగాహన అవసరం.ఇది తేల్చేందుకు కేంద్ర విద్యాశాఖ సర్వేలో 28 అంశాలపై స్వల్పస్థాయి ప్రశ్నలు ఇచ్చింది. విద్యార్థుల్లో 56-68 శాతం మంది 50 శాతం ప్రశ్నలకే సమాధానం ఇచ్చారు. గణితంలో అయితే 70శాతం మంది విద్యార్థులు30 శాతం ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేకపోయారు. 8వ తరగతి విద్యార్థులు కూడా గణితంలో 37 శాతం ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వలేకపోతున్నట్టు సర్వేలో గుర్తించారు. ప్రాంతీయ భాషల్లో రాయడం, చదవడంలోనూ విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. ఈ కేటగిరిలో కనీసంసగం ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వగలిగినవారు 53 శాతం మంది మాత్రమే. చాలా రాష్ట్రాల్లో 13.85శాతం మంది 8వ తరగతి వచ్చేసరికి బడి మానేస్తున్నారని దీన్ని కనీసం ఆరుశాతానికి తగ్గించాలని రాష్ట్రాలకు కేంద్రం టార్గెట్ పెట్టింది. రెండేళ్ల క్రితం సర్వే చేసిన సమయంలో కేంద్రం అన్ని రాష్ట్రాల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించింది. కనీసం 50శాతం, ఆపైన ప్రశ్నలకు సరైన సమాధానం రాసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించింది. ఆ సమయంలో ఆ తర్వాత ఐదేళ్లలో వందశాతం లక్ష్యాన్ని చేరుకుంటామని రాష్ట్రాలు హామీఇచ్చాయి. కానీ ఇప్పటివరకు పెద్దగా మార్పు మొదలైనట్టు కనిపించలేదని కేంద్రం భావిస్తోంది.



ఈ నేపథ్యంలో మరోమారు కొత్త లక్ష్యాలను నిర్దేశించే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. పిల్లల్లో ప్రమాణాలు పెరగకపోవడానికి పాఠశాలల్లో టీచర్ల కొరతే కారణమని అధికారులు అంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో కూడా కరోనా తర్వాత నాణ్యమైన టీచర్లు దొరికే పరిస్థితి లేక సమస్యగా మారిందని విశ్లేషిస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించడానికి కారణాలు ఏమి ఉండవచ్చు అంటే? గత ప్రభుత్వం కొత్త పాఠ్యపుస్తకాలు, వాటికి అనుగుణంగా ప్రాథమికదశలో వర్క్‌బుక్స్ తీసుకురావడం జరిగింది. దీంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అభ్యాసాలను, వర్క్‌బుక్స్‌లో అభ్యాసాలను చేయించాల్సి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల మీద, విద్యార్థుల మీద భారం అధికమైంది. దీనికితోడు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు, స్థానిక జిల్లాస్థాయి, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో తనిఖీలు నిర్వహించి విద్యార్థులు పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోటు పుస్తకాలు ఎంతవరకు పూర్తిచేశారో పరిశీలించారు. పూర్తి చేయించని ఉపాధ్యాయులపై సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు ఇలా ఎన్నోచర్యలు తీసుకున్నారు. కానీ క్షేత్రస్థాయిలో విద్యార్థుల, ఉపాధ్యాయుల పనిఒత్తిడి వైపు నుంచి ఆలోచన చేయలేదు. రాష్ట్రంలో అత్యధికప్రాథమిక పాఠశాలల్లో ఒకరులేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో పూర్తిస్థాయిలో పుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్‌లో అభ్యాసాలు చేయించడం సాధ్యం కాని పని అని అందరికీ తెలిసిందే. కానీ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అంశాలు అర్థమయినా కాకపోయినా యాంత్రికంగా పుస్తకాల, వర్క్‌బుక్స్ అభ్యాసాలను పూర్తి చేసి అధికారుల తనిఖీలనుంచి బయటపడేందుకు శ్రమించాల్సి వచ్చింది. దీంతో విద్యార్థులో నామమాత్రంగా కేవలం పరీక్షలు నిర్వహించి పూర్తిచేశారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోలేకపోయారు. అంతేకాకుండా పాఠ్యపుస్తకాల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లో పాఠాలు ఉండటం అదే విధంగా రెండుభాషల్లో పాఠాలకు చెందిన అభ్యాసాలు పూర్తిచేయాల్సి రావడంతో పిల్లలపై అధికఒత్తిడి ఏర్పడింది. అదే విధంగా మూడవ తరగతి నుంచి విద్యార్థులకు టోఫెల్‌లో శిక్షణ దానికి సంబంధించిన పరీక్షలు, లెర్న్ ఏ వర్డ్ పేరుతో ఇంగ్లీషుపదాలు నేర్పించడం వీటన్నింటి వల్ల ప్రాథమిక దశలో పిరియడ్లు, బోధనా సమయం, పనిదినాలు సరిపోలేదు. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయ పోస్టులు తీసేయడం జరిగింది. కొత్త డిఎస్సీ కానీ, ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయడం జరగకపోవడంతో ఉన్న ఉపాధ్యాయులపై అధికఒత్తిడి ఏర్పడింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి తగిన శిక్షణ ఇవ్వడానికి సమయం లేకపోయింది. ఇప్పటికైనా ఉపాధ్యాయులు తాము స్వేచ్ఛగా తమ ఫ్రీస్టైల్‌లో బోధించడానికి, కనసీ అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి స్వేచ్ఛను కలిగించాలి. పనిఒత్తిడి తగ్గించాలి. ఉపాధ్యాయులపై బోధనేతర పనుల ఒత్తిడి తగ్గించాలి. ఉపాధ్యాయులు సిలబస్, పాఠ్యపుస్తకాలతో సంబంధం లేకుండా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైనఏర్పాట్లు, చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చూడాలి. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# బీహార్‌లో కుప్పకూలిన మరో వంతెన



## పక్షంరోజుల్లో కూలిపోయిన పది వంతెనలు

**రాంచి, జులై 4:** బీహార్‌లో మరో వంతెన కుప్పకూలింది. సారన్ జిల్లాలో గురువారం గండకినదిపై నిర్మించిన ఈ బ్రిడ్జి ఒక్కసారిగా కూలిపోయింది. 15 ఏళ్లక్రితం స్థానిక అధికారులు ఈ వంతెనను నిర్మించారు. బనేయపూర్ బ్లాక్‌లో గండకి నదిపై నిర్మించిన ఈ వంతెనతో ఒక్క పక్షంరోజుల్లో పది వంతెనలు బీహార్‌లో కూలిపోయాయి. వరుసవెంబడి ఇలా వంతెనలు కూలిపోవడంపై నిర్మాణంలో ఉన్న నాణ్యతపై సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ముందురోజే సివాన్ జిల్లాలో రెండు వంతెనలు కూలిపోయాయి. మరుసటిరోజే మళ్లీ మరో వంతెన కూలిపోవడం వెనుక నిర్మాణంలో ఉన్న అవినీతేనని స్థానికులు నిరసన వ్యక్తంచేసారు. ఇటీవలికాలంలో ఈ వంతెన సమీపంలోనే పూడిక తీతపనులుచేసినట్లు చెపుతున్నారు. అయితే అదొక్కటే కారణం కాదని కూడా తెలుస్తోంది. ముందురోజే సారన జిల్లాలోనే జనతాబజార్‌ప్రాంతంలో ఒకటి, లాహ్లాద్‌పూర్ ప్రాంతంలో మరోటి వంతెనలు కూలిపోయాయి. ఈచిన్న వంతెనలు కూలిపోవడానికి భారీ వర్షాలే కారణం అయి ఉండవచ్చున్న వాదన కూడా అధికారులు,స్థానికులు లేవనెత్తుతున్నారు. సివాన్, సారన్; మధుబని, అరారియా, తూర్పుచంపారన్; కిషన్‌గంజ్ జిల్లాల్లో మొత్తం గడచిన 16 రోజుల్లో పది వంతెనలు కూలిపోయాయి. ఈ సంఘటనలపై డిప్యూటి సిఎం సామ్రాట్‌చౌదరి మాట్లాడుతూ అన్ని పాతవంతెనలను సర్వేచేయాలని ఆదేశించినటు తెలిపారు.

వెంటనే మరమ్మతులు చేయాల్సినవాటికి చేయాలని కూడా చెప్పామన్నారు. ముఖ్యమంత్రి కూడా సంబంధిత శాఖలను తక్షణమే వాటి నిర్వహణ ప్రణాళికలు అంచేయాలని ఆదేశించారని, వంతెనలతోపాటు కాజ్‌వేలను కూడా చూడాలనిచెప్పారన్నారు. ఈ వంతెనలు కూలిపోవడంపై ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ దర్యాప్తునకు ఆదేశించారని నిందితులుగా తేలినవారిపై కఠిన చర్యలు తప్పవని సామ్రాట్ చౌదరి చెప్పారు. గతనెల 18వ తేదీనుంచి చూస్తే 12 వంతెనలు కూలిపోయాయయని ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తోపాటు సమాచారం తెలిసినా కూడా ప్రధానిమోడీ మౌనంగా ఉన్నారని సుపరిపాలన, అవినీతి రహిత పాలన ఎంతవరకూ వచ్చిందని, రాష్ట్రప్రభుత్వంలోని ప్రతిశాఖలోను అవినీతి ఏస్థాయిలో జరుగుతుందో ఈ వంతెనలు స్పష్టంచేస్తున్నాయని ఆర్జేడి నేత తేజస్వియాదవ్ అన్నారు. రోడ్లు భవనాలశాఖ ఇందుకు సంబంధించి నిర్వహణ ప్రణాళికను సిద్ధంచేసిందని, గ్రామీణ రోడ్ల నిర్మాణశాఖ వెంటనే ఈ ప్రణాళికలు అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేసారు.



## టీమిండియాను తీసుకువచ్చిన ఎయిరిండియా విమానంపై వివాదం

**న్యూఢిల్లీ,జులై 4:** టి20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాను భారత్ తీసుకువచ్చిన ఎయిరిండియా విమానంపై ఇపుడు వివాదం చెలరేగుతోంది. భీకర తుఫాను కారణంగా బార్బడోస్‌లో చిక్కుకున్న టీమిండియాను ఎయిరిండియా ప్రత్యేక విమానాన్ని పంపించి బిసిసిఐ వారందరినీ స్వదేశానికి తెచినచంది. ఇపుడు ఈవిమానం వివాదంగా మారింది. ఈ సర్వీసు కేవలంప్రయాణీకులకోసం కేటాయించినదని దాన్ని రద్దుచేసి బార్బడోస్‌కు పంపించినట్లు పలు వార్తలు వచ్చాయి. దీనితోప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తేలింది. అయితే విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ పరిగణనలోనికి తీసుకుని నివేదిక ఇవ్వాలని ఎయిర్ఇండియాకు ఆదేశాలు జారీచేసింది. దీనిపై ఎయిరిండియా అధికారి స్పందించారు. బార్బడోస్‌కు విమానం పంపడం వల్లప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ముందుగానే వారికి తెలిపామన్నారు. అయినాకూడా కొందరు నెవార్క్‌కు వచ్చారని, వారిని న్యూయర్క్‌కు బస్సులో తీసుకెళ్లామన్నారు. అక్కడినుంచి మరో విమానంలో ఢిల్లీకి చేరేలా ఏర్పాట్లు చేసామన్నారు.



## పవిత్రాగౌడను నా భర్త పెళ్లి చేసుకోలేదు

### పోలీసులకు దర్శన్ భార్యలేఖ!

**బెంగళూరు, జులై 4 :** పవిత్ర గౌడను తన భర్త దర్శన్ పెళ్లి చేసుకోలేదని నటుడి భార్య వెల్లడించారు. ఈ మేరకు బెంగళూరు పోలీసు కమిషనర్‌కు ఆమె లేఖ రాసారు. తన అభిమాని రేణుకాస్వామి హత్యకేసులో అరెస్టయిన కన్నడ నటుడు దర్శన్, అతడి స్నేహితురాలు పవిత్ర గౌడ ప్రస్తుతం పోలీసు కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, విచారణ క్రమంలో పోలీసులు వీరిద్దరిని దంపతులుగా పేర్కొనడం దర్శన్ భార్య విజయలక్ష్మి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె నటుడి భార్య కాదంటూ పోలీసు కమిషనర్ బి. దయానందకు తాజాగా లేఖరాశారు. 'ఇటీవల మీడియా సమావేశంలో పవిత్ర.. దర్శన్ భార్య అంటూ మీరు తప్పుగా ప్రకటన చేశారు. ఆ తర్వాత కర్ణాటక హోంమంత్రి కడా ఇదే మాటఅన్నారు.. విజయలక్ష్మి వివాహమైనప్పటికీ కొంతకాలంగా కన్నడ నటి పవిత్రతో సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే తమ బంధానికి పదేళ్లు అంటూ ఇటీవల నటి ఓ వీడియో పోస్ట్ చేసింది. దీంతో వీరి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ సంబంధం వల్ల విజయలక్ష్మికి అన్యాయం జరుగుతుందని బాధపడిన దర్శన్ అభిమాని రేణుకాస్వామి .. పవిత్ర అశ్లీల సందేశాలు, అసభ్యహెచ్చరికలు చేశాడని పోలీసులు గుర్తించారు. అదే అతడి హత్యకు దారి తీసిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ కేసులు వీరిద్దరితోపాటు మరో 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం వీరంతా కస్టడీలో ఉన్నారు. రేణుకాస్వామి హత్య కేసులో అరెస్టయిన కన్నడ నటుడు దర్శన్ , నటి పవిత్రగౌడ సహా పలువురు నిందితలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. జ్యాడిషియల్ కస్టడీని పొడిగిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# ఆచూకీ లేని బోలేబాబా

### కమిటీ ప్రధాన సేవకుడు, మరో ఆరుగురు అరెస్టు

### ఆచూకీ చెప్పినవారికి లక్ష రూపాయలు రివార్డు



**హత్రాస్(యుపి),జులై 4:** హత్రాస్ తొక్కిసలాట కేసులోపోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. సంఘటనకు ప్రధాన బాధ్యుడుగా చెపుతున్న బోలేబాబా ఇప్పటికీ పరారీలోనే ఉన్నారు. ఇప్పటివరకూ నిర్వహణ కమిటీతో సంబంధాలున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసారు. ప్రధాన నిర్వాహకుడిని పట్టుకునేందుకు లక్ష రూపాయలు రివార్డునుప్రకటించామని ఆలిగఢ్ ఐజి శలభ్‌మాథుర్ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టుచేసేందుకు ఎస్ఒజి బృందాలను నియమించామన్నారు. అలాగే సంఘటనా స్థలంలో లభించినాధారాల మేరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. బాబా పాదధూళి తీసుకుంటే కష్టాలు తొలగిపోతాయని అరెస్టు అయిన వ్యక్తులు తెలిపినట్లు ఐజి చెప్పారు. అరెస్టు అయిన వ్యక్తులంతా సేవలకు పనిచేస్తున్నట్లు తెలిపారని, కమిటీకి అధ్యక్షుడు,సభ్యులు ఉన్నారన్నారు. అవసరమైతే బాబాను కూడా ప్రశ్నిస్తామని చెప్పారు.ఇప్పటివరకూ 121 మంది మృతిచెందారని మృతుల ఆచూకీ గుర్తించినట్లు తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియసైతం పూర్తయిందన్నారు. ఈ ఘటనపై పలు సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు తెలిపారు.

ప్రధాన నిందితుడు మధుకర్‌ను పట్టుకునేందుకు లక్ష రివార్డుప్రకటించామని, త్వరలోనే నాన్ బెయిలబుల్ వారంట్ జారీచేయబోతున్నట్లు చెప్పారు. ఈఘటనలో కుట్రజరిగిందా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేస్తామన్నారు. ప్రజలు ఒకేసారి గుంపుగారాగా నిర్వాహకులు అడ్డుకున్నారని, ఆ తర్వాత ఒకేసారి బయటకు రావడంతో ప్రమాదం జరిగిందన్నారు. మహిళలు పిల్లలు ఒకరిపై ఒకరు పడిపోయారన్నారు. భోలేబాబా నేరచరిత్రకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నామని ఐ.జి వెల్లడించారు. అయితే సత్సంగ్‌కు ఆయనపేరుతో అనుమతి తీసుకోలేదని స్పష్టంచేసారు. అయితే భోలేబాబాపేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చామని, ఆయన ఆచూకీ తెలియలేదని, ఆయన్నుకూడా ప్రశ్నించాలని, సూరజ్‌పాల్ అలియాస్ బోలేబాబాను విచారిస్తామని అన్నారు.

సేవాదార్ వేద్‌ప్రకాశ్ మధుకర్ పేరిట అనుమతి తీసుకున్నారని, నిర్వాహక కమిటీ అనుమతి ఉన్ననేపథ్యంలో కమిటీ ప్యానెల్ సభ్యులు అరెస్టుచేసామని ఆలిగఢ్ ఐజి వెల్లడించారు. బోలేబాబా ఆచూకీ తెలిపినవారికి లక్ష రూపాయలు రివార్డుప్రకటించారు. గతంలో లైంగిక వేధింపుల కేసు కూడా నమోదయింది. ఈ వ్యవహారంలో దోషిగాతేలిన ఆయన కొన్నాళ్లు జైలుశిక్షకూడా అనుభవించారు.బయటకు వచ్చాక బాబా అవతారం ఎత్తారు.

# దేవభూమిని వణికిస్తున్న వర్షాలు



### 100 రహదారుల మూసివేత!

**డెహ్రాడూన్, జులై 7 :** ఉత్తరాఖండ్‌లో కురిసిన భారీ వర్షాలకు అక్కడి నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలకానంద నది ఉప్పొంగడంతో రుద్ర ప్రయాగ వద్ద ఒడ్డున ఏర్పాటు చేసిన 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదరక స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చంపావత్, అల్మోరా, పిథోర్‌గఢ్, ఉధమ్ సింగ్‌నగర్‌తోపాటు కుమార్ తదితర ప్రాంతాల్లో మరో వారం రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ముందని ఉత్తరాఖండ్ వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. డేహ్రాడూన్, తేహ్రి, హరిద్వార్ తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గంగా, అలకనంద, భాగీరథీ, శారద, మందాకిని, కోసి నదుల్లోనీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నదులను అనుకొని ఉన్న దాదాపు 100 రహదారులను అధికారులు మూసివేశారు.

గత 24 గంటల్లో అల్మోరాలోని చౌకుతియా ప్రాంతంలో 72.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. లోహఘట్‌లో 59 మి.మీ, చంపావత్‌లో 45మి.మీ, కాశీపుర్‌లో 42 మి.మీ. హల్ద్వానీలో 31మి.మీ వర్షపాతం నమోదైంది. అలకనంద నది ఉప్పొంగడంతో రుద్ర ప్రయాగ్ వద్ద నది ఒడ్డున ఏర్పాటు చేసని 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. ఈ నేప థ్యంలో అక్కడి వాతావరణ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అప్రమత్త మయ్యారు.

నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున నదీ తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నైనీతాల్, పౌడీ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఎలాంటి విపత్తు తలెత్తినా ఎదుర్కొనేందకు సిద్ధంగాఉండాలని అధికారులను జిల్లా మెజి స్ట్రేట్స్ ఆదేశించారు. గంగా, సరయూ నదులు ప్రమాదకర స్థాయికి కొంచెం దిగువన ప్రవహిస్తుండగా.. అలకానంద, మందాకిని భాగీరథీ నదులు ఇప్పటికే ఆ స్థాయిని దాటేశాయి. మరో వైపు గోమని,కాళీ,గౌరి,శారద నదులు ప్రవాహం కూడా భారీగా పెరుగుతోంది. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడటంతో బద్రీనాథ్, యమునోత్రి, ధర్చులా, తవాఘాట్ జాతీయ రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి.

# సందేహం లేదు.. నేనే అధ్యక్ష అభ్యర్థిని



## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, జులై 4:** డెమోక్రాటిక్ పార్టీ తరపున రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పష్టం చేశారు. పోటీ నుంచి వైదొలగాలని తనపై ఎలాంటి ఒత్తిడి లేదని తెలిపారు. గతవారం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడిన విషయం తెలిసిందే. దీన్ని బైడెన్ సైతం స్వయంగా అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆయన గెలుపుపై స్వపక్షంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆయనను తప్పించాలని కొన్నివర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. వీటికి బదులుగానే బైడెన్ తాజాగా స్పందించారు.

'జీవితంలో నేను చాలాసార్లు కింద పడ్డాను. పైకి లేచి పోరాడాను. ఎన్నిసార్లు పడిపోయావన్నది కాదు.. ఎంత వేగంగా కోలుకున్నావనేదే ముఖ్యమని మా నాన్న చెబుతుండేవారు. అమెరికా సైతం వెనకబడిన ప్రతిసారీ బలంగా పుంజుకొని తానేంటో నిరూపించుకుంది. నేనూ అదే చేయబోతున్నాను. 2020లోలాగే ట్రంప్‌ను ఇప్పుడు కమలాహ్యారిస్ కలిసి నేను ఓడించబోతున్నాను. అది అంత సులభం కాదు. దానికి మీ మద్దతు కావాలి' అని బైడెన్ రాసుకొచ్చారు.

**ఆయన సేవలు మరవొద్దు : వైట్‌హౌస్**

అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఇదే తరహా ప్రకటన చేసింది. బైడెన్ పోటీ నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం చేసింది. ఆయన ప్రస్తుతం తన రాజకీ జీవితంలోనే అత్యంత గడ్డుకాలం ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ట్రంప్‌తో సంవాదంలో తడబాటుపై ఆయన ఇప్పటికే స్పష్టతనిచ్చారని అధికార ప్రతినిధి కరీన్ జీన్-పియర్ గుర్తు చేశారు. ఇలాంటి ఆందోళనలు వ్యక్తమవడం సహజమే అయినప్పటికీ.. గతంలో ఆయన పనితీరును గమనించాలని సూచించారు. నాలుగేళ్లుగా అమెరికాకు చేస్తున్న సేవలను మరవొద్దని తెలిపారు.

మరో నాలుగేళ్లపాటు బైడెన్ సమర్థంగా పని చేయగలరని భావిస్తున్నామని జీన్-పియర్ అన్నారు. ఇప్పుడున్న రాజకీయ నాయకుల్లో ఆయనకున్న పాలనా అనుభవం మరెవరికీ లేదని తెలిపారు. బలమైన ఆర్థికవ్యవస్థ నిర్మాణానికి ఆయన ఇంకా పని చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. రోజువారీ మీడియా సమావేశంలో బుధవారం ఆమె బెడెన్‌ను సమర్థించేందుకు పలు ప్రయత్నాలు చేశారు. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశం ఉందా? ఆయన స్థానంలో కమలా హ్యారిస్ బాధ్యతలు స్వీకరిస్తారా? అంటూ ఎదురైన పలు ప్రశ్నలకు ఆమె 'లేదు' అని సమాధానం చెప్పాల్సి వచ్చింది.



'మిస్ టీన్ ఇంటర్నేషనల్'లో పాల్గొంటున్న యువతులు గురువారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించిన దృశ్యం

# రష్యాపర్యటనకు ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ,జులై 4:** ప్రధాని నరేంద్రమోడీ రష్యా పర్యటన ఖరారయింది. ఈనెల 8నుంచి 10 తేదీలమధ్య ఆయన రష్యాతోపాటు ఆస్ట్రియాలో కూడా అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత ఐదేళ్లలో ప్రధానిమోడీకి రష్యా పర్యటన ఇది తొలిసారికావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించడం కూడా ఇదే మొదటిసారి. అదేవిదంగా భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం గడచిన 41 ఏళ్లలో ఇదేప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధానిమోడీ ఈనెల 8,9తేదీల్లో ఆదేశంలో పర్యటిస్తారు. భారత్ రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ ప్రపంచ అంశాలపైనా చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశం అవుతారు. అక్కడి వ్యాపారప్రముఖులనుద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోను సంభాషిస్తారని విదేశాంగశాఖ ప్రకటించింది. 2019లో రష్యాలోజరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకూ రష్యా భారత్‌ల మధ్య 21సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో ఢిల్లీ వేదికగా పుతిన్‌ఈచర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పైయుద్ధాన్ని ముగించే అంశాన్ని కూడా పుతిన్‌తోమోడీచర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# 'వాస్తవాధీన రేఖ'ను గౌరవించాల్సిందే



### చైనాకు స్పష్టంచేసిన జైశంకర్!

**ఆస్తానా (కజకిస్థాన్), జులై 4 :** సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాకు స్పష్టం చేశారు. వాస్తవీధీన రేఖను గౌరవించడంతోపాటు సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాల్సిందేనని భారత విదేశాంగ శాఖ చైనాకు స్పష్టం చేసింది. వీటితో పాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. కజకిస్థాన్‌లోని అస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సులో భాగంగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యూతో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భేటీ అయ్యారు. భారత్ - చైనా సరిహద్దులో, ముఖ్యంగా లడక్‌తో పాటు వాస్తవీధీన రేఖ వెంబడి నెలకొన్న వివాదాల పరిష్కార మార్గాలపై ఇరువురు నేతల బృందం చర్చించింది. 'ఎల్ఏసీని గౌరవించడం, సరిహద్దులో శాంతి నెలకొల్పడం ఎంతో అవసరం. పరస్పర గౌరవం, పరస్పర మనోభావాలు, పరస్పర ప్రయోజనాలు అనే మూడు అంశాలు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను నిర్దేశిస్తాయి' అని విదేశాంగ మంత్రి జైశంకర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. వీటిలోపాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలపై వీలైంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని చైనాకు నొక్కి చెప్పారు. సైనిక, దౌత్య మార్గాల్లో ఈ ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు ఇరువురు మంత్రులు అంగీకరించినట్లు సమాచారం.

### దొంగతనంచేసి క్షమించాలంటూ

# లేఖరాసి వెళ్లిన దొంగ!

**చెన్నై,జులై 4:** తమిళనాడులో ఒక టీచర్ ఇంటిని దోచేసిన దొంగ తనను క్షమించాలని దోచుకున్న వస్తువులను నెలరోజుల్లో తిరిగి ఇచ్చేస్తానంటూ లేఖరాసి మరీవెళ్లాడు. మేగ్నానపురంలోని సాతంకుళం రోడ్డులో ఈ సంఘటన జరిగింది. సెల్వన్ ఆయన భార్య ఇద్దరూ రిటైర్డ్ ఉపాధ్యాయులే. చెన్నైలో ఉంటున్న తన కుమారుడిని చూసేందుకు జూన్ 17న వెళ్లారు. అయితే తాము లేనప్పుడు ఇంటిని నిత్యంశుభ్రం చేసేందుకు సెల్వీ అనే పనిమనిషిని పెట్టుకున్నారు. జూన్ 26న ఇంటిని క్లీన్‌చేసేందుకు వెళ్లిన సెల్వి తలుపులు తెరిచి ఉండటం చూసి నిర్ఘాంతపోయింది. వెంటనే ఆమె ఈ సమాచారం సెల్వన్‌కు ఫోన్‌చేసి చెప్పింది. వెంటనే వచ్చిన ఆయన ఇంట్లో దొంగలుపడినట్లు గుర్తించారు. రూ.60వేల నగదు, 12 గ్రాముల బంగారునగలు వెండిపట్టీలు దోచుకెళ్లినట్లు నిర్ధారించుకున్నారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఇంటిని తనిఖీచేస్తుండగా దొంగ విడిచిపెట్టిన క్షమాపణ లేఖ కనిపించింది. తనను క్షమించాలని దోచుకున్న వస్తువులను నెలరోజుల్లో తిరిగిఇచ్చేస్తానని దొంగ ఆలేఖలో హామీ ఇచ్చాడు. నన్ను క్షమించండి మీ వస్తువులను మీకు నెలరోజుల్లో అప్పజెబుతాను. మా ఇంట్లో ఒకరికి ఆరోగ్యం బాగాలేకపోవడంవల్లనే ఇలా చేసాను అని దొంగ ఆలేఖలో రాసుకొచ్చాడు. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుప్రారంభించారు. గత ఏడాది కేరళలోని పాలక్కాడ్ సమీపంలో ఇలాంటి ఘటనే జరిగింది. మూడేళ్ల చిన్నారినుంచి నెక్లెస్‌చోరీచేసిన దొంగ ఆ తర్వాత దానిని అమ్మడం ద్వారా వచ్చిన ఒమ్మును క్షమాపణ లేఖతోతిరిగి ఇచ్చేసాడు.

# రాజస్థాన్‌లో మంత్రి రాజీనామా



**జైపూర్,జులై 4 :** తాను బాధ్యత వహించిన స్థానాల్లో ఓడిపోవడంతో రాజస్థాన్ మంత్రి కిరోడిలాల్‌మీనా తన పదవికి రాజీనామా చేశారు. బిజెపి నేతన రాజస్థాన్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయన బాధ్యత వహించిన స్థానాల్లో కమలం పార్టీ ఓడిపోవడమే అందుకు కారణం. వివరాల్లోకి వెళితే.. కిరోడి మీనా రాజస్థాన్ ప్రభుత్వంలో కీలక పదవిలో కొనసాగుతున్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికల్లో దౌసా సహా ఏడు స్థానాలకు మీనా బాధ్యత వహించారు. ఒక వేళ ఎన్నికల్లో ఏ ఒక్క స్థానంలో బిజెపి ఓడిపోయినా తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రచారం సమయంలో వాగ్దానం చేశారు. అయితే.. అంచనాలకు భిన్నంగా ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్రంలోని 25 స్థానాలు ఉండగా.. 14 ఎంపీ స్థానాలకు మాత్రమే గెలుచుకోగలిగింది. దౌసా సహా ఏడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ విజయ పతాకం ఎగురవేసింది.మిగతా చోట్ల ఇతర పార్టీలు గెలుపొందాయి.

దీంతో చేసిన వాగ్దానం కిరోడి మీనా తన పదవికి రాజీనామా చేశారు. 10 రోజుల క్రితమే రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మకి సమర్పించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాధోపూర్‌నుంచి మీనా గెలుపొందారు. 200 నియోజక వర్గాలకు గాను బీజేపీ 115 స్థానాలను కైవసం చేసుకొంది. కాంగ్రెస్ 66 సీట్లకే పరిమితమైన సంగతి తెలిసిందే. గతంలో రాష్ట్ర కేబినెట్ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవనం, విపత్తు నిర్వహణ, సహాయ, పౌర రక్షణ శాఖలకు మంత్రిగా కిరోడి వ్యవహరించారు.

# మన్యం వీరుడి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

## - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ.జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రిటిష్ పాలకులపై పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు పేరు వింటేనే ఒక మహోజ్వల శక్తి, స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ అందుతాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం ఆయన కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో ఆ మన్యం వీరుడు జయంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళి అర్పిస్తున్నాను. మన చుట్టూ ఉన్న సమాజం కోసం ఆలోచించి, బాధిత వర్గాలకు బాసటగా నిలవాలని ఆ యోధుడి జీవితం తెలియజేస్తుంది, పరాయి పాలకుల చేతిలో పీడీతులుగా ఉన్న గిరిజనుల కోసం పోరాడిన శ్రీ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని నవతరం కొనసాగించాలి.

# టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా 'అల్లూరి' జయంతి



గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

**అమరావతి,జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** మన్యం వీరుడుడ, పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను గురువారం టిడిపి జాతీయ కార్లాయంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడారు. అల్లూరి పోరాట పటిమ చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవజ్యోతి అల్లూరి, ఆయన ధైర్యానికి, త్యాగానికి మారు పేరైన శత్రువులకు దడ పుట్టించారన్నిరు. ఆడబిడ్డలను ఆయుధాలుగా మలచి, తెలుగు నేలకు స్వాతంత్ర్య పోరాటం నేర్పి, బ్రిటీష్ పాలకులను హడలెత్తించి మన్యం గుండెల్లో కొలువైన అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నారై టిడిపి కోఆర్డినేటర్లు బుచ్చి రాం ప్రసాద్, రాజశేఖర్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎవి రమణ, నేతలు కృష్ణ, పారా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నీట్ రద్దు చేయాలంటూ విద్యార్థుల ఆందోళన



నీట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేసారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీకు కేంద్ర బిందువుగా ఉన్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను రద్దు చేయడంతో పాటుగా అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్ఎఫ్ తదితర విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఆ పోరాటంలో భాగంగా నేడు విద్యాసంస్థలకు పిలుపు నిచ్చాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసివేసారు. ఈ నేపథ్యంలో విద్యార్థిసంఘాలు మాత్రం రాష్ట్రమంతటా నిరసన ర్యాలీలు, ధర్నాలు చేసాయి. మానవహారాలను నిర్మించాయి. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే పేపర్ లీకేజీ జరిగిందని, వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరపాలని విద్యాసంఘాలు డిమాండ్ చేసాయి. విజయవాడ, కాకినాడ, గుంటూరు. రాజమండ్రి, ఒంగోలు, మచిలీపట్టణం, ఏలూరు. అమలాపురం, విశాఖ, శ్రీకాకుళం, అనంతరంపురం, పార్వతీపురం, విజయనగరం తదితర ప్రాంతాల్లో విద్యార్థుల ఆందోళనను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే ఆందోళన కొనసాగింపు దిశలో ముందుకు సాగడంతో పోలీసులు ఎక్కడిక్కడ వారిని అదుపులోకి తీసుకున్నారు. సమీప పోలీసు స్టేషన్లుకు తీసుకుని వెళ్ళి, వారి వివరాలు నమోదు చేసుకుని వదిలిపెట్టారు. విజయవాడ సిద్దార్థ ప్రభుత్వ వైద్యకళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్ఎఫ్ సంఘాల నాయకులు బైఠాయింపుకు దిగడంతో పోలీసులు వారిని బలవంతంగా అక్కడ నుంచి తరలించే ప్రయత్నం చేసారు. విద్యార్థులకు. పోలీసులకు నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది. వారిని పోలీసులు బందోబస్తు నడుమ నగరంలోని కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారు.

# ఆస్పైర్ బయోనెస్ట్‌తో ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంఒయు

**మంగళగిరి, జూలై 4,ప్రభాతవార్త :** భారత్‌లో బెస్ట్ ఇంక్యూబేషన్ సెంటర్ గా గుర్తింపు పొందిన ఆస్పైర్ బయోనెస్ట్(హైదరాబాద్)తో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అవగాహన



ఎంఓయు పత్రాలతో డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ ప్రేమ్‌కుమార్ తదితరులు

ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. దేశీయ విపణిలో అందుబాటులో ఉండే వివిధ రకాల ఉత్పత్తుల రూపకల్పన, అందుకు అవసరమైన పరిశోధన, అభివృద్ధి ఇతరత్రా ప్రయోజనకర వర్క్‌షాప్ నిర్వహణ కోసం రెండు సంస్థల నడుమ ఎంఒయు జరిగింది. రెండు రోజుల కిందట హైదరాబాద్ వెళ్ళిన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్, బయోలాజికల్ సైన్స్ ప్రొఫెసర్లు ఆచార్య జయశీలన్, డాక్టర్ చెరుకూరి పిచ్చయ్యలు బయోనెస్ట్ డైరెక్టర్ ఆచార్య రాజగోపాల్‌ను కలిసి ఎంఒయు కు అవసరమైన నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం ఎంఒయు పత్రాలపై డాక్టర్ ప్రేమ్‌కుమార్, ఆచార్య రాజగోపాల్ సంతకాలు చేశారు. దీనివల్ల ఆస్పైర్ బయోనెస్ట్, ఎస్ఆర్ఎం వర్సిటీల మధ్య పరస్పర అవగాహనతో కూడిన పరిశోధనలు కొనసాగే అవకాశాలు మెరుగయ్యాయి. విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అవకాశాలు, రీసెర్చ్ ప్రాజెక్టు లపై టెక్నాలజీ వినియమం, క్షేత్రస్థాయి సందర్శనలు ఎంఒయు ద్వారా సాధ్యమవుతాయని యూనివర్సిటీ పేర్కొంది. ఆస్పైర్ బయోనెస్ట్‌తో జరిగిన ఎంఒయు వల్ల ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ ఎమ్మెస్సీ విద్యార్థుల సైంటిఫిక్ నాలెడ్జి పెరగడమే కాకుండా క్షేత్రస్థాయి పరిశోధనలు మెరుగువుతాయని డాక్టర్ జయశీలన్, డాక్టర్ పిచ్చయ్యలు ఆశా భావాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బయోనెస్ట్ చీఫ్

# ఎంఆర్‌పిఎస్‌కు ఆత్మగౌరవసభ జరపాలి

## ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి పెరల్లి ఎలీషా మాదిగ

**విజయవాడ, జూలై 4, ప్రభాత'వార్త' :** ఎంఆర్‌పిఎస్ స్థాపించి 30 ఏళ్ళు జరిగిన సందర్భంగా ఆత్మగౌరవ కవాతు నిర్వహించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరల్లి ఎలీషా మాదిగ అన్నారు. గురువారం విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకోసం ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే చిన్న గ్రామంలో 20 మందితో జూలై 7, 1994న



మీడియాతో మాట్లాడుతున్న పెరెల్లి ఎలీషా మాదిగ

ఆవిర్భవించిన మాదిగ రిజర్వేషన్ సమితికి జూలై7 2024కు 30 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా ఎంఆర్‌పిఎస్, అనుబంధ సంఘాల నేతలు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో, పేటల్లో ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించి, ఆత్మగౌరవ కవాతు నిర్వహించి మహనీయుల చిత్రపటాలకు సెల్యూట్ చేయాలన్నారు. మందాకృష్ణ మాదిగ ఒకసిసలైన ఉద్యమాన్ని ప్రారంభించిన పోరాట యోధుడన్నారు. ఆరోగ్యశ్రీ సాధన, వృద్ధులు, వితంతువుల ఫించన్ల పెంపు, దివ్యాంగుల ఫించన్ ర6వేలకు పెంపు, రేషన్ బియ్యం పెంపు, వంటి వాటిపై పోరాటం చేస్తూనే మాదిగల అభివృద్ధికి కృషిచేసిన మహానుభావుడు మందాకృష్ణ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితిని స్థాపించి దివ్యాంగుల ఫించన్ రు.3వేల నుండి 6వేలకు పెంచడానికి ముఖ్యకారకుడైన మందాకృష్ణ మాదిగకు, ఏపిలో ముఖ్యమంత్రి సిఎం చంద్రబాబు విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తింగాల నర్సింహులు, విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గెంటెడే సుజాతనాయుడు, తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జెలు మామిడి రాంబాబు, పల్లి చంటి, జిల్లా నేతలు దేవువారి బోని, వేల్పుల సురేష్, చప్పిడి కాశీ, తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు

## మాజీ ఎమ్మెల్యే రాధా కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** వంగవీటి మోహన రంగా జయంతి వేడుకల్లో ఆయన కుమారుడు మాజీ ఎంఎల్ఏ వంగవీటి రాధా కీలక వ్యాఖ్యలు చేశారు. .వంగవీటి రంగా 77వ జయంతిని పురస్కరించుకుని..విజయవాడలోని పలు ప్రాంతాల్లో రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వంగవీటి రాధాకృష్ణ ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ రంగా జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నివాళులు అర్పిస్తున్నాం అన్నారు. రంగా ఆశయ సాధనకు అందరం కలిసి పని చేస్తామని రాధా ప్రకటించారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై వంగవీటి రాధా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు ప్రభుత్వాలు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించినా ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోకపోతే నాయకులకు ప్రజలు ఎలా బుద్ధిచెబుతారో మొన్నటి ఎన్నికల్లోనే చూశాం అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో నాయకులకు ఎలా బుద్ధి చెప్పారో మనకు కనిపిస్తుందన్న ఆయన అందరం కష్టపడి



రంగా జయంతి వేడుకల్లో వంగవీటి రాధా,వసంత కృష్ణప్రసాద్ తదితరులు

పని చేసేది, చేసింది ప్రజల క్షేమం కోసమేనని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు ప్రజల కోసం జరిగిన ఎన్నికలుగా అభివర్ణించారు. ఎన్నికల్లో ప్రజలు గెలిచారని పేర్కొన్నారు. కానీ, ఇవి బేరసారాల కోసం, పదవుల కోసం జరిగిన ఎన్నికలు కావు అని వ్యాఖ్యానించారు. ప్రతి సామాన్యుడుకు న్యాయం జరగాలన్నదే వంగవీటి మోహన రంగా ఆశయం అని వంగవీటి రాధాకృష్ణ.స్పష్టం చేశారు.

# మేనమామనంటూ చిన్నారుల నోళ్లుకొట్టిన జగన్

## - గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్లకు రూ.178.5 కోట్ల బకాయిలు

## - మంత్రి లోకేష్ సమీక్షలో విస్తుగొలిపే వాస్తవాలు

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మాజీ సిఎం జగన్ చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన ఉండదని మరోమారు తేటతెల్లమైంది. చిన్నారులకు మేనమామగా అంటూ వారి యోగక్షేమాలు చేసుకుంటానని చెప్పిన ఆయన వాస్తవానికి విద్యార్థులు, చిన్నారులకు తీరని ద్రోహం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో గురువారం మంత్రి నారా లోకేష్ నిర్వహించిన సమీక్షలో చేదు నిజాలు వెల్లడయ్యాయి. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఇవ్వాల్సిన గుడ్లును ఇవ్వటం లేదని మంత్రి దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ గురువారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు గుడ్లు పంపిణీ నిలిపివేతకు గత ప్రభుత్వ నిర్వాహకమే కారణమని స్పష్టమైంది. రాష్ట్ర వ్యాప్తంగా గుడ్ల కాంట్రాక్టర్లకు డిసెంబర్ నుంచి రూ.112.5 కోట్లు , చిక్కీల కాంట్రాక్టర్లకు గత ఏడాది ఆగస్టు నుంచి రూ.66 కోట్ల మేర జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయింది. భారీగా బిల్లులు బకాయి పడటంతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలలకు గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ గుడ్ల సరఫరాను నిలిపివేశారు. వాస్తవం ఇలా ఉంటే టిడిపి ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేశారంటూ వైకాపాకు చెందిన నీలిమీడియా తప్పుడు ప్రచారం మొదలెట్టిందని అంటున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ దీనిపై సమీక్ష నిర్వహించి, గుడ్లు, చిక్కీలలకు గత ప్రభుత్వం భారీగా బకాయిలు పెట్టి వెళ్లంటంపై విస్మయం వ్యక్తం చేవారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గుడ్లు, చిక్కీలను పంపిణీ చేయాలని , గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన బకాయిలను అతి త్వరలోన చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. గుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లంతా మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు సహకరించాలని కోరారు.

## రాష్ట్ర పంచాయితీరాజ్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు గౌరవఅధ్యక్షులు టియంబి.బుచ్చిరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా పిఎన్ఎస్.కుమార్, ప్రధానకార్యదర్శిగా సి.బాలాజీ, కోశాధికారిగా బి.ప్రభురెడ్డి, ముఖ్యసలహాదారుగా రాఘవన్, సభ్యులు, కోచైర్మన్‌లు, వైస్‌చైర్మన్‌లతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి కి అభినందనలు తెలిపారు. 22 సంవత్సరాల క్రితం పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను ఏర్పాటు చేసిన చంద్రబాబునాయుడు ముందు చూపును అభినందించారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఉన్న అన్ని కేటగిరి ఉద్యోగుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం త్వరలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి వినతి పత్రం అందించనున్నట్లు ఆయన చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

# నూజివీడు మామిడికి ప్రపంచ స్థాయి గుర్తింపు

## అవసరమైన చర్యలకు కృషి:మంత్రి పార్థసారథి

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:**నూజివీడు మామిడికి ప్రపంచ స్థాయి గుర్తింపునకు సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. గురువారం నూజివీడులోని మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మార్కెట్ యార్డు ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై నూజివీడు, చాట్రాయి, ముసునూరు మండలాలలతో పాటు యన్‌టిఆర్ జిల్లా విస్సన్నపేట, తిరువూరు, మైలవరం, రెడ్డిగూడెం, ఎ.కొండూరు పరిసర ప్రాంతాల మామడి రైతులు, వ్యాపారస్తులు సంబంధిత అధికారులు శాస్త్రవేత్తలు, రాష్ట్ర సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు సమక్షంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మామిడికి మరింత మార్కెటింగ్ సైకర్యాలు కల్పించి రైతులకు లబ్ధిచేకూరేలా నూడివీడులో రాబోయే మామిడి సీజన్‌కు మామిడి మార్కెట్ యార్డు ఏర్పాటు అభివృద్ధికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని మామిడి రైతులు ఆధునిక పద్ధతులతో సాగుచేసి నాణ్యమైన పండ్ల ఉత్పత్తులను సాధించాలని అదే విధంగా దిగుబడితోపాటు ఎగుమతులు చేసి అధిక లాభం పొందేలాగా ఉద్యానవన వ్యవసాయ మార్కెటింగ్ శాఖల సమన్వయంతో సాధించాలని మంత్రి పేర్కొన్నారు. రైతులకు ఇన్సూరెన్స్ సమస్యపై కూడా చర్యలు తీసుకుంటా నని తెలిపారు. మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్ర వేత్తలు, సిబ్బంది కొరత కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలియజేయడం జరిగిందని దానిని అధికమించడానికి కృషి చేస్తానన్నారు. నాణ్యమైన అధిక దిగుబడి రకాల ఉత్పత్తికి శాస్త్రవేత్తల పరిశోధనలు క్షేత్రస్థాయిలో రైతులకు చేరినప్పుడే వాటికి సార్థకత ఏర్పడుతుందన్నారు. శాస్త్రవేత్తలు వారు చేసే పరిశోధనలు క్షేత్రస్థాయికి వెళ్లి రైతుల పంటలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వాలని మంత్రి అన్నారు. త్వరలోనే సంబంధిత శాఖలతో మామిడి రైతులకు పంట మెళుకువలపై యువ రైతాంగానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అదే విధంగా ఫ్రూట్స్ కవర్స్ పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. సమావేశంలో రైతుల సమస్యలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నానని సంబంధిత అధికారులతో విజయవాడలో సమావేశమై మామిడి రైతులను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో మామిడి రైతులు మామిడి పంటకు సంబంధించిన వివిధ సమస్యలపై సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వీటిలో మామిడి కాయకు గతంలో ప్రభుత్వం ఫ్రూట్స్ కవర్‌లు రైతులకు సప్లైయ్ చేసేదని అది తిరిగి పునరుద్ధరించాలని మార్కెట్ లో మామిడికి ఉపయోగించే క్రిమిసంహారక మందులు డూప్లికేట్ వస్తున్నాయని దీనిని అరికట్టాలని నాణ్యమైన క్రిమి సంహారక మందులు సప్లైయ్ చేయాలని చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని అభివృద్ధి చేసి మామిడి రైతులను ఆదుకోవాలని జాతీయ ఉపాధి హామీ పనుల పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని నూజివీడులో మామిడి మార్కెట్ యార్డులేక రైతాంగం నష్టపోతుందని మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని రైతులకు మామిడి పంటకు బీమా సౌకర్యం కల్పించాలని మామిడి పరిశోధనా కేంద్రం వల్ల మామిడి రైతులకు ఎటువంటి సాకారం అందడంలేదని రైతులకు మామిడి పంటపై పూర్తిస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని

పండుగ వల్ల సంభవించే మామిడి పంట నష్టాన్ని అరికట్టడానికి సరైన మందులను సూచించాలని రైతులు వారి యొక్క ఆవేదనను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు అదే విధంగా మామిడి ఎగుమతులు మామిడి ప్రోసెస్ యూనిట్ ఏర్పాటు మామిడి వ్యాపార స్తుల సమస్యలను మంత్రి దృష్టికి తేవడం జరిగింది.

# నాసిరకం నూనె, జీడిపప్పుతో నాణ్యమైన భోజనం ఎలా పెట్టగలరు?పాత విధానాలుమార్చుకోండి!

## శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి,జూలై 4 ప్రభాతవార్త** లక్షలకు లక్షలు వెచ్చించి నిత్యావసర సరకులు కొనుగోలు చేస్తున్నారు కదా? నాణ్యతను పరిశీంచకుండా ఎందుకు తీసుకుంటున్నారు? నాసిరకం వస్తువలతో తయారు చేసి నిత్యాన్న ప్రసాదంలో నాణ్యత ఎలా ఉంటుందని శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డిలు ప్రశ్నించారు. గురువారం ఆమె ఆలయంలోని పలు అంశాలను పరిశీలించారు. శాసనసభ్యులు వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో పరిపాలనలో పారదర్శకత, జవాబుదారి తనం కోసం దేవాలయం, ఆసుపత్రి, సాంఘీక సంక్షేమ శాఖలను తాను పరిశీలిస్తున్నట్లు బృందమ్మ ప్రకటించారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల పాటు రెండుశాఖలను పరిశీలించిన ఆమె గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. ఇక్కడ రావటంతోనే స్టోర్స్‌లో కాంట్రాక్టర్ సరఫరా చేసిన పలు నిత్యావసర సరకులను పరిశీలించారు. ఇందులో ముఖ్యంగా జీడిపప్పును చూసి అవాక్కయ్యారు. ఇక నూనె, బియ్యం, పరిశీలించిన ఆమె చలించిపోయారు. పవిత్రమైన ఆలయంలో ఇంత నిర్లక్ష్యమా? సరకుల కొనుగోళ్ళలో ఇంత ఉదాసీనత? ఇలా ఎందుకు చేస్తున్నారు. లక్షలకు లక్షలు దేవస్థానం సొమ్ములు కాంట్రాక్టర్‌కు చెల్లించి ఇలాంటి నాసిరకం సరకులు ఎందుకు తీసుకుంటున్నారని సంబందిత గుమాస్తాను నిలదీసారు. భక్తులు భక్తిభావంతో అందిస్తున్న నిధులను జవాబుదారితనంతో సద్వినియోగం చేయాలన్నారు. అలా కాకుండా కాంట్రాక్టర్ సరఫరా చేసిందే సరకుగా తీసుకుంటే ఎలా మనం టెండర్లో ఏం పిలిచాము? ఆయన ఏమిస్తున్నారు. మీరు ఏం తీసుకుంటున్నారు? అని ప్రశ్నించారు. ఇక బాదం పప్పులను, అలాగే స్వామి అమ్మవార్ల ఆలయాల్లో వాడుతున్న నెయ్యిని పరిశీలించి ఆశ్చర్య పోయారు. ఇలాంటి సరకులతో భక్తులు అందించే నిత్యాన్న ప్రసాదంలో నాణ్యత ఎలా ఉంటుందని నిలదీసారు. స్టోర్స్ గుమాస్తా షణ్ముగంను పలు ప్రశ్నలు కురి పించారు. ఆలయం పరి పాలనా భవనాల్లో ఉన్న సిసి కెమెరాల నిఘా విభాగంలో వెళ్ళి ఆల యంలోని ఏ ప్రాంతంలో ఏం జరుగుతుందో పరిశీలించారు. ఆమె పరి శీలనలో స్వామి అమ్మ వార్ల గర్భగుడుల వద్ద స్వాములు తట్టల్లో కాసులు వసూలు చేయటం అలాగే ఓ భక్తుడు బయటకువచ్చి కరెన్సి ఇవ్వవటం పరిశీలించిన



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్టోర్స్‌ను పరిశీలిస్తున్న బృందమ్మ, రిషితారెడ్డి

వెంటనే సంబంధిత అర్చకుని పిలిపించి సూచించారు. భక్తుల నుంచి ఎలాంటి సంభావనలు తీసుకోరాదన్నారు.

సిబ్బందిని పిలిచి విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే ఉపాక్షించేది లేదన్నారు. నాడు గోపాలన్న హయాంలో ఎంత మంచి పేరు ఉండేదో అంత మంచి పేరు రావాలన్నారు. అందుకు సిబ్బంది, అర్చకులు, వేదపండితులు, అధికారులు సహకరించాలన్నారు. ఇక్కడ పేరుకుపోయిన అవినీతి, అక్రమాలను సరిదిద్దుకోవాల్సిందిగా సూచించారు. పాత విధానాలకు స్వస్తి చెప్పి మారకుంటే చట్టం తన తాను చేసుకొని పోతుందని సునిశితంగా హెచ్చరించినట్లు సమాచారం.

# జగన్ మళ్లీ జైలుకు పోయే సమయం ఆసన్నమైంది

## - అరాచక వ్యక్తులకు వంతపాడుతున్న మాజీ సిఎం

## - మీడియా సమావేశంలో మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి



**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వనరులన్నీ దోచుకుని, ప్రశ్నిస్తే పీకలు కోసం సొంతరాజ్యాంగంతోన ఆటవిక పాలన సాగించిన జగన్‌రెడ్డి, ఆయన తాబేదారులకు నేడు నోరు లేస్తోందని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి పోలింగ్ బూత్‌లోకి చొరబడి ఈవిఎం పెట్టెలను పగలగొట్టిన నిందితుడిని పరామర్శించటానికి మాజీ సిఎం జగన్ రూ.లక్షలు ఖర్చుపెట్టి విమానంలో వెళ్లారన్నారు. గత నాలుగు పర్యాయాలు మాచర్ల ఎమ్మెల్యేగా ఉండి పిన్నెల్లి చేసిన అరాచకం అంతా ఇంతా కాదన్నారు. మాచర్ల విధ్వంసానికి హైకోర్టులో బెయిల్ రాకపోవటంతో లొంగిపోవాల్సి వచ్చిందన్నారు. పిన్నెల్లిని పరామర్శించటానికి వచ్చిన జగన్‌రెడ్డి పరామర్శించి పోక టిడిపి అధినేతపై నోరుపారేసుకోవటాన్ని ఖండిస్తున్నామన్నారు. మాచర్లలో గడచిన ఐదేళ్లలోన టిడిపి నేతలపై చేసిన దాడులుఅన్ని ఇన్ని కావన్నారు. జై జగన్ అననందుకు తోట చంద్రయ్య పీక కోసి చంపారన్నారు. మాచర్లకు వచ్చిన టిడిపి నేతలు బోండా ఉమా, బుద్ధా వెంకన్నలపై దాడిచేశారన్నారు. నేడు మాచర్లలో వైకాపా నేతల అరాచకాలను ప్రజలు తిప్పికొట్టారన్నారు. అరాచక వ్యక్తులను జగన్‌రెడ్డి వెనకేసుకు వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 21 రోజులకే ఇచ్చిన హామీలను అమలు చేయలేదని జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఐదు సంవత్సరాలు సిఎంగా ఉన్న జగన్‌రెడ్డి చేసింది శూన్యం అని అన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్ర ఖజానాను లూఠీ చేశారన్నారు. బటన్‌నొక్కుడు పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. అభివృద్ధి చేయటంలో విఫలం అయ్యారన్నారు. కేంద్ర నిధులు తీసుకురాలేకపోయారన్నారు. కేసుల కోసం ఢిల్లీ టూర్‌లు వెళ్లారు.

# సమాజ క్షేమాన్ని ఆకాంక్షిస్తూ పవన్ సూర్యారాధన

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** విజ్ఞానాభివృద్ధికి, సుఖసంతోషాలకు, క్షేమానికి ప్రత్యక్ష భగవానుడైన సూర్యభగవానుడిని ఆరాధించటం భారతీయ సంస్కృతిలో భాగం. ఆరోగ్యానికి సూర్యారాధన ఎంతో అవసరమని చెబుతూ, ఆరోగ్యం భాస్కరాదిచ్చేత్..అనే సూక్తిని ఆయుర్వేద నిపుణులు ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సిఎం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సమాజ క్షేమాన్ని , దేశ సౌభాగ్యాన్ని ఆకాంక్షిస్తూ సూర్యారాధన ఆచరిస్తున్నారు. ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం పూజాదికాలు నిర్వహించారు. డిప్యూటీ సిఎం పవన్ ప్రస్తుతం వారాహి ఏకాదశి దిన దీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సూర్యారాదన చేశారు. దీక్షబద్ధులైన పవన్ ఆదిత్య యంత్రం ఎదుట ఆశీసులై వేదపండితుల మంత్రోచ్ఛారణల



మధ్య ప్రత్యక్ష భగవానుడిని ఆరాధించారు. ఆదివారం సూర్యారాధనతో పనులకు శ్రీకారం చుట్టబోతున్నారు. భారతీయ సంస్కృతిలో భాగం వారాహి ఏకాదశ దిన దీక్షలో భాగంగా చేపట్టిన సూర్యారాధన సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్‌శర్మ, హరనాథ శర్మ, వేణుగోపాల శర్మ ఈ ఆరాధన విశిష్టతను పవన్ కళ్యాణ్‌కు వివరించారు.

# గుంతకల్లు రైల్వే డిఆర్ఎం కార్యాలయంపై సిబిఐ పంజా

## - ఒకేసారి ఐదుగురి పట్టివేత



గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయం

**గుంతకల్లు రైల్వే, జులై 4 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే డిఆర్ఎం కార్యాలయంపై సిబిఐ మరోసారి పంజా విసిరింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈదఫా ఒకేసారి ఐదుగురు రైల్వే సిబ్బంది సిబిఐ వలలో చిక్కడంతో డిఆర్ఎం కార్యాలయంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. రైల్వే గతిశక్తి విభాగానికి సంబంధించి చేపట్టవలసిన పనులకుగాను గుత్తేదారు రమేష్‌రెడ్డిని సంబంధిత విభాగం అధికార యంత్రాంగం భారీ స్థాయిలో మొత్తాన్ని డిమాండ్ చేస్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుత్తేదారుడు సిబిఐని ఆశ్రయించడంతో గురువారం సాయంత్రం ముందస్తు పక్కా సమాచారంతో చాకచక్యంగా వలపన్ని ఓ అధికారి సహా మరో నలుగురు సిబ్బందిని అదుపులో తీసుకున్నారు. ఒకే సమయంలో వీరి ఇళ్లపై సైతం ఏకమొత్తంగా దాడులు నిర్వహించి సోదాలు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండడగా, అదే సమయంలో న్యూ ఢిల్లీ రైల్ భవన్‌లో సిఆర్‌బి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఉన్న డిఆర్ఎం వినీత్‌సింగ్‌కు సిబిఐ అధికారుల బృందం సమాచారం ఇవ్వడం ఆయన సమక్షంలో పంచనామా నిర్వహించి అదుపులో తీసుకున్న వారిని తదుపరి విచారణ నిమిత్తం సిబిఐ కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకెళ్లారు.

## 'అల్లూరి'కి మంత్రి లోకేష్ ఘననివాళి

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రి లోకేష్ నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘననివాళులర్పిస్తున్నారన్నారు.

# మగటపల్లిలో అల్లూరి 127వ జయంతి



మామిడికుదురు.జులై 04 (ప్రభాతవార్త).

బ్రిటిష్ పాలకుల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా గురువారం మగటపల్లి గ్రామంలో పి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు స్వగృహం లో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. నామన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిని గడగడలాడించి ఎదిరించి పోరాడిన యోధులలో అల్లూరి సీతారామరాజు భారతీయుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహా యోధుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మామిడికుదురు మండల టీడీపీ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్,పి. గన్నవరం నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ సుధా బాబ్జి మాజీ జెడ్పిటిసి మద్దాల పెద్దకాపు పెదపట్నంలంక సర్పంచ్ సుందరనీడి రాజేష్ కుమార్ పెదపట్నం ఉప సర్పంచ్ కొమ్ముల నంది బాబు కుంచె శ్రీనివాస్ బొలిశెట్టి నాగభూషణం నా మన నానారు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన్‌రంగా జయంతి వేడుకల్లో కందుల దుర్గేష్



తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 4 (ప్రభాతవార్త)

వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి సందర్భంగా నిడదవోలు పట్టణంలో రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగా మొదలు నుండి పేదవారును కొట్టి కర్షక కార్మిక వర్గాలకు పెట్టాలి అనే నినాదంతో ముందుకు సాగరని తద్వారానే ఆయన మరణించిన ఇన్ని సంవత్సరాలకు కూడా రాష్ట్ర ప్రజల హృదయాల్లో జీవించే ఉన్నారని అన్నారు. రంగా కేవలం ఒక వర్గానికి కొమ్ము కాయకుండా ప్రతి పేదవానికి కర్షక, కార్మిక వర్గానికి వెన్నుదన్నుగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షుడు రంగా రమేష్ టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు జనసేన టిడిపి ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి సీతామరాజు జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్



తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 4 (ప్రభాతవార్త)

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా నిడదవోలులో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో అతివాదులుగా ఉంటూ 27 సంవత్సరములకే అసువులు బాసి అమరవీరుడైన అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని, ఆ వీరుని జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆ వీరుని యొక్క చరిత్రను ఈనాటి తరానికి తెలిసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. దేశ స్వాతంత్రంలో భరతమాత దాశ్య శృంఖలాలను తెంపడంలో ప్రథమ పాత్ర పోషించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది అల్లూరి సీతారామరాజు కే దక్కుతుందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ,వైస్ చైర్మన్ గంగుల వీరవేణి ,బిజెపి, జనసేన టిడిపి నాయకులు క్షత్రియ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట/గండేపల్లి జులై 4 (ప్రభాతవార్త): స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు,కుంచె రామకృష్ణ,ఎస్వీ ప్రసాద్,కొండ్రోతు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## రౌతులపూడిలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



రౌతులపూడి, జులై 4( ప్రభాతవార్త ): దేశవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ రౌతులపూడిలో విజయవంతమైంది. నీట్ ప్రవేశ పరీక్ష స్కాం, యుజిసి నెట్ల లీకేజీలను వ్యతిరేకిస్తూ గురువారం దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు విద్యార్థిసంఘాలు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా స్థానిక ఎస్ఎఫ్ఐ పిలుపుమేరకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు మూసి వేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి వరహాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క విద్యార్థినుండి 30 లక్షల రూపాయలు తీసుకొని పేపర్ లీకేజ్ చేసామని బహిరంగంగా చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షలు రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానించాయన్నారు. నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులువీరబాబు,బాలాజీ,దివాకర్,కార్తీక్, రాకేష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు అల్లూరి చిరస్మరణీయుడు

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు - వాడవాడలా ఘనంగా అల్లూరి జయంతి



రావులపాలెం, జులై 04 (ప్రభాతవార్త) :

స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని ఎదిరొడ్డి పోరాడి అసువులు బాసిన వీరుడు అల్లూరి సీతారామరాజు దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పొడగట్లపల్లి గ్రామంలోని సీతారామరాజు విగ్రహానికి బండారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రావులపాలెం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి సంస్థ కార్యదర్శి దుక్క వెంకటేశ్వర్లు, పెన్మత్స సోమరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి శత వర్ధంతి జరుపుకుంటున్న సందర్భంగా ఇప్పటికైనా పార్లమెంటులో అల్లూరి విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా చొరవ చూపాలని కోరారు. నిర్మాణంలో ఉన్న గిరిజన విశ్వవిద్యాలయానికి అల్లూరి పేరు పెట్టాలని, అల్లూరి వర్ధంతిని అధికారికంగా నిర్వహించేలా జీవో జారీ చేయాలని కోరారు.ఊబలంక గ్రామంలోని మదర్ థెరిసా ఆశ్రమంలో ఆశ్రమ కన్వీనర్ నడింపల్లి సుబ్బరాజు వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్..వి.కృష్ణారెడ్డి, మల్లిడి చిట్టిరెడ్డి తదితరులు పాల్గొని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసారు. అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలను పలువురు కొనియాడారు. దండు సత్యనారాయణరాజు, దండు శివరామరాజులు రూ. 45 వేల విలువైన ఏసీ బహుకరించారు. ఆస్ట్రేలియాలో ఉంటున్న పేరిచర్ల సత్యనారాయణరాజు రూ.20వేల విలువైన విద్యా సామగ్రి, నడింపల్లి సత్తిరాజు రూ.5 వేల విలువైన కిరణ సామగ్రిని, నల్లమిల్లి ఆదిరెడ్డి రూ.5వేల విలువైన గ్యాస్ స్టవ్ బహూకరించారు. ఐటీవల మృతి చెందిన దండు ఆకాశ్ వర్మ పేరున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శంఖవరంలో రంగా జయంతి వేడుకలు



శంఖవరం జులై 4 (ప్రభాతవార్త)


వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రంగా సేవలు అందించారని పేర్కొన్నారు.పేదల అభ్యున్నతి కోసం ప్రజా పోరాటాలు చేసిన వంగవీటి రంగాను ఆదర్శంగా తీసుకుని నేటి యువత పనిచేయాలని సూచించారు.పేదలకు అండగా నిలిచేతత్వమే ఆయనను ప్రజల హృదయాల్లో చిరస్మాయిగా నిలిచేలా చేసిందని తెలిపారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు అదేవిధంగా కత్తిపూడిలో యువత భారీ ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మేకల కృష్ణ కరణం సుబ్రహ్మణ్యం గాబు సుబ్రహ్మణ్యం పోసిన వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు

## ఘనంగా వంగవీటి 77వ జయంతి వేడుకలు..



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 4(ప్రభాతవార్త): కాపు ఉద్యమ నేత దివంగత వంగవీటి మోహన రంగ 77వ జయంతి వేడుకలను కాకినాడలో ఘనంగా నిర్వహించారు. గురువారం కాకినాడ శారదాంబ గుడి పక్కన ఉన్న దివంగత రంగా విగ్రహానికి కాకినాడ సిటీ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు, పంతం నానాజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు వంగవీటి మోహన్ రంగ బడుగు బలహీన వర్గాలకు అణ జ్యోతిగా ఉండి పేద ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. ఆయన నిరంతరం ప్రజలకు ఏదో చేయాలనే తపనతో ఉండేవారని ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కొండబాబు, నానాజీలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు జేఏసీ రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు, టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు సంగిశెట్టి అశోక్, ఇమ్మిడిశెట్టి వెంకటరమణ, జగన్, పసుపులేటి వెంకటేశ్వరరావు, దుగ్గన బాబ్జి, సత్తిబాబు, శ్రీను, బాబి, మాస్టారు, జొన్నాడ వెంకటరమణ, రామదేవు సీతయ్య దొర, బున్ని, శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలు



కిర్లంపూడి/గండేపల్లి జులై 4 (ప్రభాతవార్త):

కిర్లంపూడి మండలం తామరాడలో వంగవీటి రంగా 77వ జయంతి సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ వంగవీటి రంగా విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాంబాబు , ఎంపీటీసీ గోకాడ రాజా,కిర్లంపూడి మండలం ఉపాధ్యక్షుడు సత్యం సత్తి గణేష్, గోకేడ ప్రసాద్, పాలెం బాబి, మాదారపు వీరబాబు,కాయల మణికంఠ,అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు వంగవీటి రంగా యూత్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్విడక్టులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉమ్మడి ఎమ్మెల్యే గిడ్డి



పి. గన్నవరం జులై 4 (ప్రభాతవార్త) లోని గోదావరి నదిపై ఉన్న డొక్కా సీతమ్మ, సర్ ఆర్థర్ కాటన్ అక్విడక్టులను పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన అక్విడక్టులపై నెలకొన్న సమస్యలను ఇరిగేషన్ శాఖ అధికారులు గాలికి వదిలేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇరిగేషన్ డిఈఈ వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పి. గన్నవరం కొత్త పాత అక్విడక్టులపై నడుస్తూ వెళ్లి ప్రతి గుంతను పరిశీలించారు. పాత అక్విడక్టు పై మొలిచిన రావి మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ మేరకు కొత్త అక్విడక్టుపై ఉన్న గుంతలను పూడ్చాలని, వర్షపు నీరు పల్లె రంధ్రాల వద్ద పేరుకుపోయిన మట్టిని, రావి మొక్కలను తొలగించాలని సూచించారు. ఈ అక్విడక్టుల అభివృద్ధి కొరకు ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఇరిగేషన్ డిఈఈ వెంకటేశ్వరరావు ను ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అక్విడక్టులను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు తాను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ బొండాద నాగమణి, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, సంసాని పెద్దిరాజు, యర్ర ఏసుబాబు, ఆదిమూలం సూర్యనారాయణ, తాటికాయల శ్రీనివాస రావు, శేరు శ్రీను, అన్నాబత్తుల అనుబాబు, పసలపూడి రామకృష్ణ, అవనిగడ్డ సత్తిబాబు, కొండ చిన్ని, సుంకర నందు, పప్పుల సాయిబాబు, షేక్ దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

ఋ, ఋణగ్రహీతల చిరునామా: మెస్సర్స్ సూర్య బ్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్ : డి.నెం.68-9-51/2, సెవెన్ హిల్స్ అపార్ట్మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. మెస్సర్స్ సూర్య బ్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యాక్టరీ చిరునామా : డి.నెం.68-32, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా . మెస్సర్స్ సూర్య బ్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : యల్ల సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్ల రుద్ర వీర వెంకటేశ్వర్లు, డి.నెం. 68-9-51/2, సెవెన్ హిల్స్ అపార్ట్మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. మెస్సర్స్ సూర్య బ్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : శ్రీమతి కులా వెన్నల రామ లక్ష్మి, భర్త : శ్రీ కులా మహేష్, డి.నెం. 68-32, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా . హామీదారులు : 1) యల్ల సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్ల రుద్ర వీర వెంకటేశ్వర్లు, డి.నెం. 68-9-51/2, సెవెన్ హిల్స్ అపార్ట్మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. 2) శ్రీమతి కులా వెన్నల రామ లక్ష్మి, భర్త: శ్రీ కులా మహేష్, డి.నెం.8-24, బంట్రోతు వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. 3) శ్రీ కులా మహేష్, తండ్రి : శ్రీ కులా శేషారావు, డి.నెం. 8-24, బంట్రోతు వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) క్రింద చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.14-07-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.12-07-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.2,89,31,607/- (అక్షరాల రెండు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే) + తేది.13.07.2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) క్రింద సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.06.02.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 09-02-2024న (వార్త : తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్: రాజమహేంద్రవరం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూల్ 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.14-07-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

పార్ట్ -1 : హైపోథికేషన్‌లో ఉన్న మెస్సర్స్ సూర్య బ్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి బ్యాంక్ ఫైనాన్స్‌తో కొనుగోలు చేసిన హైపోథికేటెడ్ దర్లాస్ మరియు ఇతర ఎక్విప్‌మెంట్ వస్తువులు. రిజిస్టర్డ్ ఆఫీస్ : డి.నెం.68-9-51/2, సెవెన్ హిల్స్ అపార్ట్మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. ఫ్యాక్టరీ చిరునామా : డి.నెం.68-32, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా వద్ద కలవు.

పార్ట్ -2 : 1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5047/2017, తేది.23.09.2017 ప్రకారం శ్రీ యల్ల సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్ల రుద్ర వీర వెంకటేశ్వరరావు గారి ఆస్తి పెట్టాలు - డాక్యుమెంట్ ప్రకారం పెట్టాలు : తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి సబ్-రిజిస్ట్రార్, గొల్లలమామిడాడ సబ్-రిజిస్ట్రీ, వేల్లా, సుభద్రంపేట గ్రామ పంచాయితీ, సుభద్రంపేట గ్రామం, తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, ... [illegible]

2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2501/2020, తేది.29.10.2020 ప్రకారం సూర్య బ్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : 1) యల్ల సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్ల రుద్ర వీర వెంకటేశ్వర్లు, 2) శ్రీమతి కులా వెన్నల రామలక్ష్మి, భర్త : శ్రీ కులా మహేష్ గారి పేరున గల ఆస్తి పెట్టాలు ... [illegible]

3) రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2686/2020, తేది.16.11.2020 ప్రకారం సూర్య బ్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : 1) యల్ల సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్ల రుద్ర వీర వెంకటేశ్వర్లు, 2) శ్రీమతి కులా వెన్నల రామలక్ష్మి, భర్త : శ్రీ కులా మహేష్ గారి పేరున గల ఆస్తి పెట్టాలు ... [illegible]

4) రిజిస్టర్డ్ రిలీజ్ డీడ్ డాక్యుమెంట్ నెం.4829/2013, తేది.12.07.2013 ప్రకారం శ్రీమతి కులా వెన్నల రామలక్ష్మి, భర్త : శ్రీ కులా మహేష్ గారి పేరున గల ఆస్తి పెట్టాలు ... [illegible]

తేది: 04-07-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# సమస్య పరిష్కారానికి పూర్తి సన్నద్ధంగా ఉన్నాం - డిఎంహెచ్ఓ వెంకటేశ్వర రావు



**సీతానగరం జూలై 4 ప్రభాతవార్త**

మండలంలో ఏర్పడిన అనారోగ్య పరిస్థితులను చక్కదిద్దేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె వెంకటేశ్వర రావు అన్నారు. డయేరియా లక్షణాలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఈ పరిస్థితికి కారణాలు అన్వేషిస్తున్నామని ప్రస్తుతం సమస్య అదుపులోనే ఉన్నప్పటికీ త్రాగునీరు నమూనాలు సేకరించామని, బాధితులు ఏ విధమైన ఆహారం తీసుకున్నారు అనే అంశం పై కూడా విచరిస్తూన్నమని ఆరోగ్య సిబ్బందిని అందరినీ అప్రమత్తంగా ఉంచామని రెండు చోట్ల మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేశామని మందులన్నీ అందుబాటులో ఉంచామని అన్నారు. డయేరియాగా అనుమనిస్తూన్నామని వ్యాధి ప్రబలకుండా ఆరోగ్య పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏవిధమైన ఇబ్బంది వున్నా తక్షణమే ఆరోగ్య కేంద్ర సిబ్బందికి తెలపాలని అన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తినకూడదని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డిఒ వీణాదేవి, డాక్టర్ చైతన్య, అర్డబ్ల్యుఎస్ ఈఈ బాలశంకర రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి.

**సీతానగరం, రాజమహేంద్రవరం ఆసుపత్రుల్లో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల.**



**సీతానగరం జూలై 4 ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన సీతానగరం లంకూరు గ్రామంలో డయేరియా సోకి పలువురు అస్వస్థతకు గురయ్యారు. గత కొన్ని రోజులుగా వాంతులు విరేచనాలతో పలువురు బాధపడుతూ సీతానగరం, రాజమహేంద్రవరం ప్రభుత్వ ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల సంఖ్య సుమారుగా పదమూడు నుంచీ పదిహేను వరకూ ఉండవచ్చు. ఆయా ఆసుపత్రుల్లో బాధితులను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ కలిసి ధైర్యం చెప్పారు. వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీతానగరం లో విలేకరులతో మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, అర్డబ్ల్యుఎస్ అధికారులు పూర్తి స్తాయిలో పనిచేస్తున్నారని ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ వ్యాధి ఎవరికీ సోకకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆహార పదార్థాలు కలుషితం వల్ల పలువురు అస్వస్థత కు గురయ్యారని ప్రాథమికంగా గుర్తించామని కావున మాంస దుకాణాలు కొంత కాలం నిలిపివేసే లా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి 77వ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు





**పి. గన్నవరంలోని జూలై 4 (ప్రభాతవార్త**

)గోదావరి అక్విడక్ట్ వద్ద మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను ఎన్డీఏ కూటమి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను పురస్కరించుకుని ఎమ్మెల్యే అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు వంగవీటి మోహన రంగా అని అన్నారు. అదేవిధంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం త్రోణ ప్రాణంగా అర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ బొండాడ నాగమణి, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినిడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాదనాల శ్రీ వెంకట సత్యనారాయణ, నాయకులు సంసాని పెద్దిరాజు, యడ్ల ఏసుబాబు, ఆదిమూలం సూర్యనారాయణ, షేక్ దొరబాబు, తాటికాయల శ్రీనివాస రావు, శేరు శ్రీను, పప్పుల సాయిబాబు, పెచ్చెట్టి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు**



**కొత్తపేట రూరల్ జులై 4,ప్రభాత వార్త**

దివంగత వంగవీటి మోహనరంగా జయంతిని కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటర్లోని రంగా విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదల కొరకు రంగా చేసిన కృషిని గుర్తు చేసుకోవడం జరిగింది.

## అల్లూరి త్యాగం చిరస్మరణీయం..



**అంబాజీపేట,జూలై 4, ప్రభాతవార్త..**

మన్యం విప్లవ వీరుడు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు త్యాగం జాతి తరతరాలు గుర్తుంటుందని ఆయన దేశభక్తిని విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఇన్చార్జ్ హెచ్ఎం జి.రాజశేఖర్ అన్నారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారం జడ్పీ హైస్కూల్ సమీపంలో అల్లూరి జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ.శశికుమార్, ఎం.ఎస్ఎస్. కుమారి. సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే జాతీయ పతాకాన్ని రూపుదిద్దిన పింగళి వెంకయ్య వర్థంతిని నిర్వహించారు.

# మన్యం వీరుడు అల్లూరి 127 వ జయంతి



**కొత్తపేట రూరల్ జులై 4,ప్రభాత వార్త**

బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం ప్రాంత విప్లవ వీరుడు అల్లూరి భారతీయ జనతా పార్టీ కొత్తపేట నియోజకవర్గం మండక అధ్యక్షులు పాలాటి మాధవస్వామి ఆధ్వర్యంలో గురువారం కొత్తపేట లో జరిగిన కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం విచ్చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈయన 4జూలై 1897లో జన్మించారు. అల్లూరి సీతారామరాజు భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహా జ్వల శక్తి ఈయన 4జూలై 1897లో జన్మించారు. అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు నిరుపేదలు అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యం అనే మహా శక్తిని ఢీకొన్నవ్యక్తి అల్లూరి అటువంటి మహానుభావులను స్మరించుకోవాలని పాలూరి అన్నారు. ఈ కార్యక్రమానికి ఆంజనేయులు, సలాది వెంకటరమణ తదితరాలు పాల్గొన్నారు.

## శంకవరంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**శంఖవరం జులై 4 ప్రభాతవార్త** మన్యంవీరుడు,విప్లవజ్యోతి స్వర్గీయ శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయింతి జయంతోత్సవాలను మండల కేంద్రమైన శంఖవరంలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పాలాభిషేకం పూజలు చేసి పూలమాలలు వేసి అల్లూరి సీతారామరాజుకు ఘనంగా జయంతోత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ కమిటీ సభ్యుడు మేకల కృష్ణ మాట్లాడుతూ ఎదిరించేవాడు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అన్నట్టుగా మన ప్రాంతంలో నాడు రవి అస్తమించని బ్రిటిష్ పాలన కొనసాగేదని మన్యటగిరిజనులఊప్రాంతంలో ప్రజలను పాడేరు, చింతపల్లి,రాజవొమ్మంగి ఘాట్ రోడ్లను నిర్మించే సమయంలో బలవంతంగా,హింసిస్తూ నాటి నర్సీపట్నం తహసీల్దారు గూడల్ వంటి క్రూరమైన మనస్తత్వం కలిగిన బ్రిటిష్ అధికారులు గిరిజనులతో కనీస వేతనాలు కూడా ఇవ్వకుండ వెట్టిబానిసలుగా పనిచేయించుకొంటు వాళ్లని హింసించేవారని నాటిమన్యం ప్రజల కష్టాలను బాల్యంలోనే చూసిన అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ అధికారులపై తిరుగుబాటు చేశారు. మన్యం,మైదాన ప్రాంతాల్లో బ్రిటిష్ వారిపైన అల్లూరి సీతారామరాజు తన సైన్యంతో దాడులు చేస్తూ రవిఅస్తమించని సామ్రాజ్యం కల్గిన బ్రిటిష్ పాలకులను గడగడలాడించారని ఉద్యమంలో భాగంగా 1923వ సంవత్సరంలో శంఖవరం గ్రామానికి వచ్చి స్వాతంత్ర ఉద్యమం గూర్చినాటి మన గ్రామప్రజలకు తెలియజేసినట్టుగా మన గ్రామపెద్దలు తెలియజేశారని, మన ప్రాంత ప్రజల హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు ప్రాణత్యాగం చేశారని కాబట్టి అల్లూరి సీతారామరాజు జయంతి,వర్ధంతి వంటి కార్యక్రమాలను మనం ప్రతి సంవత్సరం నిర్వహించుకోని ఆయన తాగ్యాన్ని మనం గుర్తు చేసుకొవాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి లోవరాజు,బోర్రా వీర వెంకట సత్యనారాయణ,పర్వత రామకృష్ణ, బోమ్మిడి వెంకటరమణ, ముత్తుం గోవింద్,గవరసాని దోంగబాబు,పిల్లా సూర్యనారాయణ,మరోతి సూరిబాబు,గాది నారాయణరావు,కోన సుబ్రహ్మణ్యం,కర్రి సతీష్,గండేటి కృష్ణ,బోమ్మడి సూర్యారావు,గవరసాని నాని, తదితరులు పాల్గొన్నారు

## నేటి యువత వంగవీటి మోహన్ రంగాను ఆదర్శంగా తీసుకోవాలి



**కె.గంగవరం జులై04(ప్రభాతవార్త):** వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను మండల కేంద్రం గంగవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహన రంగా 77వ జయంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తాడాల రాంబాబు,సలాది వెంకన్న పాల్గొన్నారు. జయంతి సందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి తాడాల రాంబాబు,సలాది వెంకన్న,గ్రామ కాపు పెద్దలు,యువత పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు వందల మంది గ్రామ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రంగా సేవలు అందించారని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కోసం ప్రజా పోరాటాలు చేసిన వంగవీటి రంగాను ఆదర్శంగా తీసుకుని నేటి యువత పనిచేయాలని సూచించారు. వంగవీటి మోహన రంగా అనే వ్యక్తి ఒక కులానికో, ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని అన్నారు. పేదలకు అండగా నిలిచేతత్వమే ఆయనను ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేలా చేసిందని తెలిపారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి



**రావులపాలెం, జులై 04 (ప్రభాతవార్త):**

వంగవీటి మోహన రంగా 77వ జయంతిని గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రావులపాలెంలో రంగా విగ్రహానికి రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కాపు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షుడు నందం వీర వెంకట సత్యనారాయణ, సాధనాల శ్రీనివాస్, నందం సూర్యనారాయణ, కంబాల సూరిబాబు, సాధనాల బాబి తదితరులు పాల్గొన్నారు. అలాగే రావులపాలెం మండలం గోపాలపురం సెంటర్లోని రంగా విగ్రహానికి రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ స్థానిక కాపు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారి నాగేశ్వరరావు, యాళ్ళ మునీశ్వరరావు, వంగా ఉమా, ఆకుల నాగు, అధికారి బ్రహ్మయ్య, ఓదూరి రామచంద్రరావు, నల్లా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన ఎస్ఐ కే నాగరాజు



**గోకవరం జులై 4 ప్రభాత వార్త**

భారతదేశ న్యాయ వ్యవస్థలో కొత్తగా ప్రవేశపెట్టిన క్రిమినల్ చట్టాలు .భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరికత సురక్ష సంహిత, .భారతీయ సాక్ష్య అధినియం లలో అనేక మార్పులను చేసి ప్రతి ఒక్కరికి వివరంగా తెలియజేశారు .ఈ యొక్క చట్టాలలో కఠినతరమైన శిక్షలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని న్యాయబద్ధంగా ఉండేటట్లు ఎవరు జోలికి వెళ్లకుండా ,చట్టాన్ని అతిక్రమించకుండా చూసేటట్లు కొత్త కొత్త చట్టాలను ఏర్పాటు చేసి సత్వర న్యాయం బాధితులకు అందజేసేటట్లు చాలా మార్పులను చేసినారు. కావున ప్రజలు అందరూ చట్టానికి లోబడి కొత్త చట్టాలను అవగాహన చేసుకుని, నిబద్ధతతో ఎవరు జోలికి పోకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపలు చేయకుండా ఉంటారని గోకవరం ఎస్ఐ నాగరాజు విద్యార్థులకి తెలిపినారు ఈ యొక్క చట్టాలపై అవగాహన సదస్సులను ప్రతి ఒక్కరికి కలగజేస్తున్నారు. కావున ప్రజలు ఎవరూ కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయరాదని చెప్పినారు. సైబర్ నేరాలు ఎక్కువగా అవుతున్నాయని ప్రతి ఒక్కరు గమనించాలని మనకు తెలియని నెంబర్లనుండి ఫోన్ చేసి ఓటిపి మరియు బ్యాంకు వివరములు అడిగిన యెడల వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకూడదని చెప్పినారు.

# వంగవీటి ఆశయ సాధనకు కృషి చేయాలి..

**రంగా జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పలు పార్టీల నాయకులు..**



**అంబాజీపేట,జూలై 4, ప్రభాతవార్త..**

బడుగు,బలహీన వర్గాల పేదల ఆశాజ్యోతి, ప్రముఖ కాపు నాయకులు వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. మోహన్ రంగ 77వ జయంతిని అంబాజీపేట మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కొర్లపాటివారిపాలెం కాపు యువత ఆధ్వర్యంలో అంబాజీపేట జెడ్పీ హైస్కూలు ఎదురుగా ఉన్న మోహన్ రంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మాచవరం గ్రామదేవత శ్రీ ఇటికాలమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో మోహన్ రంగ నూతన విగ్రహంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణపతి వీరరాఘవులు,కొర్లపాటి గోపి, బొంతు పెదబాబు, మైపాల తాతాజీ,పత్తి దత్తుడు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, దొమ్మేటి సాయి కృష్ణలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 80వ దశకంలో రాజకీయంగా పెనుమార్పులు తీసుకువచ్చారన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు తన సేవా దృక్పథంతో చేరువయ్యారన్నారు. ప్రజా పోరాటంలో అసువులు బాసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొర్లపాటి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, రవణం రాము,సూదాబత్తుల రవి, దొమ్మేటి రామారావు, ముత్తాబత్తుల ప్రశాంత్, సుదాబత్తుల రమేష్, రవణం విజయ్, మంచాల నోకేష్, అరిగెల నాని, వీర సతీష్, మైపాల నానాజీ, కుంపట్ల నాయుడు, పత్తి శివ,మంచిగంటి శ్రీను, బోనగిరి భూషణ్, అరిగెల శివ కళ్యాణ్, ఆకుల శ్రీను,శృంగవరపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## జీతాలిప్పించండి - మంత్రిని కలిసిన సత్యసాయి కార్మికులు.



**సీతానగరం జూలై 4 ప్రభాతవార్త**

గత పద్నాలుగు నెలలుగా తమకు జీతాలు ఇవ్వటంలేదని జీతాలు ఇప్పించి ఆదుకోవాలని సత్యసాయి త్రాగునీటి పథకం కార్మికులు టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ని కోరారు. సత్యసాయి కార్మికుల యూనియన్ అధ్యక్షులు కట్టమూరి వీరబాబు ఆధ్వర్యంలో దూర్గేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. జీతాలు లేకపోవడమే కాకుండా ఈఎస్సై, పిఎఫ్ లేని కారణంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. స్పందించిన మంత్రి అర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కి ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని అన్నారు. మంత్రి మాట్లాడుతూ పరిష్కారం కానీ యెడల ఉపముఖ్యమంత్రి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ ఉందుర్తి ఇసాక్ కట్టంగి మల్లేశ్వరరావు జొన్నల సురేష్ కాల రామకృష్ణ మరియు సత్యసాయి సిబ్బంది పాల్గొన్నారు

## వినాయకుడిని దర్శించుకున్న నూతన కలెక్టర్ మహేష్ కుమార్..



**అయినవిల్లి, జూలై 4, ప్రభాతవార్త :**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లానకు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రావిరాల మహేష్ కుమార్ సతీసమేతంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయినవిల్లి వినాయక స్వామి ని దర్శింకునేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు జిల్లా దేవదాయ శాఖ అధికారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలకారు. ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ విగ్నేశ్వరస్వామి వారి చిత్రపటమును అందించారు. కలెక్టర్ వెంట కొత్తపేట ఆర్డీవో సత్యనారాయణ రెవెన్యూ మరియు ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### డయేరియా వ్యాధిపై అవగాహన..



**అంబాజీపేట,జూలై 4, ప్రభాతవార్త.**

వర్షాకాలంలో పలు రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీటినే తాగాలని,కలుషిత తాగునీరు కారణంగానే అనేక రకాలైన వ్యాధులు వ్యాప్తి చెందుతాయని సీహెచ్ఓ బి.అప్పారావు అన్నారు. మాచవరం-2 గణేష్ కాలనీలో స్టాఫ్ డయేరియల్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఈ వ్యాధిపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీహెచ్ఓ అప్పారావు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్ల ఆవశ్యకత గురించి వివరించారు. చిన్న పిల్లలకు సార్వత్రిక వ్యాధినిరోధక టీకాలులో భాగంగా రోటా వైరస్, మీస్ లెస్, వీటా సిరప్లను తగిన వయస్సులో వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి.మురళీకృష్ణ, పి.తులసి, ఎంఎల్డీహెచ్పీ ఎస్.అనూష, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు పాలాభిషేకం చేసిన విభిన్న ప్రతిభావంతులు

**-ఎమ్మెల్యే నెహ్రూను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి సంబరాలు**



**జగ్గంపేట/గండేపల్లి జూలై 4 (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చెవిటి మూగకు చెందిన పలువురు విభిన్న ప్రతిభవంతులు చంద్రబాబుకు పాలాభిషేకం నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు మండపాక అప్పన్నదొర మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం వచ్చిన 20 రోజుల్లోనే 3000 రూపాయలు పెన్షన్ 6000 చేసి దివ్యాంగులు ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి పాలాభిషేకం చేసి మా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నామని నియోజవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు మారిశెట్టి భద్రం,పీలా మహేష్, చంద్రశేఖర్ యల్లమిల్లి సీఎం తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు



**వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలు పోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం.**

- రోజూ వంటల్లో ఈ కాడలను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోదక శక్తిని పెంచి, సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ ఈ బాక్టీరియల్,యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.
- మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.
- ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.
- వీటిలోని బయోఫ్లావనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్, పేగు కాన్సర్ వంటివి దరి చేరకుండా చేస్తాయి. అధిక ఈస్ట్రోజన్‌ను తొలగించే సామర్థ్యం ఉల్లికాడల్లో ఉంటుంది. ఇవి రొమ్ము కాన్సర్‌ను నిరోధిస్తాయి.
- ఈ కాడల్లోని యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని అమినోయాసిడ్స్ చర్మకణాల ఉత్పత్తికి దోహదపడతాయి. సాగే గుణాన్ని తేమని అందిస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా ఉంచడంతో వృద్ధాప్య లక్షణాలు త్వరగా దరిచేరవు.
- వీటిలోని మెగ్నీషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉల్లికాడల సూప్ తీసుకుంటే కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. అలాగే ఉల్లికాడల్లో పుష్కలంగా ఉండే సల్ఫర్ సమ్మేళనాలు మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. దీనివల్ల మధుమేహ సమస్యకు దూరంగా ఉండొచ్చు.

# 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు'లో చోటు..



**సుమో అనగానే అతి పెద్ద దేహదారుఢ్యం ఉన్న భారీకాయులే గుర్తొస్తారు. చైనా, జపాన్ వంటి దేశాల్లో ఆదరణ ఉన్న ఈ రెజ్లింగ్ క్రీడలో ఎక్కువగా పురుషులే కనిపిస్తారు. ఇలాంటి పురుషాధిపత్యం ఉన్న విదేశీ క్రీడలో రాణించి.. గుర్తింపు సంపాదించుకుంది హేతల్ దావే. భారతదేశంలోనే తొలి, ఏకైక ప్రొఫెషనల్ మహిళా సుమో రెజ్లర్‌గా కీర్తి గడించిన ఆమె. మన దేశంలో గుర్తింపు లేని ఈ క్రీడకు తన విజయాలతో గుర్తింపు తీసుకొచ్చింది. ఆడపిల్లలు ఆటల్లో రాణించడమే అరుదు అనుకొనే ఆ రోజుల్లో.. పురుషాధి పత్యం ఉన్న సుమో రెజ్లింగ్‌లో హేతల్ ఎలా రాణించగలిగింది? ఆమె ప్రయాణం గూర్చి తెలుసుకుందాం !**

మవాషీ బెల్ట్.. సుమో రెజ్లింగ్ క్రీడాకారులు నడుముకి ధరించే బెల్టు ఇది. పెరిగి పెద్దయ్యే క్రమంలో తన తండ్రి సుధీర్ దావే పలుమార్లు ఈ బెల్టు ధరించి సుమో రెజ్లింగ్ సాధన చేయడం గమనించింది హేతల్. దీంతో అప్పటివరకు జూడోలో రాణించాలనుకున్న ఆమె. తన మనసు మార్చుకొని సుమో రెజ్లింగ్ వైపు మొగ్గు చూపింది.


**నాన్నే కోచ్ !...** కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన హేతల్.. తన తండ్రి అన్నయ్యను చూసి భవిష్యత్తులో క్రీడాకారిణిగానే స్థిరపడాలని నిర్ణయించుకుంది. అది కూడా సుమో రెజ్లింగ్ వంటి పురుషాధిక్యత ఉన్న క్రీడలో! చిన్న వయసు నుంచి బొద్దుగా ఉండడం కూడా హేతల్‌కు కలిసొచ్చిందని చెప్పచ్చు. అయితే ఈ క్రీడలో తన కూతురికి శిక్షణ ఇప్పించేందుకు హేతల్ తండ్రి. కోచ్ కోసం చాలా వెతికారు. కానీ సుమో రెజ్లింగ్ క్రీడకు మన దేశంలో అప్పుడు అంత ఆదరణ లేకపోవడం.. మహిళల్ని ఇలాంటి ఆటల్లో ప్రోత్సహించక పోవడం వల్ల కోచ్‌లెవరూ ఆమెకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రాలేదు. దాంతో తన తండ్రే తనకు కోచ్‌గా మారాడంటోంది హేతల్. ముంబయిలోని చిన్న గ్రామం మాది. మా తల్లిదండ్రులిద్దరికీ ఆటలంటే చాలా ఇష్టం! కానీ కొన్ని సామాజిక కట్టుబాట్లు, కుటుంబ బాధ్యతల కారణంగా.. వాళ్లు ఆటల్లో రాణించలేక పోయారు. కానీ నాకు అన్నయ్యకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి మమ్మల్ని ఈ దిశగా ప్రోత్సహించారు. నాన్నకు సుమో రెజ్లింగ్‌లో ప్రవేశం ఉంది. ఓవైపు ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు ఈ క్రీడలో ఔత్సాహికులకు మెలకువలు నేర్పే వారు. నేనూ సుమో రెజ్లింగ్ నేర్చుకుంటానన్నప్పుడు నాన్న చాలా సంతోషించారు. అనుభవజ్ఞుడైన కోచ్ కోసం వెతికారు. ముంబయిలో ఉన్న సుమో రెజ్లింగ్ అసోసియేషన్ వెళ్లాం. కానీ అమ్మాయినన్న కారణంలో ఎవరూ నాకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు రాలేదు. అప్పుడు నాన్నే ఉద్యోగం మానేసి.. ఈ క్రీడలో నాకు కోచ్‌గా మారారు. జూడో, సుమో రెజ్లింగ్‌లలో శిక్షణ ఇచ్చారు. అని చెబుతోందీ ఫీమేల్ సుమో.

**స్టేడియంలో సాధన.....** చిన్న వయసు నుంచి బొద్దుగా ఉండే హేతల్. తన తపనను మరింతగా పెంచాయంటోందామె. బొద్దుగా ఉండే వారిని మన సమాజం బలహీనులుగా భావిస్తుంది. కానీ జపాన్‌లో లావును దృఢత్వానికి చిహ్నంగా భావిస్తుంటారు. అందుకే ఇలాంటి భారీకాయుల కోసం సుమో రెజ్లింగ్ క్రీడ తెరమీదకొచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకుంది. అందుకే నేనూ అధిక బరువుండే వారు బలహీనులు కాదు. బలవంతులు అని నిరూపించాలనుకున్నా. లావున్నావంటూ అందరూ నన్ను విమర్శిస్తుంటే. దీన్నే నా బలంగా మార్చుకున్నా. నిజానికి ఆ సమయంలో దోహ్యో (సుమో రెజ్లింగ్ సాధన చేసే రింగ్) వంటి కనీస సదుపాయాలేవీ లేకపోవడంతో సాధారణ క్రికెట్ మైదానంలోనే సాధన చేయాల్సి వచ్చేది. అది కూడా పురుష ప్రత్యర్థులతోనే! అంటోన్న హేతల్. సమాజం లోపాలుగా భావించేవే మన ప్రత్యేకతలు అంటూ పలువురిలోనూ స్ఫూర్తి నింపుతోంది.

**200 మ్యాచులు.. పతకాల పంట!** .తన తండ్రి శిక్షణలో సుమో రెజ్లింగ్‌లో ఓనమాలు దిద్దన హేతల్.. సొంతంగా ఈ క్రీడలో మరిన్ని మెలకువలు నేర్చుకుంది. ఈ క్రమంలో సుమో రెజ్లింగ్ వీడియోలు చూస్తూ.. వాటిలోని టెక్నిక్స్‌ని అర్థం చేసుకొని సాధన చేసేది. తన తండ్రి, అన్నయ్యల వద్ద నుంచి నైపుణ్యాలు నేర్చుకోవడంతో పాటు ఒక్కోసారి వారితోనే పోటీపడేది. ఇలా ఈ క్రీడలో ఆరితేరిన హేతల్.. 2008లో ఈస్టోనియాలో జరిగిన 'ప్రపంచ సుమో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్'లో తొలిసారి పాల్గొని సత్తా చాటింది. ఆపై 'వరల్డ్ గేమ్స్'లోనూ ప్రతిభ కనబరిచిన ఆమె. 2015లో హాంగ్ కాంగ్‌లో నిర్వహించిన 'ఏషియన్ సుమో ఛాంపియన్‌షిప్'లో కాంస్య పతకం అందుకుంది. ఆ మరుసటి ఏడాదే బెంగళూరులో జరిగిన 'జాతీయ సుమో ఛాంపియన్‌షిప్'లో బంగారు పతకం నెగ్గిన ఆమె.. తన కెరీర్‌లో సుమారు 200లకు పైగా జాతీయ, అంతర్జాతీయ మ్యాచుల్లో దేశం తరపు పోటీపడి పతకాల పంట పండించింది. లపు అవార్డు లూందుకుంది. ఇలా సుమో రెజ్లింగ్‌లో రాణిస్తూ.. ఈ క్రీడలో మన దేశాన్ని ప్రపంచపటంలో నిలిపిన హేతల్.. తన అరుదైన ఘనతలతో 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు'ల్లోనూ చోటు సంపాదించింది. ప్రస్తుతం 'ప్రపంచ సుమో ర్యాంకింగ్స్'లో టాప్-5లో కొనసాగుతోంది హేతల్.



# నాన్న మార్గదర్శకుడిగా..



**తండ్రులు పిల్లల పెంపకంలో చురుగ్గా పాలుపంచుకోవడం వల్ల వివిధ అంశాలలో తెలివితేటలతో వ్యవహరించడం, భావోద్వేగాల నియంత్రణ, విలువలు ఒంట పట్టించుకోవడం.. మొదలైన విషయాల్లో చిన్నతనం నుంచే పిల్లలు మరింత నేర్పరులుగా తయారయ్యే అవకాశం ఉంటుంది నిపుణులు** చెబుతున్నారు. నాన్ననే మార్గదర్శకుడిగా చూస్తారు. వెంటతీసుకెళితే.. చాలామంది చిన్నతనంలో తండ్రి ఎక్కడికి వెళ్తే అక్కడికి తామూ వస్తామంటూ మారాం చేస్తుంటారు. అయితే అలాంటి సందర్భాలలో కొన్ని చోట్లకైనా పిల్లల్ని తీసుకెళ్లడం వల్ల సమాజంలో తమ తండ్రి ఎలా ప్రవర్తిస్తున్నారన్న విషయాన్ని పిల్లలు గ్రహించగలుగుతారు. దాన్నిబట్టి నలుగురిలో ఎలా మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో వారికి కూడా ఒక అవగాహన వస్తుంది. కాబట్టి పిల్లల్ని సాధ్యమైనంత వరకు తమ వెంట తీసుకెళ్లడం మంచిది. అలాగే వీలైనప్పుడల్లా పిల్లల్ని తండ్రి సంరక్షణలో వదిలేయడం మంచిదే. ఫలితంగా వారి నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం దొరుకుతుంది.

**పెరిగే అవగాహన..** సాధారణంగా తండ్రితో కూతురికి అనుబంధం కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే అమ్మాయిలు తండ్రులతో ఎక్కువ క్లోజ్‌గా ఉండడం వల్ల వారు ఎదుర్కొనే భావోద్వేగాలు, ఒత్తిళ్లు.. వంటివి దగ్గర్నుంచి గమనించే అవకాశం ఉంటుంది. దీంతో వారికి ఇలాంటి విషయాలపై అవగాహన పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు సులభంగా వాటిని అధిగమించగలుగుతారని దాంతో మానసిక ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు.

**మార్గదర్శకుడిగా....** తల్లి మాదిగానే తండ్రి పెంపకం వల్ల కూడా పిల్లలకు కష్టసుఖాలు, బరువు-బాధ్యతలు, ప్రేమానుబంధాలు.. మొదలైనవన్నీ చిన్నతనం నుంచి అలవడతాయి. ఎదుగుతున్న కొద్దీ వీటన్నింటిపై పిల్లలకు పూర్తి అవగాహన ఏర్పడే అవకాశం ఉంటుంది. చిన్నప్పట్నుంచీ ఇలాంటి ఎన్నో విషయాలను తండ్రులను చూసి నేర్చుకోవడం వల్ల క్రమంగా తండ్రులే వారికి మార్గ దర్శకులుగా మారే అవకాశం ఉంటుంది. ఫలితంగా కెరీర్‌లో, సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకో గలుగుతారు. తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చ గలుగుతారు. తద్వారా తండ్రికి తగ్గ పిల్లలుగా పేరు సంపాదించు కుంటారు.

# చిటికెలో బిస్కెట్లు ..



బిస్కెట్లలో **బోలెడన్ని రకాలుంటాయి కదూ!** తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. కానేఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి. ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని ఈద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్‌తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నిచ్చతే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్‌లోకి మరింత బాగుంటాయి.

# శీతలి ప్రాణాయామం



**శీతలి ప్రాణాయామం చేయడం వల్ల వంట్లో వేడి తగ్గుతుంది.** దీంతోపాటు ఒత్తిడి అదుపులో ఉంటుంది. ఆందోళన, భయం వంటి మానసిక రుగ్మతలూ నయమవుతాయి.

ఈ ఆసనం ఎలాంటి కష్టం లేకుండా కూర్చుని చేయొచ్చు. ముందుగా నేలపై వజ్రాసనంలో కూర్చోవాలి. కళ్లు మూసుకుని మూడుసార్లు దీర్ఘశ్వాస తీసుకోవాలి. ఇప్పుడు నెమ్మదిగా నాలుకను ఫొటోలో చూపిన విధంగా లోపలి వైపునకు మడిచి ట్యూబ్‌లా రోల్ చేయాలి. బొటన, చూపుడు వేళ్లను కలిపి జ్ఞాన ముద్రలో ఉంచాలి. నాలుకను సున్నాలా మడిచి, దాంతో గాలి లోనికి తీసుకోవాలి. ఆపై నోటిని మూసి, తీసుకున్న గాలిని ముక్కు ద్వారా బయటకి వదలాలి. ఇలా రోజుకి పదిహేను సార్లు చేయాలి. దీనివల్ల రక్తపోటు, శరీర ఉష్ణోగ్రతలు అదుపులో ఉండటంతో పాటు చర్మం హైడ్రేట్ అవుతుంది. ఈ ప్రాణాయామం వల్ల ఒత్తిడి, భయం, ఆందోళనలు తగ్గుతాయి. ఇది చేస్తూ కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. సబ్జా నీళ్లు, మజ్జిగ, పుచ్చకాయ, కర్బూజా రసాలను తీసుకోవాలి. జలుబు, ఆస్తమా, దగ్గు, ఉన్నవాళ్లు ఈ ఆసనానికి దూరంగా ఉండాలి.

**చెలి చిట్కా**

ప్రతిగింజలను దంచి రెండు చెంచాల పొడిలో 2 గ్లాసుల చొప్పున పాలలో త్రాగితే బాలింతలకు పాలు వృద్ధి చెందును.

# క్షేత్రదర్శనం ముక్తి మార్గం

ఆధ్యాత్మికం



జ్ఞానం ఉంటేనే ముక్తి సాధ్యమవుతుంది. ముక్తి లభించే మార్గంలో జీవితాన్ని సాగించిన వాడే పాత్రుడు. అంటే అర్హుడు. ఈ అర్హత జ్ఞానార్జన సంబంధమైనదే. అందుకే మనం జ్ఞానులు, సాధువులను ఆశ్రయించాలి. మహిమాన్విత తీర్థాలు, క్షేత్రాలను దర్శనం చేసుకుని, ఆత్మపరమాత్మల అవగాహన పెంచుకోవాలి. ధర్మార్థ కామమోక్షాల ఆధారంగా ఈ జ్ఞానార్జన జరగాలి. కానీ తక్కినవాటిని విడిచి.. అర్థ, కామాల వెంట మాత్రమే మనిషి పరుగులు తీస్తున్నాడు. ఇలాంటి నడత మనిషిని జ్ఞానానికి దూరం చేస్తుంది. అందుకు భిన్నంగా భగవత్ సంబంధ జ్ఞానం నమలో సద్బుద్ధిని పెంచి, సన్మార్గంలో నడిపిస్తుంది. భవ బంధాల నుంచి విముక్తి కలిగిస్తుంది. మోక్షాన్ని ప్రసాదిస్తుంది. దీని కోసం ఎన్నెన్నో మార్గాలను పెద్దలు సూచించారు. అలాంటి వాటిలో ఒకటి యాత్రలకు వెళ్లడం. యాత్రలు తీర్థ పరంగా, క్షేత్ర పరంగా ఉన్నాయి. అలాంటి వాటిలో ముందుగా తలచుకోవలసినవి సప్త మోక్ష నగరాలు. ఇవి విలసిల్లింది మోక్షం సిద్ధింప చేసేందుకే. యుగయుగాలుగా ఆ లక్ష్యంతోనే మనవాళ్లు భక్తిశ్రద్ధలతో యాత్రలు చేస్తున్నారు. భారతావనిలో ముక్తి ప్రసాదించేందుకు ఉన్న సప్త నగరాల్లో పరమాత్మ అనేకానేక అవతారాలుగా ఉద్భవించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసిన సందర్భాలు, సంఘటనలు.. అన్నీ మానవాళికి ముక్తి మార్గ ప్రబోధాలే. అయోధ్య, మధుర, గయ, కాశీ, కంచి, అవంతికాపురి, ద్వారక అనే ఏడింటిని మోక్ష నగరాలుగా గరుడ పురాణం పేర్కొంది. మోక్షం కోరుకునే వారు ఈ నగరాలను సందర్శించాలని పురాణాలూ, ఇతిహాసాలూ సూచిస్తున్నాయి. దర్మబద్ధంగా జీవిస్తూ, పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ, ముక్తి కోసం ప్రయత్నించడమే ధ్యేయంగా చేసుకోవాలననది దీని వెనుక ఉన్నపరమార్థం.

# ఒకే బోర్డు ఎన్నో పనులు !






కాయగూరలు కట్ చేయాలంటే చాపింగ్ బోర్డుతో పాటు చాకు, స్లైసర్, వాటిని అమర్చుకోవ డానికి వేర్వేరు గిన్నెలు.. ఇవన్నీ అవసరమే! ఈ వస్తువులన్నీ ఒక్కొక్కటి ఒక్కో చోట అమర్చడం వల్ల కొన్నిసార్లు అవి దొరక్కపోవచ్చు. అలాకాకుండా అన్నీ ఒకే చోట అమర్చుకునే అవకాశం ఉంటే.. అదెలా సాధ్యమవుతుంది అనుకుంటున్నారా?

**మల్టీఫంక్షనల్ చాపింగ్ బోర్డుతో..** ఫొటోలో చూపినట్లుగా బాక్స్ మాదిరిగా ఉంటుందీ బోర్డు. పైన కాయగూరలు కట్ చేసుకోవడానికి వీలుగా చాపింగ్ బోర్డులా, బాక్స్ ఓపెన్ చేస్తే.. అందులో చాకులు, వివిధ రకాల స్లైసర్స్ అమర్చునేందుకు ప్రత్యేక అరలుంటాయి. ఇక ఈ బోర్డుకు మధ్య భాగంలో ఉన్న అటాచ్‌మెంట్‌ని తొలగించి..దాని స్థానంలో వివిధ రకాల స్లైసర్స్‌ని అమర్చుకొని.. ఉపయోగించుకోవచ్చు. ఇక బాక్స్ అడుగుబాగంలో జాలీ తరహా ఫోల్డబుల్ బాక్స్ ఒకటి చాపర్‌కు అనుసంధానమై ఉంటుంది. కట్ చేసిన కాయగూరల్ని ఇందులో వేసుకొని శుభ్రం చేసుకోవచ్చు. ఇలా ఒక చాపింగ్ బోర్డుతో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చు.



# జుట్టు సమస్యలకు కాకర !



**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..**

మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్లు దృఢంగా, కురులు ఒత్తుగా తయారవుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్లు దృఢంగా, కురులు ఒత్తుగా తయారవుతాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైనక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్ఫై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.



**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

**తెల్లజుట్టు సమస్యకు...** వివిధ కారణాల వల్ల కొంతమందిలో కుదుళ్ల వద్ద మెలనిన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా చిన్నవయసులోనే జుట్టు తెల్లగా మారిపోతుంది. ఇలాంటి వారు తెల్ల వెంట్రుకలు కనపడకుండా చేయడానికి హెయిర్‌డైని వేసుకుంటూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల జుట్టు పాడయ్యే అవకాశం ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే కాకరను ఉపయోగించడం మంచిది. దీనికోసం సరిపడినంత కాకర రసాన్ని తీసుకొని దాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివరి దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల తెల్లజుట్టు తగ్గుముఖం పడుతుంది.

**పొడిబారిన జుట్టుకు..** కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని మాడుకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు మొత్తం పట్టించి ముప్ఫై నిమిషాల పాటు అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

తెర

# నంబర్ వన్ ప్లేస్‌లో 'సత్యభామ'

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించిన 'సత్యభామ' సినిమా ఓటీటీ స్ట్రీమింగ్‌లో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ సినిమా గత నెల 28వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఇండియా వైడ్ నంబర్ వన్ ప్లేస్‌లో 'సత్యభామ' ట్రెండింగ్ అవుతోంది. ఈ సినిమా అతి తక్కువ సమయంలో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ కంప్లీట్ చేసుకుంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, ప్రకాష్‌రాజ్, నాగినీడు, హర్షవర్ధన్ తదితరులు కీలక పాత్రలో నటించారు. గత నెల 7వ తేదీన థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చింది సత్యభామ. పవర్‌ఫుల్ పోలీస్




ఆఫీసర్ సత్యభామగా కాజల్ అగర్వాల్ నటన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఓ హత్యకేసులో ఎమోషనల్ అయిన సత్యభామ ఆ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఎలా సాల్వ్ చేసింది, బాధితురాలికి ఎలా న్యాయం చేసింది అనేది ఈ సినిమాలో హార్ట్ టచింగ్‌గా, ఇంటిలిజెంట్‌గా చూపించారు. సత్యభామలో కాజల్ అగర్వాల్ యాక్షన్ సీక్వెన్సులు హైలెట్ అయ్యాయి. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు.

# '35-చిన్న కథ కాదు' టీజర్ లాంచ్

రానా దగ్గుబాటి ప్రొడ్యూసర్ ప్రెజెంట్స్ - నివేతా థామస్, ప్రియ దర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్, సురేష్ ప్రొడక్షన్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ '35- చిన్న కథ కాదు' హార్ట్ వార్మింగ్ టీజర్ లాంచ్. నివేదాథామస్, ప్రియ దర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35-చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్. ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. టీజర్‌ని విడుదల చేసి మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా కథ నడుస్తుంది. యంగ్ ఏజ్‌లోనే విశ్వదేవ్‌ని పెళ్లాడిన నివేదా థామస్‌కి స్కూల్‌కి వెళ్లే అబ్బాయి ఉంటాడు. తను చదువులో పూర్. పాస్ మార్కులు (35) సాధించడంలో విఫలవడంతో ఫ్యామిలీలో నిరాశకి దారితీసింది.



నివేదా థామస్, ప్రియ దర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ రియలిస్టిక్ పెర్ఫార్మెన్స్ అదరగొట్టారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, స్కూల్‌లో వున్న 35అనేది నాకు పెద్ద పర్వతంలాంటిది. నందు ఈ కథ చెప్పినప్పుడు నాకు నేను గుర్తుకు వచ్చాను, మా అమ్మ గుర్తొచ్చింది. తను ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగా వుంది. ఆగస్ట్ 15న ఈ సినిమా రావడం చాలా ఆనందంగా వుంది. థియేటర్స్‌లో సినిమాచూసి ఎంజాయ్‌చేయండి' అన్నారు. హీరోయిన్ నివేదా థామస్ మాట్లాడుతూ, నా కెరీర్‌లో బెస్ట్ అంతా రామానాయుడు స్టూడియోస్‌లోనే జరిగింది. బ్రోచే సినిమా కూడా ఇక్కడే జరిగింది. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత నాకు మొదట పరిచయమైంది రానా, యాన ప్రతి సినిమాకి, యాక్టర్, టెక్నిషియన్‌కి అద్భుతంగా సపోర్ట్ చేస్తారు. 35 చిన్న కథ కాదు నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిల్మ్. ఈ టీజర్‌తో సినిమా వరల్డ్‌ని పరిచయం చేశాం. సినిమాలో పనిచేసిన అందరికీ థ్యాంక్స్. ఇలాంటి మంచి కథలు రావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. యాక్టర్ విశ్వదేవ్ మాట్లాడుతూ, ముందుగా రానాకి థాంక్‌యూ. ఆయన సపోర్ట్ ఇలానే వుండాలని కోరుకుంటున్నాను. 35 మనసుని కదిలించే సినిమా. చాలాకాలం గుర్తిండిపోయే సినిమా. నివేదా థామస్ లాంటి యాక్టర్‌తో పనిచేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. సృజన్, సిద్ధార్థ్‌కి థాంక్ యూ అన్నారు. డైరెక్టర్ నందకిషోర్ ఈమాని మాట్లాడుతూ.. 35-చిన్న కథ కాదు లాంగ్ జర్నీ, రానాకి, టీంఅందరికీ థ్యాంక్ యూ ఇది పెద్ద సినిమా. మున్ముందు ఈవెంట్స్‌లో సినిమా గురించి చాలా మాట్లాడదాం. ఈ వెంట్‌కి వచ్చిన అందరికీ థాంక్ యూ అన్నారు. నిర్మాత సృజన్ యరబోలు మాట్లాడుతూ, టీజర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. రానా, సురేష్ ప్రొడక్షన్స్ ఈ సినిమా నెక్స్ లెవెల్‌కి తీసుకెళతాయి.

# 'విశ్వంభర' డబ్బింగ్ ప్రారంభం



మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ క్రేజీ సోషియో - ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సంక్రాంతి థియేటర్లలో విడుదల కానుంది. షెడ్యూల్ ప్రకారంసినిమాకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. తాజాగా మేకర్స్ సినిమా డబ్బింగ్ పనులు మొదలు పెట్టారు. ఈ సినిమాలో అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్ ఉంటుంది. పోస్ట్ ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ పూర్తి చేయడానికి తగినంత సమయం పడుతుంది. దాంతో ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఏకకాలంలో జరుగుతున్నాయి. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి, హనుమాన్‌కి గొప్ప భక్తుడిగా కనిపించనున్నారు. యాక్షన్ సీక్వెన్స్‌లు అద్భుతంగా ఉండబోతున్నాయి. బ్లాక్‌బస్టర్ ప్రొడక్షన్ హౌస్ యువి క్రియేషన్స్ నిర్మి స్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. విశ్వంభర సినిమాలో త్రిషకృష్ణన్, ఆషికారంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కునాల్‌కపూర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నా రు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్. విశ్వంభర 2025 జనవరి 10న విడుదల కానుంది.

# 'ప్రొడక్షన్ నం.58' బ్లాక్ బస్టర్ పూర్తి

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి వారి కాంబినేషన్లో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రొడక్షన్ నం.58 కోసం హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రెండు హిలేరియాన్ హిట్‌ల - ఎఫ్2, ఎఫ్3 తర్వాత ఒక ఇంట్రస్టింగ్ ప్రాజెక్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మ కంగా నిర్మించనున్న ఈ చిత్రం హైదరాబాద్ అత్యంత గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు సురేష్ ప్రొడక్షన్స్ నిర్మాత సురేష్‌బాబు కెమెరా స్విచాన్ చేయగా, గీతా ఆర్ట్స్ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. దర్శకుడు వంశీ పైడిపల్లి స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. లెజండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ న్యూ మూవీ హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్‌లైంట్ వైఫ్.. ఈ మూడు పాత్రల చుట్టూ ఎక్స్‌ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్ టైనర్. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ముగ్గురూ ఇప్పటికే రెండు బ్లాక్‌బస్టర్‌లను అందించిన నేపథ్యంలో, వారి కాంబినేషన్‌లో మరో చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రేక్షకులు మునుపెన్నడూ లేని అనుభూతిని అందించడానికి టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. ఇన్-ఫార్మ్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎఎస్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఎస్‌కృష్ణ, జి ఆదినారాయణ సహ రచయితలు. వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్. నటీనటులు: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయి కుమార్, నరేష్, వి.టి గణేష్, మురళీధర్



గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజు, ప్రదీప్ కాబ్రా, చిట్టి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్‌రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు: సహ రచయితలు: ఎస్.కృష్ణ, జి.ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి. వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్రలోగిసా, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: నాని, డిజిటల్‌మీడియా: హ్యాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.

## శోభితా ధూళిపాళ నయా లుక్



# మెగా సినిమాటోగ్రాఫర్‌కు బర్త్‌డే విషెస్

మెగాస్టార్ చిరంజీవి గారితో మాస్టర్ సినిమా మొదలుకుని ఇప్పటి వరకు విశ్వంభర వరకు అద్భుతమైన ఫోటోగ్రఫీని అందిస్తూ మెగాస్టార్ చిరంజీవి గారిని ఎవరూ చూపించనంత అందంగా గ్లామరస్‌గా చూపిస్తున్న మెగా డైనమిక్ డాషింగ్ సినిమాటోగ్రాఫర్ శ్రీ నాయుడుగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. చోటా కె నాయుడు గారు ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రియ శిష్యుడు ముజీర్ మాలిక్.



# 'చౌకీదార్' షూటింగ్ షురూ

యాక్టర్ పృథ్వీ అంబర్ అప్ కమింగ్ పాన్ ఇండియా మూవీ 'చౌకీదార్' షూటింగ్ ప్రారంభమైంది. బెంగళూరులోని బండే మహంకాళి ఆలయంలో ముహూర్తపు వేడుక ఘనంగా జరిగింది. నిర్మాత కల్లహళ్లి చంద్రశేఖర్ క్లాప్ కొట్టి వేడుకను ప్రారంభించగా, సాయికుమార్ కెమెరా స్విచాన్ చేశారు. చంద్రశేఖర్ బండియప్ప దర్శకత్వం వహిస్తున్న 'చౌకీదార్' చిత్రంలో 'డైలాగ్‌కింగ్'గా పేరు గాంచిన సాయికుమార్ ప్రధాన పాత్రలో నటించగా, ధన్యారామ్‌కుమార్ ఫిమేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ముహుర్తాన్ని పురస్కరించుకుని చిత్రబృందం చిత్ర విశేషాలను తెలియజేసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. దర్శకుడు చంద్రశేఖర్ బండియప్ప మాట్లాడుతూ.. 'మల్టీ లాంగ్వేజస్‌లో విడుదలవుతున్న నా ఆరో చిత్రమిది. కల్లహళ్లి చంద్రశేఖర్ ఈ చిత్రానికి నిర్మాత. రథావర విజయం తర్వాత మరో చిత్రానికి దర్శకత్వం వహించాలని నన్ను సంప్రదించారు. పృథ్వీ లవర్‌బాయ్‌గా నటించారు. ఈసారి వేరే కథ చెప్పాలనుకున్నాను. ఆయన అంగీకరించారు. ఆయన ఆ పాత్ర కోసం ఇంటెన్స్‌గా ప్రీపేర్ అవుతున్నారు. మేడమ్, సాయికుమార్ సార్, ధర్మాసార్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సచిన్ బ్రసూర్ సంగీతాన్ని సమకూర్చారు' అన్నారు.

యాక్టర్ పృథ్వీ అంబర్ మాట్లాడుతూ, 'చౌకీదార్ సినిమా మా అమ్మ ఆశీస్సులతో ప్రారంభమైంది. కథ విన్నప్పుడు, ఈ పాత్ర కోసం నేను చాలా కష్టపడాలని నాకు తెలుసు. సిద్ధం కావడానికి సమయం అడిగాను. అక్కడి నుంచి నా జర్నీ స్టార్ట్ చేశాం. ఒక్కరోజులో టీజర్‌ని చిత్రీకరించాం. చాలా ఫన్‌గా అనిపించింది. నటులు ధర్మాసార్, సాయికుమార్ సర్‌లతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది. ఈ చిత్రంలో చాలా జీవిత అనుభవాలు వున్నాయి. యూనిక్ ఫ్యామిలీ ఎలిమెంట్స్‌ని బ్లెండ్ చేసిన ఈ చిత్రం చౌకీదార్ టైటిల్ ఎసెన్స్ క్యాప్చర్ చేస్తుంది' అన్నారు. సాయికుమార్ మాట్లాడుతూ, 'నాకు చాలా సంతోషంగా ఉంది. వచ్చే ఏడాది నటుడిగా 50 ఏళ్లు



పూర్తవుతాయి. నాన్నకు, అమ్మకు కృతజ్ఞతలు. కన్నడ సినిమాల్లో నటించాలని మా అమ్మ ఎప్పుడూ చెబుతుంటారు. నా కన్నడ ప్రయాణం కూడా 30 ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పదిహేను సినిమాలు జరుగుతున్నాయి. ప్రతిది సవాల్ కూడుకున్న పాత్రే' చౌకీదార్ కథ ఏమోషనల్ డ్రామా. పృథ్వీ హీరోగా వచ్చిన తుళు సినిమాలో నేను కూడా నటించారు. ఇది చాలా మంచి సబ్జెక్ట్' అన్నారు. నటి ధన్యకుమార్ మాట్లాడుతూ.. 'చౌకీదార్ నటించే అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని అన్నారు. విద్యాశేఖర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై కల్లహళ్లి చంద్రశేఖర్ నిర్మిస్తున్న చిత్రం 'చౌకీదార్'. నాగేంద్రప్రసాద్, ప్రమోద్ మరవంటే సాహిత్యం అందించిన ఈ చిత్రానికి సచిన్ బస్రూరు సంగీతం అందిస్తున్నారు. 'చౌకీదార్' పలు భాషల్లో రూపొందుతోంది. ఇప్పటి వరకు తన లవర్‌బాయ్ పాత్రలకు పాపులరైన పృథ్వీ అంబర్ ఇప్పుడు ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

# టాలీవుడ్‌లోకి నిహారిక



కంటెంట్ క్రియేటర్‌గా సోషల్ మీడియాలో ఫేమస్ అయిన నిహారిక ఎన్ఎం గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మించనున్న సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఈ రోజు ఆమె బర్త్‌డే సందర్భంగా విశేస్ అందిస్తూ టాలీవుడ్ లోకి వెల్కమ్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. గీతా ఆర్ట్ సంస్థ. చెన్నైలో పుట్టిన నిహారిక బెంగళూరులో పెరిగింది. యూఎస్ కాలిపోర్నియాలోని చాప్‌మాన్ యూనివరిన సటీలో ఎంబీఏ చేసింది. థియేటర్ ఆర్ట్స్ మీద చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉన్న నిహారిక తన పదో తరగతిలో యుట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్‌గా కెరీర్ స్టార్ట్ చేసింది. వివిధ అంశాలపై తన అభిప్రాయాలు తెలిపేలా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ సబ్ స్క్రైబర్స్‌ను ఆకట్టుకుంటుంది. క్రమంగా సోషల్ మీడియాలో ఎంటర్‌టైన్‌మెంట్, కామెడీ క్వీన్‌గా పేరు తెచ్చుకుంది. నిహారికకు సోషల్ మీడియాలో 6 మిలియన్ సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. ఇటీవల యూట్యూబ్ ఆధ్వర్యంలో జరిగిన క్రియేటర్స్ ఫర్ ఛేంజ్ కార్యక్రమంలో ఇండియా నుంచి వరుసగా రెండోసారి రిప్రజెంట్ చేసింది. కొన్ని ముఖ్యమైన సామాజికాంశాలపై ఆవేర్‌నెస్ తెచ్చేలా నిహారిక కంటెంట్ క్రియేట్ చేస్తోంది. తను చదువుకున్న యూఎస్ కాలిఫోర్నియా చామ్ మాన్ యూనివర్సిటీలో నిహారిక వ్ఎం కెరీర్‌లో ఎదిగిన విధానంపై కేస్ స్టడీ చేస్తుండటం విశేషం. టాలీవుడ్‌లో కూడా నిహారిక ఎన్ఎంకు బ్రైట్ ఫ్యూచర్ ఉంటుందని అనుకోవచ్చు.

# 'జీబ్రా' నుంచి సత్యదేవ ఫస్ట్ లుక్

టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ, ఈశ్వర కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న మల్టీ స్టారర్‌లో లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. 'జీబ్రా' అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. సత్యదేవ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ విడుదల చేశారు. పోస్టర్‌లో సత్యదేవ్‌ని సూట్‌లో స్టైలిష్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. అయితే తను ఇంటెన్స్ చూపులతో చాలా సీరియస్‌గా కనిపిస్తున్నారు. అతను భుజంపై బ్యాగ్ పట్టుకొని ఫెరోషియస్‌గా నడుస్తూ కనిపించారు. మరో చేతిలో పెన్ను ఉంది. బ్యాక్ గ్రౌండ్‌లో సత్యదేవ్, కరెన్సీ నోట్లను చూపించారు. సినిమాలో సత్యదేవ్ క్యారెక్టర్ ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో ఫస్ట్‌లుక్ ద్వారా తెలుస్తోంది. లక్‌ఫేవర్స్ ది బ్రేవ్ అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదిని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. ఈ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిక్కినాటో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సత్య ఆకల, సునీల్ ముఖ్యతారాగణం. కెజిఎఫ్, సలార్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందించగా, సత్య పొన్మార్ సినిమాటోగ్రాఫర్. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత, మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎటిటర్. తారాగణం: సత్యదేవ్, డాలీ ధనంజయ, సత్యరాజ్, ప్రియాభవాని శంకర్, జెన్నిఫర్ పిచ్చినాటో, సత్యఆకల, సునీల్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఈశ్వర్ కార్తీక్, ఎడిషినల్ స్క్రీన్ ప్లే: యువ, నిర్మాతలు: ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం, బ్యానర్లు: పద్మజ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్, సహనిర్మాత: ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి, డీవోపీ: సత్యపొన్మార్, సంగీతం: రవిబస్రూర్, ఎడిటర్: అనిల్ క్రిష్, డైలాగ్స్: మీరాఖ్, స్టంట్స్: సుబ్బు, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు, పీఆర్వో: వంశీ - శేఖర్.



# ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో యువతకు ఉపాధి

- శిక్షణనిచ్చి, అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ఫ్లాట్‌ఫార్మ్
- శిక్షణ తీసుకుని విదేశాలకు వెళ్తున్న పలువురు టీచర్లకు సర్టిఫికెట్ల ప్రదానం



గురువారం ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో విదేశాలకు వెళ్తున్న టీచర్లకు సర్టిఫికెట్ల ప్రదానం చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తదితరులు

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో 2022 నుంచి ఒక ప్రత్యేక ఫ్లాట్‌ఫార్మ్‌ను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించటం జరుగుతోందని ఎన్నారై టిడిపి అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ అన్నారు. గురువారం టిడిపి ఆధ్వర్యంలో శిక్షణ పొంది విదేశాల్లో ఉద్యోగాలకు వెళ్తున్న 120 మంది టీచర్లకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతులమీదుగా సర్టిఫికెట్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వీరిలో దాదాపు 21 మంది ఐటిఐ ఎలక్ట్రానిక్స్, మరో 31 మంది హోటల్ మేనేజ్‌మెంట్ చేసివారున్నారు. వారికి మంత్రి సర్టిఫికెట్లను అందించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడారు. యువతకు ఉపాధి కల్పించటానికి ఒక ప్రత్యేక ఫ్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించటం గొప్ప విషయమని ఎన్నారై టిడిపి అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్‌ను మంత్రి అభినందించారు. నేడు శిక్షణ తీసుకుని విదేశాలకు వెళ్తున్న టీచర్లను ఆయన అభినందించారు. విదేశాలకు వెళ్తున్న టీచర్లు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గొప్ప స్థాయికి వెళ్లాలని సూచించారు. మాతృభూమికి మేలు చేయాలని కోరారు. విదేశాలకు వెళ్లిన ఉద్యోగులు ఇక్కడ యువతను ప్రోత్సహించాలని అన్నారు. విదేశాలకు వెళ్తున్న టీచర్లు గురువులకు ఉన్న గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. భువనేశ్వర్‌లో లాగే వరల్డ్ స్కిల్ సెంటర్ల ఏర్పాటుకు కృషిచేసి ఎపిలో యువతకు స్కిల్‌ను అందించి ఉద్యోగావకాశాల కల్పనకు కృషిచేస్తానని అన్నారు. స్కిల్ ఉన్నయువతకు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని తెలిపారు. విదేశాలకు వెళ్తున్న టీచర్లు అక్కడివారు మనకంటే ఎక్కువ మనం వారి కంటే తక్కువ అనే ఆలోచన లేకుండా అందరూ మానవులేనని, మానవత్వంతో మెలగాలని సూచించారు.

# దుర్గమ్మకు బంగారు నగలు విరాళం



బంగారు హారం అందజేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, జూలై 4, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి అలంకరణ నిమిత్తం విజయవాడకు చెందిన వి వంశీకృష్ణ, కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారికి అలంకరణ నిమిత్తం 120 గ్రాముల బరువైన బంగారు చైన్ మరియు 2 సూత్రములను ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావుకు అందించారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో, వేదాశీర్వచనాలు అందించారు.

**- అలరించిన నృత్యోత్సవం:** దుర్గమ్మ ఆలయంలో నిత్యం నిర్వహించే నృత్యార్చన దుర్గమ్మ భక్తులను అలరించింది. జగ్గంపేటకు చెందిన శ్రీ సీతారత్న లలిత కళానృత్యనికేతన్ నాట్యాచార్యులు ముళ్లపూడి విజయలక్ష్మి నేతృత్వంలో శిష్యబృందం గం గం గణపతి, అంబాపరాకు, శివతరంగం, అంబేఅంబికే, నగుమోము, నవరసాలు, ముద్దుగారే, వాసుదేవ, ఆనందామృత, మహదేవ శివశంబో, తంబూరి, కొండలలో నెలకొన్న, ఒకపరి ఒకపరి, పలుకే బంగారమాయెనా, కూచిపూడి వైభోగం మూషికవాహన, అమ్మవారి మంగళం కృతులకు తగ్గట్లుగా నృత్యరీతులను పలికించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

**- శ్రీ దక్షిణామూర్తివారికి ప్రత్యేక పూజలు:** దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వర స్వామివారల ఆలయంలో నెలకొనివున్న శ్రీ దక్షిణామూర్తివారికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. పూజలనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- ఆలయాభివృద్ధి పనులపై ఇఓ సమీక్ష:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇఓ సమీక్షించి స్వయంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులనడిగి పనుల వివరాలను తెలుసుకున్నారు. త్వరితంగా పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.

# పెద్దిరెడ్డి లాంటి నేతలు దోచుకున్నదంతా కక్కించి ప్రజలకు పంచుతాం

- కాగితాలు కాల్చేసినంతమాత్రానా వైఎస్సార్సీ నేతల పాపాలు ఎక్కడికి పోవు :మాజీ మంత్రి కెఎస్ జవహర్

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** దోపిడికి కాదేదీ అనర్హం అన్నట్లు సిఎం జగన్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు దేన్నీ వదలకుండా దోచుకున్నారని మాజీ మంత్రి కెఎస్ జవహర్ అన్నారు. నేడు దోచుకున్న ఫైళ్లు దొరక్కుండా దహనం చేస్తున్నారని, ఫైళ్లు దహనం చేసినంత మాత్రాన చేసిన పాపాల నుంచి తప్పించుకోలేరని ఆయన అన్నారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ నేరస్తుడైనా ఏదోక చోటన దొరకాల్సిందే అన్నారు. కరకట్టపై ఫైళ్ల దగ్ధం చేశారని, వీళ్లు ఎన్ని దగ్ధం చేసినా వైఎస్సార్సీ నేతల పాపాల చిట్టా అంతా టిడిపివద్ద ఉందన్నారు. దొంగలతో పాటు అధికారులు కూడా భాగస్వాములు కావటం సిగ్గుచేటన్నారు.



పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి సమీర్ శర్మ డ్రైవర్ నాగరాజుకు ఫైళ్లు దగ్ధం చేయమని చెప్పటం దారుణమన్నారు. వీరిపై వెంటనే కేసులు పెట్టి కటకటాలోన్ల వేయాలన్నారు. ఒకపుడు వాసుదేవరెడ్డి బేవరేజెస్, ఎక్సైజ్‌లో అక్రమంగా రూ.కోట్లు కొల్లగొట్టారన్నారు. ఇపుడు లెక్కిస్తుంటే అక్రమాల లెక్కలు తేలటం లేదన్నారు. ఐఎఎస్ అధికారులుగా ఉండి, జగన్‌రెడ్డి ఆలీబాబా 40 దొంగలకు సహకరిస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. చివరకు ఫైళ్లను అమరావతిలో దగ్ధం చేశారన్నారు. కరకట్టపై దగ్గం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు అప్రమతనతమై పట్టుకుంటే కొన్ని దొరికాయన్నారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి వాసుదేవరెడ్డిని, కరకట్టపై ఫైళ్లను దగ్ధం చేయించిన సమీరక్ష శర్మలపై థర్డ్ డిగ్రీలను ప్రయోగించి నిజాలను బయటకు తీసుకురావాలన్నారు. వీరి వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టేది లేదన్నారు. వారి పాపాల చిట్టాను బయటకు తీయాలన్నారు. రాష్ట్రంలో జరిగిన అవినీతిపై ప్రస్తుతం సిఎం చంద్రబాబు యుద్ధం మొదలుపెట్టారన్నారు.

# పరిశ్రమల అనుసంధానంతో ఉపాధి అవకాశాలు

- విదేశాల్లో ఉద్యోగావకాశాలకు కేరళ విధానాలను అధ్యయనం చేయండి
- స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



గురువారం స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష జరిపిన మంత్రి లోకేష్

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు పరిశ్రమలతో కలిసి పనిచేయాలని మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు,. స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ గురువారం రాత్రిసమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీలను పరిశ్రమలతో అనుసంధానించి, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీని స్థానికంగా ఉన్న దేశీయ, విదేశీ కంపెనీలతో కలిసి నైపుణ్యాలను పెంచేందుకు ప్రణాళికలు తయారుచేయాలని సూచించారు. ఇందులో భాగంగా అమరావతిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) సెంటర్ మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పేందుకు సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు విభాగాల వారీగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇందుకు ప్రతి అధికారి చిత్తశుద్ధితోకృషిచేయాలని కోరారు. విదేశాల్లో ఉపాధి కల్పనపై కేరళ అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు.

ఈ సమీక్షలో స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ సౌరభ్ గౌర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎండి రాజబాబు, ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ నవ్య, సీడ్ యాప్ సిఇఒ శ్రీనివాసులు, న్యాక్ ఏడిజీ దినేష్, ఓమ్ క్యాప్ జిఎం క్రాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# మదర్సాలో అనుమానాస్పద మృతి నేపథ్యంలో మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసిన కరిష్మా తల్లిదండ్రులు

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త :** ఇటీవల విజయవాడలోని ఓమదర్సాలో అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన కర్మిష్మా తల్లిదండ్రులు తమ కుమార్తె మరణంపై నిజానిజాలు వెలలికి తీసి దోషులను శిక్షించాలని రాష్ట్రమహిళా కమీషన్‌ను ఆశ్రయించారు. గురువారం ఉదయం మహిళా కమీషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మిని కలిసి వినతి పత్రం అందచేసారు. అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటర్‌లోని మదర్సాలో మూడేళ్ళ అరబిక్ కోర్సు చదువుతున్న కరిష్మా(17) అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంగతి పాఠకులకు తెలిసిందే. మదర్సా నిర్వాహకులు ఫుడ్‌పాయిజనింగ్ అని చెపుతుండగా తమ కుమార్తెను మదార్స నిర్వాహకులే చంపేసారని మృతురాలి తల్లిదండ్రులు షేక్ మహబూబ్‌సుభాని, షబ్నంలు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం మంగళగిరిలోని మహిళా కమీషన్ కార్యాలయానికి వెళ్ళి చైర్‌పర్సన్ తో తమ గోడును వెళ్ళబోసుకున్నారు. తమ కుమార్తె మృతదేహంపై గాయాలు ఉన్నాయని తమ కుమార్తె చనిపోయిన తరువాతే వైద్యశాలకు తరలించారని ఆరోపించారు. తమ కుమార్తె మరణంపై ప్రత్యేక దర్యాప్తు జరిపించి దోషులను పట్టుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్‌పర్సన్ ఈకేసును ఇప్పటికే సుమోటోగా స్వీకరించి డిజిపికి లేఖ రాసామని, పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించి బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మాచర్లలో జరిగిన మారణహోమం అంతా ఇంతా కాదు

-'పిన్నెల్లి' విధ్వంసం చూసి దేశమే ఆశ్చర్యపోయింది: టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** గడిచిన ఎన్నికల్లో ఓడిపోయిన జగన్‌రెడ్డి జనాల ముఖం చూడటానికి భయం వేసి, జైల్లో ఉన్న ఖైదీల ముఖం చూడటానికి వెళ్లారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డిప్పగారి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పిన్నెల్లి చేసిన విధ్వంసం ప్రపంచం అంతా చూసిందన్నారు. అయినా పిన్నెల్లి అమాయకుడు అని చెప్పటం జగన్‌రెడ్డి సిగ్గుమాలిన నాయకుడు అనటానికి నిదర్శనమని అన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో మాచర్లలో జరిగిన మారణహోం అంతా ఇంతా కాదన్నారు. ఎనిమిది మందిని చంపారని, దళితులు, మైనార్టీలపై దాడులు చేశారన్నారు. ఎన్నికల్లో విధ్వంసం సృష్టించారని పేర్కొన్నారు. పిన్నెల్లి విధ్వంసం చూసి దేశమే ఆశ్చర్యపోయిందన్నారు. పిన్నెల్లిపై చర్యలు తీసుకుంది ఎలక్షన్ కమిషనే అని అన్నారు. ఓటమి ప్రస్టేషన్‌లో జగన్‌రెడ్డి ఏం మాట్లాడుతున్నారో..తనకే తెలియటం లేదన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసింది అంతా అరాచకం, అన్యాయం, విధ్వంసమే అని అన్నారు. అందుకే ఆయన పార్టీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారన్నారు. వైఎస్సార్సీ ఇక బంగాళా ఖాతంలో కలవటమే అన్నారు. ప్రజలు జగన్‌రెడ్డి మోసపు మాటలను ఇక నమ్మరని అన్నారు. జగన్‌రెడ్డి ఓడిపోయాక ఒక్కసారికూడా ప్రజల మధ్యకు రాని ఆయన హత్యారోపణ కేసుల్లో ఉన్న పిన్నెల్లిని పరామర్శించటానికి వెళ్లటం సిగ్గుచేటన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు పిన్నెల్లి విధ్వంసాన్ని ఖండిస్తూ ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకుని పిన్నెల్లిపై కేసులు పెట్టారన్నారు. దాన్ని వక్రీకరించి, నేడు టిడిపిపై దాన్ని రుద్దేందుకు వైఎస్సార్సీ నేతలు కుయుక్తులు పన్ని విమర్శలు చేయటం కంటే నీతిమాలిన రాజకీయం ఇంకోటి లేదన్నారు. రాజ్యాంగాన్ని పిన్నెల్లి ధ్వంసం చేశారన్నారు. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి పెన్నెల్లి బ్యాలెట్ బాక్సును నేలకేసి కొట్టింది ప్రపంచం మొత్తం చూసిందన్నారు.

అయినా మళ్లీ సిగ్గులేకుండా పినెనల్లి అమాయకుడు అంటూ మాట్లాడటానికి జగన్‌రెడ్డికి సిగ్గుండాలని అన్నారు. నేడు నిసిగ్గుగా జైలుకు పోయి పినెనల్లి ఒక గాంధీ అని, ఆయన ఏ నేరం చేయలేదని జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పిన్నెల్లి అరెస్టు చంద్రబాబుకు సంబంధం లేదన్నారు.



గురువారం మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

# కేంద్రమంత్రి గడ్కరీతో బండి సంజయ్ భేటీ

కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని రోడ్ల విస్తరణపై చర్చ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** కేంద్ర రహ దారులు, రవాణశాఖ మంత్రి నితిన్ గడ్కరితో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజ య్‌కుమార్ భేటీ అయ్యారు. గురువారం ఉద యం నితిన్ గడ్కరితో భేటీ అయిన బండి సంజయ్ కుమార్ తెలంగాణలోని జాతీయ రహదారుల విస్తరణతో పాటు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో పురోగతిలో ఉన్నన జాతీయ రహదారుల నిర్మాణ పనులు, కొత్త రహదారుల నిర్మాణ ప్రతిపాదనల అమలు అవకాశాలపై గడ్కరితో చర్చించారు. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని మండలాల్లో రహదారుల విస్తరణకు సంబంధించిన కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి కింద నిధులను విడుదల చేయాలని బండి సంజయ్ కోరారు.

# రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోంది

బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరంకుశ పాలన కొన సాగుతుందని బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేం దర్ అన్నారు. బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలలో బిజెపి యువ మోర్చా కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేయ డం దుర్మార్గం అన్నారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ హిందుత్వానికి వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు లాఠీచార్జి చేశారన్నారు. రాహుల్ గాంధీకి హిందుత్వం అంటే హింస, ద్వేషం, అసత్యం అని అన్నారు.

# మంత్రి తుమ్మలచే వ్యవసాయ డైరెక్టర్ కార్యాలయం తనిఖీ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ డైరక్టర్ కార్యాలయంలో ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనిఖీ చేశారు. ఈ క్రమంలో పలువురు ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించారు. దీంతో ఉద్యోగుల సమ యపాలన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక నుండి ఉద్యోగులు సమయా నికి రాకపోయినట్లయితే తగిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అలాగే కార్యా లయం లో ఉద్యోగుల హాజురుపై నివేదిక ఇవ్వా లని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు.



దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

# హైదరాబాద్‌లో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వైభవంగా తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి

**హైదరాబాద్ (రవీంద్ర భారతి), జులై 4, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర సాకారమై దశాబ్దం గడిచినా తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో లేకపోవడం బాధాకరమన్న రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి త్వరలో అమరవీరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీవిచ్చారు. గత ప్రభుత్వం ఉద్యమాలను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని మండిపడుతూ తెలంగాణ రాష్ట్రసాధనకు ఆనాటి కొమురయ్య పోరాటమే స్ఫూర్తి ... ఇంధనంగా పని చేసిందని వెంకటరెడ్డి అన్నారు.

గురువారం రవీంద్రభారతిలో ప్రభుత్వపరంగా నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి.. విశిష్ట అతిథులు తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,

ఎమ్మెల్సీ యెగ్గె మల్లేష్, కమిషనర్ బాలమాయాదేవి, చంద్రశేఖర్ తదితరులతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించి ప్రసంగించారు.

నిజాం నిరంకుశత్వానికి, దేశ్‌ముఖ్‌ల వెట్టికి, ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పాత్ర సామాన్యమైనదని గుర్తుచేశారు. తెలంగాణ చరిత్ర ఉన్నంతకాలం దొడ్డి కొమురయ్య కీర్తి సజీవంగా ఉంటుందన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి వైద్యాధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి

**సంగారెడ్డి బ్యూరో 4, ప్రభాతవార్త:** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను హెచ్చరించారు. గురువారం సంగారెడ్డి జడ్పీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హజరైన మంత్రి వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సందర్భంగా జరిగిన చర్చలో మాట్లా డుతూ ప్రభుత్వ అసుపత్రులకు పంపిణి చేసే మందులు అందుబాటులో ఉన్నప్పటికి ప్రభుత్వ అసుపత్రులలో మం దుల కొరగా ఎందుకు ఏర్పడుతుందని ప్రశ్నించారు. రాష్ట్రం లో 22 డ్రగ్స్ స్టోర్స్ ఉన్నాయని, అవసరమైన వివిద రకాల మందులు అందుబాటులో ఉన్నప్పటికి సంగారెడ్డిజిల్లాలోని నారాయణఖేడ్, జహిరాబాద్ ప్రభుత్వ అసు పత్రులలో ఎందుకు మందులు అందుబాటులో ఉంచడంలేదని ప్రశ్నించారు.

అధికారుల నుండి సరైన సమాదనంరాలేదు. సీజనల్ వ్యాదుల నివారణకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారనే మంత్రి ప్రశ్నకు కూడ అదికారుల నుండి సరైన సమాధానం రాలేదు.సీజినల్ వ్యాదులు వ్యాపించే సమయంలో, మందుల కొరత సృష్టించడం ఏమిటని, కొరత రావడానికి కారణమేమిటని ప్రశ్నించారు.మాకురాలేదని ఊతపదంతో జవాబు ఇచ్చేస్తారని,ఎంఐసిటి నుండి రాలేదు. ఇంకా ఎక్కడినుండో రాలేదని చెప్పడం సరైర సమాదానం కాదని,మందులు అందుబాటులో ఉంచాల్సిన బాద్యత అధికారులదని మంత్రి అన్నారు. అదనపు డ్రగ్స్ ఎక్కడని, సంవద్సరం కంజప్మన్ఎంత,నెలవారి ఎంత అని ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా వైద్యాధికారుల పనితీరుపట్ల మంత్రి దామోదర్ రాజానర్సింహ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సంగారెడ్డి నియోజకవర్గంలోని నిర్మాణంలో ఉన్న సబ్‌సెంటర్‌ల నిర్మాణాలు పూర్తిచేయడానికి అవసరమైన ఆదనపు నిధులు మంజూరు చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు.సమావేశంలో మంత్రి రామోదర్‌రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరి క్రాంతి,ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సిఇఒ జానకిరెడ్డి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# విభజన సమస్యలను పరిష్కరించాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న విభజన సమస్యలను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమా వేశాన్ని స్వాగతిస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. రెండు రాష్ట్రాల సీఎం సమావేశంలో అపరిష్కృతంగా ఉన్న విభ జన సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు చూడాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తమ్మినేని వీరభద్రం గురువారం లేఖ రాశారు.

# డ్రగ్స్, నాటుసారాపై ఉక్కుపాదం

ప్రత్యేక దాడుల్లో భారీగా పట్టుబడుతున్న డ్రగ్స్

ప్రత్యేక బృందాల ఏర్పాటుతో

సత్ఫలితాలు : కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** నగరాల్లో యవత డ్రగ్స్‌తో పెడదారి పట్టకుండా, పల్లెల్లో నాటుసారా వినియోగం, తయారీ, రవాణాపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గట్టి నిఘా పెట్టారు. ఈవెంట్ల ముసుగులో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అక్రమ రవాణా, గంజాయి వినియోగం, అనుమతి లేని లిక్కర్ వినియోగం, నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకులపై దాడులు చేస్తూ ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. అలాగే, కల్తీ కల్లు తయారీకి వినియోగించే పదార్థాలపై దాడులు చేసి కేసులు నమోదుపై సైతం ఆబ్కారీ శాఖ దృష్టి పెట్టింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో డ్రగ్స్ వినియోగ వాసనలు కనిపించినట్లు ఆబ్కారీ శాఖ గుర్తించింది. దీంతో ఈ మధ్య కాలంలో డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం జరిపిన దాడుల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో ఎక్కడా డ్రగ్స్ అనే మాట వినపడకూడదని సీఎం రేవంత్ రెడ్డి జారీ చేసిన ఆదేశాల మేరకు తెలంగాణ ఆబ్కారీ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహించి ఇప్పటి వరకు 960 గ్రాముల గంజాయి



చాక్లెట్లు, 2.26 గ్రాముల ఎండిఎంఎ, 10 ఎల్ఎస్‌డి బ్లాట్స్‌ను పట్టుకున్నారు. అలాగే, 579.4 కేజీల గంజాయి, 80 గ్రాముల హాషిష్ ఆయిల్, 1.83 కేజీల గంజాయి చాక్లెట్లు, 1 గ్రాము ఓజీ కుష్, 12.98 గ్రాముల పప్పి హష్కీ, 0.345 గ్రాముల ఓపిఎం, 60.23 గ్రాముల ఎండిఎంఎ, 25 ఎస్ఎస్‌డి బ్లాట్స్, 55.3 కేజీల ఆల్ఫోజోలంను పట్టుకున్నారు. ఒకటిన్నర సంవత్సరంలో మొత్తంగా 181 కేసులు నమోదు చేసి 302 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే, నాటుసారా తయారీ, అమ్మకం, రవాణాపై ఆబ్కారీ శాఖ ఉక్కుపాదం మోపింది. నాటుసారా తయారీతో పాటు ముడి సరుకుల రవాణాపై గట్టి నిఘా పెట్టి దాడులు నిర్వహించారు. ఆరు జిల్లాలలోని 26 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ, అమ్మకాలు, రవాణా అధికంగా ఉందని ఆబ్కారీ శాఖ గుర్తించింది. ఇందులో భాగంగా కేవలం గత మూడు నెలల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నాటుసారాను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

# కృష్ణా నీటి సమస్య పరిష్కరించాలి

మాజీమంత్రి డికె సమరసింహారెడ్డి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** కృష్ణా బేసిన్ నీటి సమస్యను పరిష్క రించకుండా పెన్నా బేసిన్ నీటిని తీసుకువెళ్తామనడం సరైందని కాదని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డికె సమరసింహారెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రుల భేటీలో సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారం అవుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ మనకే ఉండాలి.

# జింబాబ్వేకు టీమిండియా చెక్


## ఇంత వరకూ 8 మ్యాచ్‌ల్లో 6 గెలుపు

### ఈ సిరీస్ కోసం పట్టుదలతో శుభ్‌మన్ యంగ్ టీం





**ఢిల్లీ:** గతంలో సంచలనాలు సృష్టించిన జింబాబ్వేతో ఫైట్‌కు టీమిండియా యంగ్ టీం సిద్ధమైంది. ఇప్పటికే జింబాబ్వే చేరుకున్న శుభ్‌మన్ నాయకత్వంలోని భారత్ జట్టు ఎలైగానా ఈ సిరీస్‌ను గెలవాలనే పట్టుదలతో ఉంది. ఇందుకు అనుగుణంగా హరారే స్టేడియంలో నేషనల్ క్రికెట్ అకాడమీ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్ నేతృత్వంలో టీమిండియా ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్స్ మొదలుపెట్టారు. ఈ నెల 6 నుండి జింబాబ్వే-ఇండియా మధ్య టీ 20 సిరీస్ ప్రారంభం కానుంది. జింబాబ్వేలోని హారారే స్పోర్ట్స్ క్లబ్ ఈ రెండు జట్ల మధ్య జరిగే మొత్తం 5 టీ 20 ఐ మ్యాచ్‌లకు వేదిక కానుంది. గతంలో జింబాబ్వే చాలా సంచలన విజయాలు సాధించింది. పెద్ద టీమ్‌లకు సైతం గట్టిపోటీ ఇచ్చిన చరిత్ర ఉంది. భారత్, జింబాబ్వే మధ్య ఇంత వరకూ మొత్తం 8 టీ 20లు జరిగితే అందులో 6 మ్యాచ్‌లలో టీమిండియా జట్టు విజయం సాధించింది. 2 మ్యాచ్‌ల్లో జింబాబ్వే గెలిచింది. ఈ మ్యాచ్‌ల్లో కొన్ని ప్రధాన వాటిని పరిగణలోకి తీసుకుంటే 2010లో సురేశ్ రైనా కెప్టెన్సీలో టీమిండియా జింబాబ్వేలో పర్యటించింది. మొదటి టీ 20 సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు గెలిచి క్లీన్ స్విప్ చేసింది. ఈ టీమ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉన్నారు. మొదటి టీ 20లో యూసఫ్ పఠాన్ 37 పరుగులు, రెండో మ్యాచ్‌లో సురేశ్ రైనా 72 పరుగులతో రాణించారు. ఈ మ్యాచ్‌లో జింబాబ్వేపై భారత్ ఈజీగానే గెలుపొందింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కెప్టెన్ అందుకున్నాడు. అలాగే 2015లో అజింక్య రహానే కెప్టెన్సీలో భారత్ జట్టు జింబాబ్వే పర్యటన చేసింది. 1-1తో జింబాబ్వే సిరీస్‌ను సమమ్ చేసింది. తొలి మ్యాచ్‌లో భారత్ 179 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే ముందుంచగా, ఆ జట్టు 124 పరుగులకే ఆలౌట్ అయింది. అక్షర పటేల్ 3/17తో అదరగొట్టాడు. రెండో మ్యాచ్‌లో జింబాబ్వే నిర్దేశించిన 146 పరుగుల టార్గెట్‌ను టీమిండియా ఛేదించ లేక పరాజయం చెందింది. అప్పటి ఆ జట్టులో కీలక సభ్యుదునిగా ఉన్న సికిందర్ రాజా ఈ 2024 టీ 20 సిరీస్‌లో జింబాబ్వే కెప్టెన్‌గా బరిలోకి దిగుతున్నాడు. 2016లో ఎంఎస్ ధోనీ నాయకత్వంలో భారత్ జింబాబ్వే పర్యటించింది. మూడు టీ 20ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుంది. మొదటి మ్యాచ్‌లో జింబాబ్వే నిర్దేశించిన 170 పరుగులకు భారత్ 2 పరుగుల దూరంలో నిలిచిపోయింది. రెండో టీ 20లో బరిందర్ స్రాన్ 4/10 చెలరేగడంతో జింబాబ్వ 9 వికెట్ల నష్టానికి 99 పరుగులకే పరిమితమైంది. ఒక్క వికెట్ కోల్పోకుండా భారత్ 13.1 ఓవర్లలో టార్గెట్ అందుకుంది. మూడో టీ 20లో జింబాబ్వే గట్టి పోటీ ఇచ్చింది. భారత్ నిర్దేశించిన 139 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. చివరికి 135 పరుగులకు పరిమితం కావడంతో భారత్ గెలిచింది. ఇక టీ 20 వరల్డ్ కప్-2022లో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమిండియా 71 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ మొదట 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ 25 బంతుల్లో 61 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే 115 పరుగులకే ఆలౌట్ అయింది. అశ్విన్ 3/22తో అద్భుతాలు నమోదు చేశాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ కెప్టెన్సీలో జింబాబ్వేను ఓడించి టీ 20 సిరీస్‌ను కైవలం చేసుకోవలనే దిశగా భారత్ యంగ్ టీం పట్టుదలతో ఉంది.



గురువారం న్యూఢిల్లీలో టి 20 వరల్డ్ కప్‌తో ప్రధాని మోడీని కలిసిన టీమిండియా క్రికెటర్లు



## లంక ప్రీమియర్ లీగ్‌లో.. కొలంబోపై 7 పరుగుల తేడాతో మార్వెల్ విజయం

**ఢిల్లీ:** లంక ప్రీమియర్ లీగ్-2024లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో స్ట్రయికర్స్‌పై మార్వెల్స్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. లంకలో జరిగిన మ్యాచ్‌లో గాలే మార్వెల్స్, కొలొంబో స్ట్రయికర్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మార్వెల్స్ నిర్ణీత ఓవర్లలో 179 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేదనలో స్ట్రయికర్స్ చివరి వరకూ పోరాడి 9 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసి ఓటమి పాలయింది. నిరోషన్ డిక్వెల్లా 18 బంతుల్లో 50 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్సర్లు, ఇసురు ఉడాన 34 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి మెరుపు అర్థ శతకాలతో రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన మార్కెవల్స్ ఓ మోస్తరు స్కోర్ చేసింది. స్ట్రయికర్స్ బౌలర్లలో షాదాబ్ ఖాన్ (4-0-21-4), బిసుర ఫెర్నాండో (4-0-22'3)తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. 180 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన స్ట్రయికర్స్ ఉడాన (2/34), తిక్షణ (2/20), అరచ్చిగే (2/21) చెరరేగడంతో లక్ష్యానికి 8 పరుగుల దూరంలో 172 పరుగులతోనే నిలిచిపోయింది.

## న్యూజిలాండ్‌పై ఇంగ్లండ్ సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** న్యూజిలాండ్ మహిళా క్రికెట్ జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్ టీమ్ సూపర్ విక్టరీ కొట్టింది. స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా జట్టు 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. రాత్రి జరిగిన నామ మాత్రపు చివరివన్డేలో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 42ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింద. అమేలియా కెర్ 57 పరుగులతో అర్థ శతకం బాదగా, కెప్టెన్ సోఫీ డివైన్ 43 పరుగులతో రాణించింది. లారెన్ బెల్ 5 వికెట్లతో చెలరేగి న్యూజిలాండ్‌ను దెబ్బకొట్టింది. కేట్ క్రాస్ రెండు వికెట్లు పడగొట్టింది. అనంతరం 212 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ నాట్ సీవర్ బ్రంట్ 76 పరుగులు, అమీ జోన్స్ 50 పరుగులతో అర్థ శతకాలు చేసి విజృంభించడంతో 38.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఊదేసింది. ఆఖర్లో అలైన్ క్యాప్సీ 35 పరుగులతో నాటౌట్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది.

## సింగిల్స్, డబుల్స్‌లో సుమిత్‌కు నిరాశే

**ఢిల్లీ:** వింబుల్డన్‌లో సింగిల్స్, డబుల్స్‌లోనూ భారత్ ఆటగాడు సుమిత్ నాగల్ నిరాశపరిచాడు. లండన్ వేదికగా జరుగుతున్న పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత్ ప్లేయర్ సుమిత్ డబుల్స్‌లోనూ అదే కొనసాగించాడు. డబుల్స్ తొలి రౌండ్‌లో నాగల్-లజోవిచ్ ద్వయం 2-6, 2-4తో మార్టిన్-మునర్ జోడీ చేతిలో పరాభవం పాలైంది.

పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో రోహన్ బోపన్న, మాథ్యూ ఎడ్డెన్ జోడీ 7-5, 6-4తో హాస్, అరెండ్స్ ద్వయంపై గెలిచి ముందంజ వేసింది. ఇక ఇటీవలే ముగిసిన ఓపెన్‌లో సత్తా చాటి టైటిల్ నెగ్గిన నయా స్పెయిన్ బుల్ కార్లోస్ అల్కరజ్ గ్రాస్ కోర్టులోనూ జోరు కొనసాగిస్తున్నాడు. వింబుల్డన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కార్లోస్ పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 7-6 (7/5), 6-2, 6-2తో ఆస్ట్రేలియాకు చెందిన అలెగ్జాండర్‌ను వరుస సెట్లలో ఓడించి మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. తొలి రౌండ్లో కాస్త ప్రతిఘటించిన వుకిక్ ఆ తర్వాత స్పెయిన్ కుర్రాడి జోరు ముందు నిలబడ లేకపోయాడు. డేనిల్ మెద్వెదెవ్ 6-7 (3/7), 7-6 (7/4), 6-4, 7-5తో ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్‌ను చిత్తు చేశాడు.



## ఇండో పాక్ మధ్య హై ఓల్టేజ్ టోర్నీ

### ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి పిసిబి ప్లాన్

### లాహోర్, కరాచీ, రావల్పిండిలో 15 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రెండు జట్ల మధ్య 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండో పాక్ మ్యాచ్‌కు జరిగే ఈ మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ, రావల్పిండిలో జరుగుతాయి. ఈ మేరకు ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రణాళికను రూపొందించింది. ఇందులో లాహోల్‌లో 7 మ్యాచ్‌లు, కరాచీలో 3 మ్యాచ్‌లు, రావల్పిండిలో 5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఆ ప్రణాళికలో ప్రతిపాదించింది. ఈ ఇండో పాక్ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌లోని లాహోర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఓపెనింగ్‌తో పాటు, రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు కరాచీ, రావాల్పిండిలో జరుగుతాయి. ఫైనల్ మాత్రం లాహోర్‌లో నిర్వహించనుంది. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సి న ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ మాదిరిగానే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై ప్రస్తుతం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే ఛాంపియన్‌షిప్ ట్రోఫీ నిర్వహణపై పిసిబి రూపొందించిన ప్రణాళికపై బిసిసిఐ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. పాక్ గడ్డపై టీమిండియా అడుగు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా అనేదానిపై బిసిసిఐ నిర్ణయం ఉంటుందని బోర్డు వర్గాలు చెబుతున్నాయి.


# 8 నెలల గరిష్టానికి నిరుద్యోగ రేటు..




**ముంబై, జులై 4:** ఉపాధి అవకాశాలు లభించక పోవడంతో భారత్‌లో నిరుద్యోగ రేటు పెరిగింది. మేలో 7 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్‌లో 9.2శాతానికి చేరింది. ఇది 8 నెలల గరిష్టం అని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఇ)' విడుదల చేసిన వినియోగదారుల పిరమిడ్ల గృహసర్వేలో వెల్లడైంది. గతేడాది జూన్‌లో నమోదైన 8.5శాతంతో పోలిస్తే అధికంగా ఉందని వెల్లడించింది. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారి సంఖ్య ఆధారంగా సిఎంఐఇ ఈ రేటును అందిస్తుంటుంది. సిఎంఐఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం, నిరుద్యోగుల్లో పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా ఉన్నారని పేర్కొంది. గతేడాది జూన్‌లో నిరుద్యోగంతో సతమతమవుతున్న మహిళలు 15.1శాతంగా ఉంటే ఈ యేడాది జూన్ నాటికి 18.5 శాతానికి పెరిగిందని తెలిపింది. అదే సమయంలో పురుషులు 7.7శాతం నుంచి 7.8శాతానికి చేరారని వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగరేటు అధికంగా ఉన్నట్లు గణాంకాలు తెలిపాయి. 2024 మేలో 6.3 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్ నాటికి 9.3శాతానికి పెరిగింది. గ్రామీణప్రాంతాల్లో నిరుద్యోగంలో కూరుకు పోయిన పురుషుల సంఖ్య మేలో 5.4శాతంగా ఉండగా, జూన్ నాటికి 8.2శాతానికి చేరింది. అదే కాలంలో మహిళల సంఖ్య 12.0శాతం నుంచి 17.1 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో ఈ నిరుద్యోగం కాస్త తక్కువగానే నమోదైంది. మేలో8.6శాతంగా ఉన్న రేటు జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది. కార్మిక భాగస్వామ్య రేటు స్వల్పంగా మెరుగుపడింది. 2024 మేలో 40.8 శాతం ఉండగా, జూన్ నాటికి 41.4 శాతానికి పెరిగింది. గతేడాది జూన్‌లో 39.9 శాతంగా ఉంది.

## ధరల పెంపుపై కేంద్రం జోక్యం చేసుకోదు: అధికారి

**ముంబై, జులై 4:** ఇటీవల ప్రముఖ టెలికం కంపెనీలు ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా తమ రీఛార్జ్ ధరలను పెంచిన విషయం విదితమే. పెరిగిన ఈ ధరలు జులై 3 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ధరల పెంపుపై వినియోగదారుల నుంచి వ్యతిరేకత వస్తుంది. ఇప్పటికే క్రమంలో కేంద్రం రీఛార్జ్ ధరల పెరుగుదల విషయంలో జోక్యం చేసుకోవాలని ప్రజలు పేర్కొంటున్న తరుణంలో, మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచకుండా జోక్యం చేసుకోకూడదని కేంద్ర ప్రభుత్వం, టెలికం రెగ్యులేటర్ నిర్ణయించుకున్నాయని ఒక అధికారి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టెలికం టారిఫ్‌లతో పోలిస్తే భారతదేశంలోనే తక్కువగా ఉన్నాయని అన్నారు. అయితే కంపెనీలు ధరలను పెంచడం మాత్రమే కాకుండా దానికి అనుగుణంగా అవి వినియోగదారులకు మెరుగైన నాణ్యత సేవలను అందించాలని, టెలికం రంగంలో




తగినంత పోటీ ఉందని అధికారి తెలిపారు. ఈ వారం మూడు ప్రైవేట్ టెలికం కంపెనీలు మొబైల్ టారిఫ్‌లను 11-25 శాతం పెంచడంతో మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్‌లను ప్రభావితం చేస్తుంది. నెలవారీ, త్రైమాసిక, వార్షిక ప్లాన్‌ల ధరలను పెంచడంతో గృహ ఖర్చులు చాలా వరకు ప్రభావితం అవుతాయి. ధరల పెరుగుదలతో పట్టణ ప్రాంతాల్లో కూరగాయలు, ఇతర నిత్యావసరాల ధరలు అధికంగా ఉన్నాయి. ఇప్పుడు రీఛార్జ్ ధరలు కూడా పెంచడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ గృహ ఖర్చులు 2024 ఆర్థిక సంవత్సరంలో 2.7శాతం నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 2.8 శాతం పెరుగుతుంది. అదే గ్రామీణ కుటుంబాలకు గృహ ఖర్చు 4.5 శాతం నుంచి 4.7శాతానికి పెరుగుతుంది.

## ఎమ్‌క్యూర్ ఫార్మా ఐపిఒకు విశేష స్పందన




**ముంబై, జులై 4:** ఎమ్‌క్యూర్ ఫార్మాస్యూటికల్స్ పబ్లిక్ ఇష్యూకు భారీ స్పందన వస్తుంది. రెండవ రోజు బిడ్డింగ్‌కు నాన్-ఇన్‌స్టిట్యూషనల్, రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన వస్తోంది. రూ.1,952.03 కోట్ల పబ్లిక్ ఆఫర్ 2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఆఫర్‌లో ఉన్న 1.37 కోట్ల షేర్లకు వ్యతిరేకంగా 2.7 కోట్ల షేర్లకు బిడ్‌లు వచ్చాయి. ఫార్మా కంపెనీ ఐపిఒలో ప్రమోటర్లు సతీష్ రామన్‌లాల్ మెహతా, సునీల్ రజనీకాంత్ మెహతా, నమితాతో సహా ప్రస్తుత వాటాదారులు రూ.1,152.03 కోట్ల విలువైన 1.14 కోట్ల షేర్ల విలువ రూ.800 కోట్ల విలువైన షేర్ల తాజా జారీ, ఆఫర్-ఫర్-సేల్ ఉన్నాయి. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమ కేటాయించిన కోటాలో 4.47 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్లు రిజర్వ్ చేసిన భాగాన్ని 2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఎంక్యూర్ ఫార్మా స్యూటికల్స్ ఉద్యోగులు తమ కేటాయించిన కోటా కంటే 3.2 రెట్లు బిడ్లు వేసి, గణనీయమైన ఆసక్తిని కనబరిచారు. అయితే అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కోసం రిజర్వ్ చేయబడిన భాగం 0.08 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.

## యుఎఇలోనూ యుపిఐ చెల్లింపులు!

**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలో డిజిటల్ చెల్లింపులకు కీలకంగా ఉన్న యుపిఐ సేవలను యుఎఇకి విస్తరిస్తున్నట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తెలిపింది. యుఎఇలో నివసిస్తున్న భారతీయులు, ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతాయని ఎన్‌పిసిఐ పేర్కొంది. ఈ సందర్భంగా ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ సిఇఒ రితేష్ శుక్లా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలోని డిజిటల్ కామర్స్‌లో సేవలందిస్తున్న 'నెట్‌వర్క్ ఇంటర్నేషనల్'తో భాగస్వామ్యం కలిగి ఉంది. కాబట్టి యూఏఈలో యూపీఐ సేవలందించే ప్రక్రియ సులువైంది. యూఏఈలోని భారతీయులు, ప్రయాణికులు, టూరిస్టులు పాయింట్-ఆఫ్-సేల్ (పిఒఎస్) టెర్మినల్స్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. 2024లో గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య 98 లక్షలుగా ఉంటుందని అంచనా. అందులో యూఏఈ ద్వారానే 52.9 లక్షల మంది రాకపోకలు జరిపే అవకాశం ఉంది. కాబట్టి వినియోగదారులకు ఈ సేవలు ప్రారంభించాం' అని తెలిపారు.




ఎన్‌పిసిఐ ఇప్పటికే నేపాల్, శ్రీలంక, మారిషస్, సింగపూర్, ఫ్రాన్స్, భూటాన్‌లలో ఈ యుపిఐ సేవలను ఆమోదించింది.

## టీమ్ ఇండియా కోసం ఎయిరిండియా !

**న్యూఢిల్లీ, జులై 4:** టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమ్‌ఇండియా గురువారం ఉదయం భారత్‌కు చేరుకుంది. భీకర హరికేన్ కారణంగా వారు బార్బడోస్‌లో చిక్కుకున్న విషయంవిదితమే. దీంతో ఎయిరిండియాకు చెందిన ప్రత్యేక విమానాన్ని పంపి బిసిసిఐ వారిని స్వదేశానికి తీసుకొచ్చింది. ఇప్పుడు ఈ విమానానికి సంబంధించిన అంశం కాస్త వివాదంగా మారింది. అది ముందుగా ప్రయాణికుల కోసం కేటాయించిందని, దాన్ని రద్దు చేసి బార్బడోస్‌కు పంపారని బుధవారం వార్తలు వచ్చాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిసింది. దీన్ని విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ పరిగణనలోకి తీసుకుంది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఎయిరిండియాను ఆదేశించింది. అమెరికాలోని 'నెవార్క్‌నుంచి ఢిల్లీ రావాల్సిన విమానాన్ని టీమ్ ఇండియా కోసం పంపారా?' అని ఆరాతీసింది. దీనిపై ఎయిరిండియాకు చెందిన ఓ అధికారి స్పందించారు. బార్బడోస్‌కు విమానం పంపడం వల్ల ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ముందస్తుగానే వారికి తెలియచేసినట్లువివరించారు. అయినప్పటికీ,కొంతమంది నెవార్క్‌కు రాగా, వారిని న్యూయార్క్‌కు బస్సులో తీసుకెళ్లినట్లు చెప్పారు. అక్కడి నుంచి మరో విమానంలో ఢిల్లీకి చేరేలా ఏర్పాట్లు చేశామని వివరించారు.




## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఆరంభంలోనే రికార్డు లాభాలతో ప్రారంభమైన సూచీలు గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో గురువారం స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అయినప్పటికీ జీవనకాల గరిష్టాల వద్ద వరుసగా నాలుగో రోజూ సూచీలు లాభాల్లో ముగియడం విశేషం. ఇంట్రాడేలో 80,392.64 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలను నమోదు చేసింది. చివరికి సెన్సెక్స్ 62.87 పాయింట్ల లాభంతో 80,049.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 15.65 పాయింట్లు పెరిగి 24,302.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, సన్‌ఫార్మా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టి, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 86.79 డాలర్లు, బంగారం ఔన్సు 2,365 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

# వాణిజ్యం

## మలబార్ గోల్డ్ నుంచి ఫ్లిప్‌కార్ట్‌కు చిక్కులు

**ముంబై, జులై 4:** ప్రముఖ దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ చిక్కుల్లో పడింది. ఓ పక్కన సర్వీసు గురించి కస్టమర్లు ఫిర్యాదులు చేస్తున్న తరుణంలో కేసులు కూడా ఎదుర్కొంటోంది. ఇప్పటికే విచారణ జరుగుతున్న కేసులో కీలక తీర్పు వెలువడింది. అందరికీ సురపరితమైన మలబార్ గోల్డ్ ఫ్లిప్‌కార్ట్‌కు గట్టి షాక్ ఇచ్చింది. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్‌పై మలబార్ గోల్డ్ దివాలా చర్యలను ప్రారంభించింది. ఇందులో భాగంగా బెంగళూరులోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఈ యేడాది ఏప్రిల్‌లో నమోదైన కేసుకు సంబంధించి మే నెలలో మొదటి విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్ ప్రతివాదికి ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్‌కు నోటీసు జారీ చేసింది. 'నోటీసును సిద్ధం చేయమని రిజిస్ట్రీని ఆదేశించాం. సదరు నోటీసును ప్రతివాది కంపెనీకి, ఎండికి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించమని సూచించాం. పిటిషన్‌తో పాటు ఇతర అనుబంధాల కాపీలను కలెక్ట్ చేసుకుని వారికి అందించేందుకు పిటిషనర్‌కు న్యాయవాదిని అనుమతించాం. అదే కాపీలను ఇ-మెయిల్ ద్వారా కూడా అందచేయమని తెలిపాం. వారంలోగా ఇందుకు సంబంధించిన ట్రాకింగ్ రిపోర్టులతో పాటు సర్వీస్ అఫిడవిట్‌ను రిజిస్ట్రీ వద్ద దాఖలు చేయాలని ఆదేశించాం' అని బెంచ్ తెలిపింది. ఈ విషయంలో అభ్యంతరాలు దాఖలు చేయడానికి ప్రతివాదికి 2 వారాల సమయం ఇస్తున్నట్లు బెంచ్ పేర్కొంది. కాపీని సక్రమంగా అందించిన తర్వాత ఏవైనా సమస్యలు ఉంటే రిజాయిండర్ దాఖలు చేయడానికి ఒక వారం గడువు మంజూరు చేసినట్లు చెప్పింది. కాగా మలబార్ గోల్డ్ కేసుపై అభ్యంతరాలను సమర్పించడానికి మరికొంత సమయం కావాలని ఫ్లిప్‌కార్ట్‌తరపు న్యాయవాదికోరారు. దీంతో తదుపరి విచారణ ఆగస్టు 19కి వాయిదా పడింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.